ఆంధ్రజ్యోతి
3
ప్రకాశం
జిల్లా వార్తలు
శుక్రవారం 7, నవంబరు 2025

లోకేష్‌కు ఘనస్వాగతం

● టోల్‌గేట్ వద్దకు సత్య నేతృత్వంలో తరలివచ్చిన కొండపి టీడీపీ శ్రేణులు
● పాల్గొన్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే బీఎన్ ● ఒంగోలులోనూ అదేతీరుగా..

ఒంగోలు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా మీదుగా నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గ పర్యటనకు వెళ్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు జిల్లాలో

మిగతా 4లో...


టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి నారా లోకేష్



ఈ జిల్లాలో ఇదే ఆఖరు డీఆర్‌సీ!?

కీలక అంశాల అజెండాతో నేడు సమావేశం

● మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో నష్టాలు, సహాయక చర్యలపైనా చర్చించే అవకాశం
● ఆనం ఇన్‌చార్జి మంత్రిగా ఇది 4వ సమావేశం

జిల్లాస్థాయిలో అత్యంత కీలకమైన జిల్లా సమీక్షా మండలి (డీఆర్సీ) సమావేశం శుక్రవారం జరగనుంది. స్థానిక ప్రకాశం భవనంలోని పీజీఆర్‌ఎస్ హాలులో ఉదయం 11 గంటలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో జిల్లాకు చెందిన కీలక ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, జిల్లా అధికారులు పాల్గొననున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఆనం రామానారాయణరెడ్డిని ప్రభుత్వం గతేడాది అక్టోబరులో నియమించగా ఇది ఆయన అధ్యక్షతన జరగనున్న నాల్గవ సమావేశం. తొలుత ఇన్‌చార్జి మంత్రుల నియామకం జరిగిన కొద్దిరోజులకే గతేడాది నవంబరు 4న నిర్వహించగా రెండవ సమావేశాన్ని ఈ ఏడాది మేలో నిర్వహించారు. మూడవ సమావేశం జూలై ఆఖరులో మార్కాపురంలో జరగ్గా ప్రస్తుతం నాల్గవ సమావేశం నిర్వహిస్తున్నారు.

ఒంగోలు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా జిల్లా కేంద్రంలోనే డీఆర్‌సీ సమావేశం నిర్వహిస్తారు. అయితే పీ4పై చర్చించేందుకు ప్రత్యేకంగా డీఆర్సీలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం, అది కూడా జూలైలో విధిగా నిర్వహించాల్సి రావడంతో అప్పుడు ఉన్న పని వత్తిడిలో కొంత జాప్యం జరిగింది. దీంతో జూలై 25న దోర్నాలలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి ఇతర కీలక ప్రజాప్రతినిధులంతా హాజరుకావడంతో ఆదే రోజున సాయంత్రం మార్కాపురంలో కేవలం పీ4 అజెండాగా కొద్ది సమయం డీఆర్సీ సమావేశం నిర్వహించారు. అలా ఏడాదిలో మూడు నిర్వహించగా ప్రస్తుతం నాల్గవ సమావేశం జరగనుంది.

జిల్లాకు కీలక సమావేశం

వాస్తవానికి

మిగతా 4లో...

నేడు ఒంగోలులో మెగా ప్లాంటేషన్

హాజరు కానున్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు

నగర సుందరీకరణలో భాగంగా 5వేల మొక్కలు నాటే కార్యక్రమం

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు నగర సుందరీకరణకు అడుగులు వేగంతంగా పడుతున్నాయి. ఇప్పటికే పలు అభివృద్ధి పనులు ఊపందుకోగా, మరోవైపు నగరం మరింత సుందరంగా ఉండేలా పనులు జరుగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతృత్వంలో మరో బృహత్తర కార్యక్రమానికి కార్పొరేషన్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఒకేరోజు నగర వీధుల వెంట 5వేల మొక్కలు నాటే కార్యక్రమానికి నేడు శ్రీకారం పలికారు. శుక్రవారం ఉదయం 9-30 గంటలకు స్థానిక అంజయ్య రోడ్‌లోని ఏకేవీకే కాలేజీ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, ఆ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంటతోపాటు, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయ్‌కుమార్, ఇతర ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు పాల్గొనున్నారు. ఎమ్మెల్యే దామచర్ల ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రణాళిక రూపొందించారు. మొక్కలు నాటడంతోపాటు వాటి నిర్వహణ మరింత బాధ్యతగా ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. 100 బస్సులు ఏర్పాటు చేయడంతోపాటు ఒక్కో బస్‌కు ఒక ఇన్‌చార్జి, వారిపై పరిశీలనకు మరో కార్పొరేషన్ ఉద్యోగిని నియమించారు. ప్రతి మొక్క వద్ద నలుగురు కార్పొరేషన్ వర్కర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతోపాటు 5వేల మంది విద్యార్థులు భాగస్వాములు అయ్యేలా చేపట్టిన మెగా ప్లాంటేషన్‌పై గురువారం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లు, తదితర అంశాలపై కమిషనరు వెంకటేశ్వరరావు సమావేశం నిర్వహించారు.

ధర ఎర!

పొగాకు రైతులకు వ్యాపారుల ఉచ్చు

● వేలం ముగింపు వేళ పైపైకి రేటు
● గరిష్టంగా కిలో రూ.362కు పెంపు
● సాగు పెంచేలా చేసేందుకు కంపెనీల కుయుక్తులని విమర్శలు
● మురిసిపోతే మునుగుతారని నిపుణుల హెచ్చరికలు

పొగాకు మార్కెట్లో ధరలు పైపైకి పోతున్నాయి. తాజాగా దక్షిణాది పొగాకు మార్కెట్లో గరిష్ట ధర కిలో రూ.362 పలికింది. అన్ని వేలం కేంద్రాల్లోనూ ధరలు ఇంచుమించు ఆ స్థాయిలోనే కనిపిస్తున్నాయి. అయితే వేలం ముగింపు దశకు చేరిన సమయంలో ఈ స్థాయి ధరలను వ్యాపారులు ఇస్తుండటం ఈ సీజన్‌లో రైతులు పంట సాగును తగ్గించకుండా చూసేందుకేనని స్పష్టమవుతోంది. ధరల ఆశ చూపి వచ్చే ఏడాది కూడా వారిని దోపిడీ చేసేందుకు వేస్తున్న ఉచ్చుగా ఆ రంగంలోని నిపుణులు భావిస్తున్నారు. వేలం ప్రారంభించిన తర్వాత ఐదు మాసాల పాటు కూటమి కట్టి ధరలపై సీలింగ్ పెట్టి చౌకగా నాణ్యమైన పంటను కొనుగోలు చేసిన వ్యాపారులు ఇప్పుడు మెరిపిస్తున్నారు. ఇప్పుడు ఇస్తున్న ధరలు చూసి మురిసిపోయి పంట సాగుపెంచితే నిండా మునగడం ఖాయమని రైతులను నిపుణులు హెచ్చరిస్తున్నారు.



ఒంగోలు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పొగాకు మార్కెట్‌లో ప్రస్తుతం ధరల మాయాజాలం నడుస్తోంది. వచ్చే సీజన్‌కు సాగును పెంచేలా చేసేందుకు ఈ విధంగా ధరలు పెంచి వ్యాపారులు కొంటున్నారన్న అనుమనాలు వ్యక్తమవుతున్నాయి. దక్షిణాదిలో రెండు జిల్లాల్లో 11 వేలం కేంద్రాలు ఉండగా 2024-25 సీజన్‌కు పొగాకు బోర్డు 103 మిలియన్ కిలోల పంట ఉత్పత్తికి అనుమతి ఇచ్చింది. అయితే ఈ రెండేళ్ల లభించిన ధరలు, స్థానికంగా ఈ సీజన్‌లో పండే ఇతర పంటలకు వాతావరణం అనుకూలించక రైతులు ఎక్కువగా పొగాకు సాగువైపు మొగ్గు చూపారు. దీంతో భారీ పంట ఉత్పత్తి జరిగిందని అంచనా వేసిన బోర్డు అధికారులు ఈ ఏడాది మార్చి 10న వేలం ప్రారంభించారు. ప్రారంభ గరిష్ఠ ధర కిలో రూ.280 ఇచ్చిన వ్యాపారులు మార్కెట్లో కూటమి కట్టి ధరలపై సీలింగ్ పెట్టి ఆగస్టు రెండవ పక్షం వరకు దాదాపు ఐదు నెలల

మిగతా 4లో...

ధర పెరగడానికి కారణమిదీ..

● ఇటీవల అన్ని ప్రాంతాల్లో భారీగా పంట కాలిపోవడంతో ఒక ప్రధాన కంపెనీ తమ అవసరాల కోసం బేళ్లపై దృష్టిపెట్టింది. మిగతా వ్యాపారులు కూడా రైతులను ఉచ్చులో దించి సాగువైపు మరలేలా చేసేందుకు పోటీపడి ధరలు పెంచుతున్నట్లు సమాచారం. దీంతో పది రోజులుగా క్రమంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి.

● తుఫాన్‌కు ముందు కిలో రూ.315గా ఉన్న గరిష్ఠ ధర గతనెల 31వతేదీన రూ.344కు మూడు రోజుల క్రితం రూ.351 మంగళవారం రూ.355 పలికింది. తాజాగా గురువారం ఏకంగా రూ.362 పలికింది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక ధర.

● రైతులను ఉచ్చులో దించేలా ఆ స్థాయిలో గరిష్ఠ ధరలు పెంచుతున్న వ్యాపారులు తమకు నష్టం రాకుండా లోగ్రేడ్ ధరలు గణనీయంగా తగ్గిస్తున్నారు. గతంలో కిలో రూ.150 నుంచి రూ.180 వరకు కొన్న లోగ్రేడ్ రకాన్ని ప్రస్తుతం రూ.50 నుంచి రూ.60కి కూడా కొనడం లేదని తెలుస్తోంది.

● ఈ పరిస్థితుల్లో రైతులు వాస్తవాలు గుర్తించకుండా గరిష్ఠ ధరలు చూసి మురిసిపోతే వచ్చే ఏడాది మార్కెట్లో ధరలు లేక నష్టపోక తప్పదని ఆ రంగంలో అనుభవజ్ఞులు హెచ్చరిస్తున్నారు.

ఉపాధి కాంట్రాక్టర్లకు ఊరట

రూ.33 కోట్లకుపైగా పెండింగ్ బిల్లుల చెల్లింపునకు గ్రీన్‌సిగ్నల్

● బిల్లులు అప్‌లోడ్ చేస్తున్న అధికారులు ● వారంలో జమయ్యే అవకాశం
● మార్చి బకాయిలు కూడా త్వరలోనే వచ్చే అవకాశం

ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పనులు చేసి బిల్లులు రాక ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లకు ఊరట లభించనుంది. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో చేసిన పనులకు సంబంధించి సుమారు రూ.33కోట్ల పెండింగ్ బిల్లులు త్వరలో వారికి అందనున్నాయి. ఆ బిల్లులను డ్వామా అధికారులు అప్‌లోడ్ చేస్తుండగా వారం రోజుల్లోనే కాంట్రాక్టర్ల ఖాతాలకు జమ కానున్నాయి. మార్చి నెలకు సంబంధించిన బిల్లులు కూడా త్వరలోనే వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారవర్గాల సమాచారం.



ఒంగోలు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గత ఏడాది సుమారు రూ.180 కోట్ల విలువైన పనులను ఉపాధి హామీ పథకం మెటీరియల్ కోటా కింద ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు మంజూరు చేయగా సుమారు రూ.158 కోట్ల విలువైన పనులు జరిగాయి. అందులో రూ.99.70 కోట్ల బిల్లులు చెల్లింపులు జరగ్గా దాదాపు రూ.58.50 కోట్ల బిల్లులు పెండింగ్ ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కోటా కింద పెద్దగా పనులు మంజూరు చేయలేదు.

● పాత బిల్లులు ఇవ్వడంతో..

దాదాపుగా ఈ ఏడాది రూ.124.40 కోట్ల నిధులు మెటీరియల్ కోటా కింద అందుబాటులోకి రాగా 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ కాలంలో చేసిన పనులకు అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం బిల్లులు నిలిపివేసి ఉండటంతో ఆ పాత బిల్లులను ప్రస్తుత ఏడాది నిధుల నుంచి చెల్లింపులకు ప్రాధాన్యత ఇచ్చారు. అలా చెల్లింపులు పోగా ఇంకా కొంత మొత్తం కేంద్రం నుంచి రావాల్సి ఉంది. గత ఏడాది పెండింగ్ బిల్లులు, పాత వాటిలో మిగిలిపోయినవి, ఈ ఏడాది ఇంకా కేంద్రం నుంచి రావాల్సిన మొత్తాలకు సంబంధించి జిల్లాలో సుమారు రూ.100 కోట్లు మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఏడాది సంక్రాంతి వరకు చేసిన పనులకు బిల్లులు జరగ్గా అనంతరం పెట్టిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఇటీవల కొంతమొత్తం నిధులు మంజూరు చేయడంతో పెండింగ్ బిల్లులు చెల్లింపునకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో జిల్లాకు దాదాపు రూ.50 కోట్ల మేర వచ్చే

మిగతా 4లో...

కలుషిత నీరుతాగి విద్యార్థులకు అస్వస్థత

● కనిగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం ● పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కలుషిత నీరుతాగి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన మండలంలోని బడుగులేరులో చోటుచేసుకుంది. గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న 14మంది ఎస్సీ కాలనీ విద్యార్థులకు గత వారం రోజులుగా జ్వరం వస్తోంది. ఎంతకీ తగ్గకపోవడంతో గురువారం కనిగిరి ప్రభుత్వాసుపత్రికి వైద్య పరీక్షల కోసం తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షించగా సదరు విద్యార్థులు లివర్ కామెర్ల వ్యాధితో బాధపడుతున్నట్టు ధ్రువీకరించారు. ఈక్రమంలో విద్యార్థుల ఆహారపు అలవాట్లు, రోజువారీ దినచర్యలు, ఆహారం వంటి విషయాలపై వైద్యులు ఆరా తీశారు. వారు పాఠశాలలోని బోరు నీటిని సేవిస్తున్నట్లు గుర్తించారు. దీంతో కలుషిత నీటితో విద్యార్థులు లివర్ కామెర్లు వ్యాధి బారినపడినట్లు వైద్యులు నిర్ధారించారు. వీరిలో ఆరుగురు విద్యార్థుల తల్లిదండ్రులు పనులు నిమిత్తం చెన్నైలో ఉంటున్నారు. దీంతో వీరిని అక్కడికి తీసుకెళ్లినట్లు సమాచారం.

విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే


సాధారణ పరిశీలనలో భాగంగా గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఈసమయంలో ఆసుపత్రిలో విద్యార్థులను గమనించిన ఆయన వారిని విచారించారు. వెంటనే వైద్యాధికారులను పిలిపించి వైద్యం చేయించే ఏర్పాట్లు చేయించారు.


ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

విద్యార్థుల అస్వస్థతకు కారణాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కలుషిత నీరుతాగి విద్యార్థులు లివర్ కామెర్లతో బాధపడుతుండటంతో ఎమ్మెల్యే హుటాహుటిన తన సతీమణి, ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ కవితను పిలిపించారు. ఆమె విద్యార్థులను పరీక్షించిన రిపోర్టులను పరిశీలించి కలుషిత నీటి కారణంగానే లివర్‌కామెర్లు సోకినట్లు

మిగతా 4లో...

జలకళతో మోపాడు రిజర్వాయర్



నీరు: నిలిచేదెలా?

● వృథాగా పోతున్న నీరు
● గతంలో మరమ్మతులు శూన్యం

5

ఏడేళ్ల నాటి పనులకు జీఎస్టీ నోటీసులు

● నీరు- చెట్టు పనులు చేసిన టీడీపీ గ్రామ నేతలు లబోదిబో

5

మీ పనితీరు అధ్వానం

మెప్మా పీడీపై ఎండీ భరత్ ఆగ్రహం

4లో...

కొనసాగుతున్న ఏసీబీ తనిఖీలు

● ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అనధికారికంగా ఇద్దరు పనిచేస్తున్నట్టు గుర్తింపు
● షరాబు వద్ద రూ.2వేలు నగదు స్వాధీనం


జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం

ఒంగోలుక్రైం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం రాత్రి పొద్దుపోయే వరకు తనిఖీలు చేశారు. శుక్రవారం కూడా సోదాలు చేసే అవకాశం ఉందని కార్యాలయం వద్ద చర్చ సాగుతోంది. అయితే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో అవకతవకలు, ఏనీవేర్ రిజిస్ట్రేషన్‌లు గురించి లోతుగా ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇరువురు ఉద్యోగులు అనధికారికంగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న షరాబు వద్ద రూ.2వేలు నగదును బుధవారం తనిఖీలలో గుర్తించారు. అతని వద్ద నగదు ఎలా వచ్చింది అనే కోణంలో విచారణ చేపట్టారు. అదే క్రమంలో అధికారులు అవినీతి వ్యవహారాలకు సంబంధించి కూడా ఆరా తీస్తున్నారు.

తాళ్లూరు ఎస్ఐకి ఎస్పీ చురక

చార్జ్‌మెమోకు ఆదేశం

ఒంగోలు క్రైం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): పోలీసుస్టేషన్‌కు వచ్చే వారి పట్ల మర్యాదగా వ్యవహరించడం తెలియదా అంటూ తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జునరావుపై ఎస్పీ సీరియస్ అయ్యారు. జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు. తప్పుడు కేసులు

మిగతా 4లో...

మాయదారి సమస్యలు


ఉప్పలపాడు వద్ద హైవేపై నిలిచిన వర్షపునీరు (ఫైల్)


ఏళ్లతరబడి అభివృద్ధికి నోచుకోని జువ్వలేరు రహదారి


ప్రమాదకరంగా గురవాయపాలెం మూసీబ్రిడ్జిపై గుంతలు

అది అత్యంత కీలకమైన ఒంగోలు-నంద్యాల జాతీయ రహదారి. నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. అలాంటి ముఖ్యమైన రహదారి పొదిలి మండలంలో అధ్వాన స్థితికి చేరింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఛిద్రమైంది. చాలాచోట్ల మోకాలిలోతు నీరు నిల్వ ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా మార్కాపురం అడ్డరోడ్డు నుంచి విశ్వనాథపురం వరకు రోజుల తరబడి నీరు నిల్వ ఉండటం వలన గోతులు కనిపించక వాహనదారులు తరచూ ప్రమదాలబారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దానికితోడు రోడ్డుకు ఇరువైపులా సైడు కాలువల లేకపోవడంతో దుకాణాల ముందు యజమానులు మెరక కోసం మట్టి తోలడంతో రోడ్డు పల్లంగా మారింది. ముఖ్యంగా పెట్రోల్ బంక్ నుంచి ఆంజనేయస్వామి గుడి వరకు కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తుంది. ఈ పరిస్థితుల్లో పట్టణ పరిధిలో మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి అక్కడక్కడా తక్షణ మరమ్మతులు చేపడుతున్నప్పటికీ ఆర్అండ్‌బీ అధికారులకు చీమకుట్టినట్లయినా లేకపోవడం రోడ్డు దుస్థితి నానాటికీ దిగజారుతోంది. మర్రిపూడి అడ్డరోడ్డు వద్ద భారీ గుంతపడటంతో మునిసిల్ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఉప్పలపాడులో నిత్యం నీరు నిల్వ ఉంటుంది. బస్టాండ్ సెంటర్ కావడంతో ప్రయాణికులు అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు రహదారుల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - పొదిలి, ఆంధ్రజ్యోతి

213 వాహనాలకు రూ.1.56 లక్షలు జరిమానా

కొనసాగుతున్న వాహన తనిఖీలు
సరైన పత్రాలు లేనివి గుర్తింపు

ఒంగోలు క్రైం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పోలీసులు అధికారులు, సిబ్బంది మూడు రోజులుగా స్కూలు బస్సులు, ప్రైవేటు ట్రావెల్స్, లారీలు, భారీవాహనాలను ఎస్పీ హర్షవర్ధనరాజు ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నారు. 2,044 వాహనాలను తనిఖీ చేసి 213 వాహనాలకు సరైన పత్రాలు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్నట్లు గుర్తించారు. అందుకు సంబంధించి రూ.1,56,250 జరిమానా విధించారు. గురువారం జిల్లాలో 33 బృందాలు తనిఖీలలో పాల్గొన్నాయి.

ధర ఎర!

(3వపేజీ తరువాయి)

పాటు అదే ధర ఇస్తూ వచ్చారు. అలా కిలో రూ.300 నుంచి రూ.346 వరకు పెంచి తిరిగి అక్టోబరు రెండవ పక్షంలో రూ.315కు తగ్గించి వేశారు. గరిష్ఠ ధరలు పెంచిన సమయంలో కనిష్ఠ ధరలను తగ్గించి వేసి సగటు ధరలు పెరగకుండా నియంత్రించారు. కొంతకాలం రైతులు అధికంగా అమ్మకాలకు తెచ్చే లోగ్రేడ్‌లు కొనకుండా ఇబ్బందులు పెట్టారు.

ఇంకా కొనాల్సింది ఉంది..

ఇప్పటివరకు 141 మిలియన్ కిలోల పంట కొనుగోలు జరిగింది. తాజా అంచనాల ప్రకారం ఇంకా సుమారు 15 మిలియన్లు కొనాల్సి ఉంది. ఇప్పటికే కలిగిరి, డీసీపల్లి కేంద్రాలలో వేలం ముగియగా ఒంగోలు-2 వేలం కేంద్రంలో రెండు, మూడు రోజుల్లో ముగియనుంది. మరికొన్నింటిలో వారంలో ముగిసే అవకాశం కనిపిస్తోంది. ఇంకోవైపు 2025-26 సీజన్ పంటసాగు ప్రారంభమైంది. కొన్నిచోట్ల నాట్లు వేస్తున్నారు. అయితే ప్రస్తుత మార్కెట్ జరుగుతున్న సీజన్‌లో గతంలో వలే ధరలు లేకపోవడం, ఖర్చులు పెరగడం వంటి కారణాలతో రైతులు కొన్ని ప్రాంతాల్లో సాగుకు అంతగా ఆసక్తి చూపడం లేదు. కర్నాటకలో ప్రస్తుత సీజన్‌లో కూడా అనుమతించిన దాని కన్నా దాదాపు 20శాతం తక్కువగా పంట ఉత్పత్తి జరిగినట్లు చెప్తున్నారు. ఈ పరిస్థితుల్లో వ్యాపారులు మళ్లీ ధరలు పెంచి కొనుగోలు చేస్తున్నారు.

ఆటలకు అదిరే ఏర్పాట్లు

నేటి నుంచి 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడోత్సవాలు
ఆర్టీటీ స్టేడియానికి చేరుకున్న 27 జట్లు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాలకు ఆర్డీటీ స్టేడియంలోని వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 27 జట్లు జిల్లాకు చేరుకున్నాయి. ఇందులో 26 జిల్లాల జట్లు, రెవెన్యూ శాఖ రాష్ట్ర కార్యాలయం జట్టు ఉన్నాయి. మొత్తం 31 క్రీడాంశాలలో పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. కళాకారులు, క్రీడాకారులు స్టేడియంలో గురువారం రిహార్సల్స్ చేశారు. క్రీడల నిర్వహణను 16 కమిటీలు పర్యవేక్షిస్తున్నాయి. సుమారు 3వేల మందికి వసతి, భోజనం ఏర్పాటు చేశారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు హాజరవుతారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు భాగస్వాములవుతారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరవుతారు.



మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ ఉద్యోగులు


సిద్ధమైన వేదిక

ఘనంగా నిర్వహిస్తాం : బొప్పరాజు

రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుతో కలిసి జాయింట్ కలెక్టర్ శివనారాయణ స్వామి 27జట్ల క్రీడాకారులకు స్వాగతం పలికారు. రిహార్సల్స్‌ను తిలకించారు. ఈ సందర్భంగా జేసీ, బొప్పరాజు మాట్లాడుతూ, అతిథులతో పాటు 27 జట్ల క్రీడాకారులకు ఆర్డీటీ స్టేడియంలో ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఈ జిల్లాలో ఆఖరు డీఆర్‌సీ ?

(3వపేజీ తరువాయి)

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి రెండు, మూడు మాసాలకు ఒకసారి డీఆర్సీ సమావేశం నిర్వహించాలి. జిల్లా స్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, లోటుపాట్లపై సమీక్ష చేసి పారదర్శకంగా, వేగవంతంగా అవి సాగేలా చర్యలు... అలాగే ప్రజల తక్షణ, దీర్ఘకాల సమస్యలు, వాటి పరిష్కారంపై చర్చల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మేలు జరిగేలా చూడాలి. ఇన్‌చార్జి మంత్రి చైర్మన్‌గా జిల్లా పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వంటి కీలక ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. వారితోపాటు కలెక్టర్ నేతృత్వంలో కీలక అధికారులంతా హాజరవుతారు. ప్రస్తుత ప్రభుత్వం నియమించిన కార్పొరేషన్ల రాష్ట్ర చైర్మన్లు కూడా హాజరవుతారు. అలా జిల్లాస్థాయిలో ఈ సమావేశం అత్యంత కీలకమైంది.

త్వరలో కొత్త జిల్లా ఏర్పాటు

ఆ విషయం అలా ఉంచితే కీలకమైన ఈ డీఆర్సీ సమావేశానికి ఈసారి మరో ప్రత్యేకత కూడా ఉంది. ప్రస్తుత జిల్లా పరిధిలో ఈ డీఆర్సీ సమావేశం ఆఖరుది కానుంది. ప్రస్తుతం డీఆర్సీలో జిల్లాలోని 8 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సభ్యులుగా ఉండగా అందులో పశ్చిమ ప్రాంతం నుంచే ఐదుగురు ఉన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల కోరికను పరిగణనలోకి తీసుకొని మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అందుకు అవసరమైన ప్రక్రియ కొలిక్కి రాగా ఈనెల 10న జరిగే మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అనంతరం కొద్దిరోజులకే మార్కాపురం జిల్లా ఏర్పాటు జరిగి వచ్చే జనవరి 1 నుంచి కొత్త జిల్లా మనుగడలోకి రానుంది. అంటే ప్రస్తుత డీఆర్సీ సభ్యులుగా ఉన్న మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం, కనిగిరి, దర్శి నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు కొత్త జిల్లాలోకి పోనుండగా పక్క జిల్లాల్లో ఉన్న అద్దంకి, కందుకూరు నియోజకవర్గాల వారు ఈ జిల్లాలోకి రానున్నారు. అలా పశ్చిమ ప్రాంత ప్రజాప్రతినిధులు కొత్త జిల్లా ఆవిర్భావం తర్వాత ఈ డీఆర్సీకి వచ్చే అవకాశం లేదు.

పలు అంశాలతో అజెండా

ఇప్పటివరకు డీఆర్సీ జరుగుతున్న తీరు పరిశీలిస్తే కొత్త జిల్లా ఆవిర్భావం లోపు మళ్లీ సమావేశమయ్యే అవకాశాలు ఉండకపోవచ్చు. అలా చూస్తే ప్రస్తుత జిల్లాలో డీఆర్సీ సమావేశం ఇదే ఆఖరుదయ్యే అవకాశం ఉంది. శుక్రవారం జరిగే సమావేశానికి ఇన్‌చార్జి మంత్రి ఆదేశాలతో సాగునీటి ప్రాజెక్టులు, హైవేలు, రైల్వే ప్రాజెక్టుల భూసేకరణ వంటి కీలక అంశాలతో అధికారులు అజెండా రూపొందించారు. వాటితోపాటు ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ మిగిల్చిన నష్టాలు, ఆ సమయంలోనూ అనంతరం ప్రభుత్వ పరంగా ప్రజలకు అందించిన సహకారం ఇతర అంశాలపైనా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. క్లీన్ ఒంగోలు- గ్రీన్ ఒంగోలు పేరుతో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నిర్వహిస్తున్న నగరంలో 5వేల మొక్కలు నాటే మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలోనూ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర కీలక ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారు.

తాళ్లూరు ఎస్ఐకి ఎస్పీ చురక!

(3వపేజీ తరువాయి)

బనాయించారని, అకారణంగా దూషించారని తాళ్లూరులో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎస్ఐకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన ఎస్పీ తాళ్లూరు ఎస్ఐని బుధవారం ఎస్పీ కార్యాలయానికి పిలిపించారు. కనీసం బాధితులు గోడు వినేందుకు కూడా సమయం లేకుండా ఉన్నావా.. అని ప్రశ్నించారు. అతనికి చార్జ్ మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

ఉపాధి కాంట్రాక్టర్లకు ఊరట!

(3వపేజీ తరువాయి)

అవకాశాలు కనిపిస్తున్నాయి.

వారంలో వచ్చే అవకాశం

తొలుత జనవరి, ఫిబ్రవరి పెండింగ్ బిల్లులు ఇవ్వనున్నారు. జనవరి నెలకు సంబంధించి 494 పనులకు చెందిన రూ.18.93 కోట్లు, ఫిబ్రవరి నెలలో 340 పనులకు సంబంధించిన రూ.14.59 కోట్లు వెరసి సుమారు రూ.33.52 కోట్లు చెల్లింపులు జరగనున్నాయి. అందుకు సంబంధించిన ఒక్కొక్క పని వారి బిల్లులను డ్వామా అధికారులు అప్‌లోడ్ చేస్తున్నారు. తదనుగుణంగా వారం రోజుల్లో ఆ మొత్తాలు సంబంధిత బ్యాంకు ఖాతాలకు జమ కానున్నట్లు సమాచారం. మార్చి నెలకు సంబంధించి పెండింగ్ ఉన్న బిల్లులు కూడా త్వరలో జమ అయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికార వర్గాల సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. జిల్లాలో మార్చి నెలలో 888 పనులకు చెందిన రూ.23.14 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో మినీ గోకులాల బిల్లులు తొలుత చెల్లించి మిగతావి తర్వాత ఇస్తారని తెలుస్తోంది.

మీ పనితీరు అధ్వానం..!

మెప్మా పీడీపై ఎండీ తేజ్‌భరత్ ఆగ్రహం
- లక్ష్యాలలో పూర్తిగా వెనుకబడ్డారని సీరియస్
- అధికారులు, సిబ్బందితో సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న ఎండీ తేజ్‌భరత్

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): "మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంటే వాటిని సమర్థవంతంగా చేపట్టలేకపోవడంలో ప్రకాశం జిల్లా మెప్మా పూర్తిగా వెనుకబడి ఉంది.. ముఖ్యంగా పీడీగా మీ పనితీరు అధ్వానంగా ఉంది. చిల్లర పనులు మానుకొని పద్ధతి మార్చుకోకుంటే మంచిది. లేకుంటే బదిలీకి సిద్ధంగా ఉండాల్సిందే" అంటూ పీడీ శ్రీహరిపై మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఒంగోలు విచ్చేసిన ఎండీ స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని మునిసిపల్ పరిధిలోని మెప్మా సీఎంఎం. సీవోలు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నరపాటు ఆయన సమీక్షించిన ఎండీ ఒంగోలు కార్పొరేషన్‌తోపాటు ఏ ఒక్క మునిసిపాలిటీ కూడా పురోగతి సాధించలేదని మండిపడ్డారు. ఇదిలా ఉండగా, గత ఆరు నెలలుగా కనీస లక్ష్యాలు చేరుకోవడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో 26 జిల్లాలు ఉంటే ప్రకాశం 24 స్థానంలో ఉండటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా పారిశ్రామికవేత్తలకు జీవనోపాధి కల్పించడంలోనూ, మెప్మా యాక్టివిటీస్ డిసెంబరు 8 నాటికి పూర్తి చేయాల్సి ఉండగా నేటికి ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. ప్రజ్ఞ యాప్ గురించి అవగాహన కల్పించడంలో వెనుకబడి ఉన్నారని, అలాగే లైవ్‌లీహుడ్ ప్రమోషన్స్ ద్వారా అర్హత కలిగిన వారికి బ్యాంకు రుణాలు మంజూరు చేయాల్సి ఉండగా అందులోనూ వెనుకబడి ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోగస్ గ్రూపుల నియంత్రణలో నిర్లక్ష్యం వహించడంతో పాటు, ముఖ్యంగా అవినీతికి పాల్పడిన ఆర్పీలపై చర్యలు తీసుకోకుండా విచారణ పేరుతో జాప్యం జరుగుతోందని, ఈ వ్యవహారంలో భారీగానే లావాదేవీలు జరుగుతున్నట్లుగా తెలుస్తున్నదని హెచ్చరించారు. సీవోల బదిలీల పేరుతో జరిగిన అవినీతి అన్ని తనకు తెలుసు అని ఎండీ తేజ్‌భరత్ హెచ్చరించారు. ఇదే సమయంలో మహిళా మార్ట్ మూత పైనా ఎండీ ప్రశ్నించినట్లు తెలిపారు. లక్ష్యాలను పొదుపు సభ్యులకు చేరువ చేయడంతో సీఎంఎం, సీవోల పనితీరు పైనా ఎండీ అసహనం వ్యక్తం చేశారు. ఇకపై పని తీరు మార్చుకుని పట్టణ పేద మహిళల ఆర్థికాభివృద్ధికి పనిచేయాలని తెలిపారు. ఒంగోలు సీఎంసీ సంతోష్‌పైనా తేజ్‌భరత్ మండిపడ్డారు. ఒంగోలు కార్పొరేషన్ సీఎంఎం అంటే ఎలా పనిచేయాలి? అసలు నీకు ఉద్యోగం ఇచ్చినవాళ్ళు ఎవరు? సస్పెండ్ చేస్తాను ఏమను కుంటున్నావో.. కనీస పురోగతి లేదు. తమాషాగా ఉందా అంటూ సీరియస్ అయ్యారు. మార్కాపురం సీఎంఎం ఎలీషా పైనా ఎండీ సీరియస్ అయ్యారు. సీఎంఎంగా నీ బాధ్యలు ఏమి చేశావో చెప్పు.. ఊరకనే వచ్చి పోవడానికా ఉద్యోగం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంక్ లింకేజ్ అధికారి రాణి పైనా ఎండీ మండిపడ్డారు. పూర్వం ఎంతో పురోగతిలో ఉండే మెప్మాని అట్టుడుగు స్థానానికి చేర్చారని, రాష్ట్రంలోనే వెనుకబడి ఉన్న ప్రకాశం మెప్మా పురోగతి సాధించి, మంచి పేరు తీసుకురావాలని, లేకపోతే ఇంటికెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని ఎండీ హెచ్చరించారు. జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల సీటీ మిషన్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కలుషిత నీరుతాగి విద్యార్థులకు అస్వస్థత

(3వపేజీ తరువాయి)

చెప్పారు. ప్రమాదమేమీ లేదని, చికిత్సతో అదుపులోకి తేవచ్చని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వైద్యులను ఆదేశించారు. అనంతరం మండలంలోని బడుగులేరు గ్రామానికి అధికారులతో కలిసి వెళ్లి పాఠశాల ప్రాంగణంలోని బోరును పరిశీలించారు. బోరును వినియోగించకుండా తాళం వేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సాగర్‌నీరు సరఫరా అవుతున్నప్పుడు వాటిని సేవించకుండా బోరు నీటిని సేవించడం ఎందుకని ప్రశ్నించారు. ఇక నుంచి ప్రతిరోజూ సాగర్ నీరు సరఫరా చేస్తున్నది, లేనిది పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో మురుగునీటి నిల్వలు, డ్రైనేజీ కాలువలను పరిశుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాథరెడ్డి, ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, వైద్యాధికారులు ఉన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ఉపాధ్యాయులకు డీఈవో కిరణ్‌కుమార్


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో కిరణ్‌కుమార్

పెద్ద దోర్నాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : విద్యలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈవో కిరణ్‌కుమార్ ఆదేశించారు. పదో తరగతి పరీక్షలకు అవసరమైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రవీంద్ర హైస్కూల్, వసంత జూనియర్ కళాశాల కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని టెన్త్ విద్యార్థులతో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణతో కష్టపడి చదవాలని, నూటికి నూరుశాతం ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించాలన్నారు. పేదల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని వినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. మధ్యాహ్న భోజన మెనూను సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. పిల్లల హాజరు శాతం తగ్గకుండా చూడాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని డీఈవో సూచించారు. ఆయన వెంట జిల్లా డీసీఈబీ కార్యదర్శి శ్రీనివాసులు, మోడల్ స్కూల్ ఏడీ గిరి, ఎంఈవో మస్తాన్‌నాయక్, పలువురు హెచ్ఎంలు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు రేణుక, అమూల్య


రేణుక, అమూల్య

కొమరోలు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో జరిగిన అండర్-14 అథ్లెటిక్స్ పోటీలలో కొమరోలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. షార్ట్ పుట్ విభాగంలో మండలంలోని రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని టీ రేణుక ప్రథమ స్థానం, డిస్క్ త్రో విభాగంలో మండలంలోని రాజుపాలెం కస్తూర్బా గాంధీకి చెందిన విద్యార్థి అమూల్య ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, రేజ్ సులోచన తెలిపారు. ఈనెల 8, 9వ తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రతిభకనబర్చిన విద్యార్థినులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయిని పరిమళను అభినందించారు. పలువురు గ్రామ పెద్దలు తమ హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కూడా రాణించి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గజ్జలకొండ విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

మార్కాపురం రూరల్, నవంబరు6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గజ్జలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్యాం సుధాకర్ గురువారం తెలిపారు. రెజ్లింగ్‌లో అండర్-19 క్యాటగిరీ గణేశ్వరి, బాలికల రగ్బీ అండర్-17 క్యాటగిరీలో త్రివేణి, శైలజ, నవ్య, అండర్ 17 బాలుర విభాగంలో జె వసంత్, మహేష్, అమర్నాద్‌రెడ్డి, సాయి గణేష్‌రెడ్డి సెలక్ట్ అయినట్లు తెలిపారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజారపు అచ్చయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు అభినదించారు.

లోకేష్‌కు ఘనస్వాగతం

(3వపేజీ తరువాయి)

ఆ పార్టీశ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఉండవల్లి నివాసం నుంచి ఉదయం రోడ్డు మార్గాన వచ్చిన లోకేష్ 8గంటల ప్రాంతంలో కొండపి నియోజకవర్గ పరిధిలోని టంగుటూరు టోల్‌ప్లాజా వద్దకు వచ్చారు. అప్పటికే టీడీపీ యువనేత, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నేతృత్వంలో వందలాది మంది కొండపి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పార్టీశ్రేణులు పెద్దఎత్తున నినాదాలతో లోకేష్‌కు స్వాగతం పలికారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్‌లు కూడా రాగా వారితోపాటు సత్యలు లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. కారు దిగి అందరికీ అభివాదం చేసిన లోకేష్ సమీపంలో ఉన్న వారికి కరచాలనం చేసి ఉత్సాహపరిచారు. పలువురు తమ సమస్యలపై ఇచ్చిన అర్జీలు స్వీకరించారు. అదేసమయంలో చీమకుర్తి ప్రాంతానికి చెందిన గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు ఇటీవల ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దసంఖ్యలో వచ్చి నాయకుల ద్వారా లోకేష్‌కు వినతి పత్రం ఇచ్చారు. టీడీపీ టంగుటూరు మండల నాయకులు చంద్రశేఖర్, జయంత్‌బాబు, ఈదర ప్రభాకర్‌లతోపాటు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు లోకేష్‌కు అక్కడ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అంతకు ముందు ఒంగోలు సమీపంలోనూ టీడీపీ శ్రేణులు లోకేష్‌కు సాదరస్వాగతం పలికాయి. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శ్రీశైలంలో ఉండగా ఆయన సూచనల మేరకు నియోజకవర్గ పార్టీశ్రేణులు నగర ఉత్తరంవైపు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద లోకేష్‌కు బోకేలు ఇచ్చి స్వాగతం పలికారు. పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, నగర పార్టీ మాజీ అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావుతోపాటు పలువురు ఇతర నాయకులు ఉన్నారు.

నీరు నిలిచేదెలా?

చెరువులకు పలుచోట్ల లీకులు
అధ్వానంగా తూములు,కాల్వలు
వృథాగా పోతున్న వర్షపు నీరు
గత వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం

కనిగిరి ప్రాంతంలో చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. 20 ఏళ్ల నుంచి అరకొర నీటితో ఉన్న వనరులు నేడు తుఫాన్‌తో కురిసిన వర్షాలకు నిండుకుండలా మారాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఇరిగేషన్ చెరువులన్నీ నిర్లక్ష్యానికి గురయ్యాయి. కనిగిరి నియోజకవర్గంలోని ప్రధాన చెరువుల అలుగులు, సప్లయి చానళ్లు, కరకట్టలు, తూములు, షటర్లు దెబ్బతిన్నాయి. అలుగులు పొంగి సమీప పల్లపు ప్రాంతాలు, పొలాల్లోకి నీరు చేరుకుని ప్రజలు ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయి.



నిండుకుండను తలపిస్తున్న గొల్లపల్లి రిజర్వాయర్

కనిగిరి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): కనిగిరి నియోజకవర్గంలో భారీ, చిన్ననీటి పారుదల చెరువులు 136 ఉన్నాయి. వాటిలో పంచాయతీరాజ్ చెరువులు 80 ఉండగా, చిన్ననీటిపారుదల చెరువులు 56 ఉన్నాయి. మండలంలోని జమ్ములమడక, చీర్లదిన్నె, బల్లిపల్లి, తాళ్లూరు, ఉస్తుంవారిపల్లి, కలగట్ల, బొటికర్లపాడు చెరువులతో పాటు 2500 ఎకరాలు ఆయకట్టు గల గొల్లపల్లి రిజర్వాయర్ అలుగు, సప్లై చానల్స్ పాడైపోయి అలగు కట్టకు రంధ్రాలు పడింది. రెండువేల



కనిగిరి చెరువులో ఉన్న నీరు

ఎకరాల ఆయకట్టు గల పునుగోడు రిజర్వాయర్ అలుగు కట్ట దెబ్బతింది. కనిగిరి పెద్ద చెరువు సప్లయి షట్టర్ రివిట్, తూములు దెబ్బతిన్నాయి. కనిగిరి మండలంలోని తాళ్ళూరు, గుడిపాడు, చెరువులు కరకట్టలు దెబ్బతిన్నాయి.

సీఎస్‌పురం మండలంలో పెదరాజుపాలెం, కోవిలంపాడు, డీజీపేట, అంబవరం, వీబైలు, సీఎస్‌పురం, పెదగోగులపల్లి, రేగులచెలక చెరువులు అధ్వానంగా ఉన్నాయి. 800 ఎకరాలు ఆయకట్టుగల సీఎస్‌పురం చెరువు డొక్కలవాగు కాలువలు పూర్తిగా దెబ్బతిన్నాయి. డీజీపేట చెరువు పరిస్థితి అధ్వానంగా మారింది. వెలిగండ్ల మండలం పందువగండి రిజర్వాయర్ ఆయకట్టు 12 వందలు ఎకరాలు కాగా చెరువు తూములు, కాలువలు శిథిలమయ్యాయి. 300 ఎకరాలు ఆయకట్టుగల కొటాలపల్లి చెరువు రాళ్ళకట్టలు జారిపోయాయి. వెదుళ్ళచెరువు, ఇమ్మడిచెరువు, కంకణంపాడు, నరసమందాపురం, నాగిరెడ్డిపల్లి చెరువులు ఎండిపోయి కట్టలు ధ్వంసమయ్యాయి.

హనుంతునిపాడు మండలంలోని 194 ఎకరాల అయకట్టు ఉన్న నందనవ నం చెరువు, 300 ఎకరాల ఆయకట్టు గల తిమ్మారెడ్డి పల్లి చెరువు పంట కాలువలు, వాగులు సాలువలు శిథిలమయ్యాయి. 170 ఎకరాల ఆయకట్టు గల వాలిచెర్ల చెరువు, రామాయిపల్లి, వీరరామాపురం, చిన్నముప్పళ్ళపాడు, చెరువులు అలనాపాలనా లేక నీరుచేరక శిథిలావస్థకు చెరుకున్నాయి. కనిగిరి నియోజకవర్గంలోనే ఎంతో విస్తీర్ణం ఉన్న హాజీపురం చెరువు తూములు, కరకట్టలు దెబ్బతిన్నాయి. పీసీపల్లి మండలంలోని ప్రధానమైన మారెళ్ళ చెరువు అధ్వానంగా ఉంది. 480 ఎకరాల ఆయకట్టు ఉన్న పీసీపల్లి చెరువు వాగులు, అలుగులు, తూములు దెబ్బతిన్నాయి. పామూరు మండలంలోని 8వేల ఎకరాలు ఉన్న మోపాడు రిజర్వాయర్‌కు మరమ్మతులు ఏర్పడి చిన్నపాటి వర్షాలకే కరకట్ట దెబ్బతింది. 350 ఎకరాలు ఆయకట్టు గల పామూరు పాత చెరువు తూములు శిథిలమయ్యాయి.

ఇరిగేషన్ చెరువులపై నిర్లక్ష్యం

గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలోని కనిగిరి, హెచ్ ఎంపాడు, సీఎస్‌పురం, పీసీపల్లి, వెలిగండ్ల మండలాల్లోని 42 చెరువుల మరమ్మతులకు ట్రిపుల్ ఆర్ వర్కుల కింద రూ.25కోట్ల 78లక్షలు మంజూరయ్యాయి. కనిగిరి మండలంలోని 11 చెరువులకు, పునుగోడు, గొల్లపల్లి రిజర్వాయర్ మరమ్మతులకు, నీటి సంరక్షణ పనులకు రూ.12 కోట్ల 39లక్షలు మంజూరయ్యాయి. హెచ్‌ఎంపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, నందనవనం చెరువులకు రూ.70 లక్షలు వచ్చాయి. సీఎస్‌పురం మండలంలోని 11 చెరువులకు రూ.3కోట్ల 10లక్షలు మంజూరుకాగా, వాటిలో కోవిలంపాడు చెరువుకే రూ.49.5 లక్షలు మంజూరయ్యాయి. పీసీపల్లి మండలంలో 8చెరువులకు రూ.3 కోట్ల 14లక్షలు మంజూరయ్యాయి. వెలిగండ్ల మండలంలో ఏడు చెరువులకు, పందువగండి రిజర్వాయర్‌కు రూ.6 కోట్ల 44లక్షలు మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌లు వచ్చిన రూ.15 కోట్లతో 25శాతం పూర్తిచేశారు. 60శాతం పనులు అరకొరగా చేసి రూ.15 కోట్ల పనులు చేసినట్లు లెక్కల్లో చూపి చేతులు దులుపుకోగా, 15శాతం అసలు పనులే చేపట్టలేదు. గత వైసీపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయని కారణంగా కాంట్రాక్టర్‌లు తప్పుకోవటంతో చెరువులన్నీ దెబ్బతిన్నాయి. తుఫాన్, వరదల సమయంలో చెరువులు, రిజర్వాయర్‌లు నుంచి వరద నీరు ఉధృతంగా బయటికి వచ్చేసి వృథాగా పోతున్నాయి. అందుకు నిదర్శంగా ఇటీవల మొంథా తుపాను ప్రభావం రుజువు చేసింది. గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో కనిగిరి నియోజకవర్గ ప్రజలు, రైతులు నానా ఇబ్బందులు పడ్డారు.

ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

గత వైసీపీ ప్రభుత్వం ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. దీంతో చెరువులన్నీ మరమ్మతులకు గురై అలుగు కట్టలు, సప్లయి చానల్స్ తూములు, చెరువుల కరకట్టలు, రివిటింగ్‌లు దెబ్బతిన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ట్రిపుల్ ఆర్ కింద వచ్చిన నిధులతో చేపట్టిన చెరువులు మరమ్మతులను తూతూ మంత్రంగా కాంట్రాక్టర్లు నిర్వహించారని ఆరోపించారు. వచ్చిన నిధులు కూడా వైసీపీ నేతలు జేబులు తడిపాయి కానీ చెరువులు బాగుపడలేదన్నారు. దీంతో విపత్తుల సమయంలో ఎంత నష్టపోతామో ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ రుజువు చేసిందని తెలిపారు. వచ్చిన నిధులకు లెక్క, చేసిన పనులకు లెక్క తేల్చి దిగమింగిన వైసీపీ నేతల నుంచి కక్కిస్తామన్నారు. కనిగిరి ప్రాంత చెరువుల దుస్థితిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి నిధులను అభ్యర్థిస్తామన్నారు. చెరువులన్నీ బాగుచేయించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు.



పామూరులోని మోపాడు రిజర్వాయర్‌లో చేరిన వర్షపునీరు

ఏడేళ్ల నాటి పనులకు జీఎస్టీ నోటీసులు

నీరు- చెట్టు పనులు చేసిన
టీడీపీ గ్రామ నేతలు లబోదిబో
అధికారుల అత్యుత్సాహం
బెంబేలెత్తిపోతున్న నిర్వాహకులు

మర్రిపూడి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన నీరు-చెట్టు పనులకు సంబంధించిన బిల్లులు రాక పనులు చేసిన గ్రామస్థాయి నాయకులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు మండలంలో రూ: 3కోట్లకుపైగా నీరుచెట్టు పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆయా పనులను గ్రామస్థాయి నాయకులు పూర్తి చేశారు. ఆ నిధులతో చెరువు తొట్టిలో పూడికతీత పనులతోపాటు కట్టలను పటిష్టపరిచారు. తీరా బిల్లులు వచ్చే సమయానికి ఎన్నికల నిబంధనలు రావడంతో బిల్లులు ఆగిపోయాయి. అప్పుసప్పో చేసి పనులు చేసినా బిల్లులు రాకపోవడంతో నాయకులు పీకలలోతు ఊబిలో కూరుకుపోయారు. 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ ప్రభుత్వం చేసిన పనులకు బిల్లులు చెల్లించపోగా విజిలెన్స్ తనిఖీల పేరుతో పనులు చేసిన గ్రామస్థాయి నాయకులను భయానికి గురిచేసింది. నీరు-చెట్టు పనులు అంచనాలు తయారు చేసే సమయానికి జీఎస్టీ విధానం అమలులోకి రాలేదు. గతంలో వ్యాట్ విధానాన్ని అంచనాల్లో పొందుపరిచేవారు. బిల్లు సమయంలో వ్యాట్ కలిపి చెల్లించే సమయంలో రికవరీ చేసేవారు. జీఎస్టీ ఎంతవేస్తారో తెలియక పోవడంతో అధికారులు అంచనాలలో జీఎస్టీని పొందుపరచలేదు. దీనికితోడు చేసిన పనులకు బిల్లులు వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పటికి పైసాకూడా విడుదల చేయలేదు. గత ఎన్నికల ప్రచార సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పార్టీ అధికారంలోకి వస్తే కార్యకర్తలకు చెల్లించాల్సిన బిల్లులను వడ్డీతో సహా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వడ్డీ లేకుండా బిల్లులు చెల్లించారు. వచ్చాయనే సంతోషం కూడా లేకుండా 18శాతం జీఎస్టీ చెల్లించాలంటూ సంబంధిత పనులు చేపట్టిన నాయకులకు అధికారులు నోటీసులు ఇవ్వడంతో వారు హడలిపోతున్నారు. నీరుచెట్టు పనుల్లో జీఎస్టీ వేయాల్సిన అవసరం ఏముందని వారు ప్రశ్నిస్తున్నారు. భవన నిర్మాణాలు, సీసీరోడ్ల నిర్మాణాలు అయితే మెటీరియల్ కొనాల్సి వచ్చేది. అలాంటి మెటీరియల్‌ను కూడా కొనుగోలు చేసే సమయంలో జీఎస్టీ కట్టిన తరువాతే మెటీరియల్ దుకాణ యజమానులు అమ్ముతారు. మట్టిపనుల్లో ఎలాంటి కొనుగోలు లేకుండా జీఎస్టీ అధికారులు నోటీసులు ఎందుకు పంపుతున్నారోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంచనాల్లో లేకుండా 18 శాతం చెల్లించడం అంటే ఆ నష్టాన్ని ఎవరు భరించాలని వారు ప్రశ్నిస్తున్నారు. ఏడేళ్ల తరువాత జీఎస్టీ కట్టాలంటూ నోటీసులు ఇవ్వడంపై పార్టీ నేతల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక ఇబ్బందులు పడిన నాయకులకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇప్పించాలని వారు కోరుతున్నారు.



చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

సమ్మేటివ్ పరీక్షలకు ప్రశ్నపత్రాలు సిద్ధం

ఒంగోలు విద్య, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు సోమవారం నుంచి ప్రారంభం కానున్న సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షలకు ప్రశ్నపత్రాలు సిద్ధమయ్యాయి. గురువారం ఒంగోలు నుంచి మండల విద్యావనరుల కేంద్రాలు, స్కూలు కాంప్లెక్స్ కేంద్రాలకు వాటిని తరలించారు. 6నుంచి 10వ తరతి విద్యార్థుల ప్రశ్నపత్రాలను ఎమ్మార్సీల్లో, 1నుంచి 5తరగతుల విద్యార్థుల ప్రశ్నపత్రాలు స్కూలు కాంప్లెక్స్ కేంద్రాల్లో భద్రపరుస్తారు. ప్రశ్నపత్రాల భద్రత, పంపిణీ బాధ్యతలను త్రిసభ్య కమిటీలకు అప్పగించినట్లు డీసీఈబీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మార్సీల్లోని ప్రశ్నపత్రాల బాధ్యతలను మండల విద్యాధికారులకు, మండలంలోని సీనియర్ అధ్యాపకులకు అప్పగించారు.

10 నుంచి ఏకేయూ డిగ్రీ పరీక్షలు

ఒంగోలు విద్య, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుపాన్ కారణంగా వాయిదా పడిన ఆంధ్రకేసరి యూనివర్శిటీ డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 10నుంచి నిర్వహిస్తున్నట్లు యూనివర్శిటీ పరీక్షల అదనపు నియంత్రణాధికారి ఎ. భారతీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. గతనెల 31నుంచి ఈనెల 7వరకు జరగాల్సిన పరీక్షలను ఈనెల 10నుంచి 17వతేదీ వరకు నిర్వహిస్తామన్నారు. 3వ సెమిస్టర్ పరీక్షలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఐదవ సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ &
ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించాలి

● కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎటువంటి పొరపాట్లు లేకుండా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని కలెక్టర్ పీ రాజాబాబు సూచించారు. ఈ దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఈఆర్వోలను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్‌యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా రూపకల్పనపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ సంబంధిత ఈఆర్వోలతో సమీక్షించారు. ప్రతి రెండు నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో చర్చించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, లోపరహితంగా సాగేలా చూడాలని ఆదేశించారు. ఏఈఆర్వోలు కూడా బీఎల్‌వోలు, సూపరింటెండెంట్లతో ఇదే మాదిరిగా సమావేశాన్ని నిర్వహించి ఈప్రక్రియ వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియకు ఒక ప్రణాళిక రూపొందించాలని డీఆర్వో చిన ఓబులేశును ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు లక్ష్మీప్రసన్న, మాధురి, కుమార్, జాన్సన్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



ఒంగోలు రిమ్స్‌లో బాధితులను పరామర్శిస్తున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు

బాధితులకు మెరుగైన చికిత్స

● పరామర్శించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఉలవపాడు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఒంగోలులోని జీజీహెచ్‌లో మెరుగైన చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో మహిళలకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రి వైద్యులు వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయపడిన మహిళలకు ప్రాణాపాయ స్థితి లేదని వెల్లడిస్తున్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్‌లు క్యాజువాలిటీకి చేరుకుని వారికి అవసరమైన చికిత్స అందించేలా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఒంగోలులోని జీజీహెచ్‌కు విచ్చేసి బాధితులను పరామర్శించారు. వారితో మాట్లాడి ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ధైర్యం చెప్పారు. అన్నీ విధాలుగా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ నాయకుడు, మంత్రి నారా లోకేష్ కావలి పర్యటనకు విచ్చేశారని, అయితే లోకేష్‌ను చూసేందుకు విచ్చేసిన మహిళలు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురి కావడం బాధాకరం అని అన్నారు. పార్టీ వారికి అండగా ఉంటుందని, మెరుగైన చికిత్స అందించి తిరిగి వారు కోలుకుని స్వగృహానికి చేరేవరకు తమ పార్టీ శ్రేణులు దగ్గరుండి సహకరిస్తున్నారని ఇంటూరి తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

తెల్లబర్లీ పండించే రైతుల జాబితాలను సిద్ధం చేయాలి

● జేసీ గోపాలకృష్ణ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో తెల్లబర్లీ పొగాకు పండించే రైతుల జాబితాలను సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మీకోసం హాలులో గురువారం తెల్లబర్లీపొగాకు సాగు నియంత్రణపై జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అధ్యక్షతన కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులు, పొగాకు బోర్డు అధికారులతో జరిగిన సమావేశంలో జేసీ మాట్లాడారు. తెల్లబర్లీ పొగాకు పండించే రైతుల నుంచి వారి ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు కంపెనీ ప్రతినిధులతో అవగాహన ఒప్పందం చేసుకొనేందుకు అవసరమైన మౌలిక సూత్రాలను రూపొందించాలన్నారు. తెల్లబర్లీ పొగాకు ఉత్పత్తులను కంపెనీ ప్రతినిధులు ఏంవోయూ ద్వారా ప్రతి రైతు నుంచి కొనుగోలు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. కంపెనీల ప్రతినిధుల ఫోన్ నెంబర్లను కూడా రైతులు, వ్యవసాయశాఖ అధికారుల వద్ద అందుబాటులో ఉంచే విధంగా చూడాలని కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ప్రతి రైతు నుంచి ఒప్పంద పత్రం ద్వారా తెల్లబర్లీ పొగాకు ఉత్పత్తులను కొనుగోలు తప్పని సరిగా చేయాల్సిందేనని స్పష్టంచేశారు. సమావేశానికి హాజరైన కొంతమంది కంపెనీ ప్రతినిధులు ఈవిషయాన్ని ఉన్నతాధికారులతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని జేసీ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన జేసీ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈనెల 26వతేదీన జరిగే సమావేశానికి పూర్తి నివేదికలతో హాజరు కావాలని కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులను అదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి

నాగులుప్పలపాడు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆడుకొంటూ ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన ఈదుమూడిలో చోటుచేసుకొంది. స్థానికుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన కఠారి కోటేశ్వరావు నాగలక్ష్మి దంపతులకు చెందిన ఏకైక కుమారుడు అఖిల్ (11) గ్రామంలోని పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం గ్రామంలోని ఊరచెరువు పక్కన ఆడుకొంటూ ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగిపోయాడు. ఎంతకీ కుమారుడు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు, బంధువులు ఎంత వెదికినా ఆచూకీ లభించలేదు. గురువారం ఉదయం అఖిల్ మృతదేహం చెరువు నీటిలో తేలుతూ కనిపించింది. దీంతో కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. బాలుడి మృతదేహాన్ని బయటకు తీసి అంత్యక్రియలు నిర్వహించారు.



చెరువులో తేలాడుతున్న బాలుడి మృతదేహం

త్రిపురాంతకేశ్వరుడిని దర్శించుకున్న దామచర్ల

త్రిపురాంతకం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : త్రిపురాంతకంలోని త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కుటుంబ సమేతంగా గురువారం పూజల్లో పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. త్రిపురాంతకేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేసిన తరువాత బాలాత్రిపురసుందరీదేవి అమ్మవారిని దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఆలయ ఈవో అనిల్‌కుమార్ స్వాగతం పలుకగా టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సుబ్బారావు, మైపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల మండలాల కన్వీనర్‌లు చిట్యాల వెంగళరెడ్డి, పోట్ల గోవింద్, మేకల వలరాజుయాదవ్, మాబు, పార్టీ నాయకులు చలమయ్య, నాసర్‌రెడ్డి, లక్ష్మణ్, సుబ్బారెడ్డి, మంత్రునాయక్, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దామచర్లకు స్వాగతం పలుకుతున్న ఆలయ అధికారులు

కందులను కలిసిన దామచర్ల

మార్కాపురం రూరల్, నవంబరు6 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిశారు. మార్కాపురంలోని జవహర్‌నగర్ కాలనీలో కందుల నారాయణరెడ్డి ఇంట్లో గురువారం కలిసిన ఇద్దరు ఎమ్మెల్యేలు పలు విషయాలపై చర్చించుకున్నారు. వారితోపాటు ఒంగోలు నగర మేయర్ సుజాత కూడా ఉన్నారు.

బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం

● జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : చీమకుర్తి మండలం బండ్లమూడిలో దాడికి గురైన బాధితులకు ప్రభుత్వం తరుపున న్యాయం జరిగేలా చూస్తామని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ తెలిపారు. ఈ ఘటనలో ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు కావడంతో ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు గురువారం రిలీఫ్‌కింద జేసీ గోపాలకృష్ణ ఆర్థిక సహాయం అందజేశారు. కంట్లం ఏసుదాసుకు రూ.50వేలు, కంట్లం రామయ్యకు రూ. 25వేలు, కంట్లం ఏలీసమ్మకు రూ. 25వేలు, కంట్లం ఏసేపుకు రూ. 25వేల విలువైన చెక్కులను అందజేశారు. బాధితులకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి ఆయన తెలుసుకున్నారు, జేసీ వెంట డీఆర్వో చిన ఓబులేశు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, చీమకుర్తి తహసీల్దార్ బ్రహ్మయ్య ఇతర అధికారులు ఉన్నారు.



బాధితులకు చెక్కులు అందజేస్తున్న జేసీ గోపాలకృష్ణ

నేడు ఒంగోలుకు మందకృష్ణ మాదిగ రాక

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ శుక్రవారం ఒంగోలు విచ్చేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు, ఒంగోలు నగర అధ్యక్షుడు గుంటూరు ప్రభుదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల చీమకుర్తి మండలంలోని బండ్లమూడి గ్రామంలో మాదిగ సామాజిక వర్గంపై రెడ్డి సామాజికవర్గానికి చెందిన కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనలో తీవ్రంగా గాయపడి ఒంగోలులోని జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించనున్నట్లు వారు తెలిపారు.

నేడు పాఠశాలల్లో వందేమాతరం గీతం వేడుకలు

ఒంగోలు విద్య, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలను పాఠశాలల్లో ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలల్లో ఉదయం పది గంటలకు విద్యార్థులతో సామూహిక వందేమాతరం గీతం ఆలాపన చేయించాలి. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ, దేశభక్తిగీతాల పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాలు వచ్చిన విద్యార్థులను పాఠశాల స్థాయిలో సన్మానించాలి. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను మై గవర్నమెంట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి సందేశాన్ని వినేందుకు, వీక్షించేందుకు పాఠశాలల్లో టీవీలు, స్మార్ట్ తరగతి గదులు, ఐఎఫ్‌పీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

మాగుంటను కలిసిన గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్



ఎంపీ మాగుంటను సత్కరిస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో గురువారం అసోసియేషన్ నూతన అధ్యక్షుడు తాతా ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. నూతన కమిటీ సభ్యులకు మాగుంట శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కొల్లిపల్లి సురేష్ పాల్గొన్నారు. అదేవిధంగా ఐటీసీ మాజీ సీఈవో రామ్‌ప్రసాద్, నూతనంగా ఐటీసీ సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన రాహుల్, త్రోవగుంట రిలీఫ్ మేనేజర్ రాజ్ దోరయ్‌లు ఎంపీ మాగుంటను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎమ్మెల్యే బీఎన్‌ను కలిసిన మాగుంట

సంతనూతలపాడు శాసనసభ్యుడు బీఎన్ విజయకుమార్‌ను గురువారం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక మంగమూరు రోడ్డులోని బీఎన్ కార్యాలయంలో వారు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే విజయకుమార్ ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బెల్లం సత్య, కుప్పా రంగసాయి, ఘనశ్యాం, కండే శ్రీనివాసులు ఉన్నారు.

ఇప్పటికీ నీటిలోనే పొలాలు



కొండపి ప్రాంతంలోని పొలాల్లో నిలిచి ఉన్న వర్షపునీరు

కొండపి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావం నుంచి ఇంకా పొలాలు తేరుకోలేదు. వాగులు, వంకలు, కుంటలు, దొరువులు, కాలువలు అన్నీ ఏకమై తుఫాన్ ప్రభావంతో పొలాల్లోకి చేరి ప్రవహించాయి. క్రమంగా తుఫాన్ పోయి ఎండలు వచ్చినా పగటివేళ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకే ఓ మోస్తరు ఎండ ఉంటోంది. పొలాల్లో నీటి తేమ ఆరలేదు. పల్లపు పొలాల్లో నీరు ఇప్పటికీ నిలిచి ఉంది. రాత్రుళ్లు మంచు పడుతుండటంతో భూమిలో తేమ పెరిగి ఆరడం లేదు. ప్రధానంగా నల్లరేగడి నేలల్లో తేమ ఆరాలంటే మరో నాలుగైదు రోజులు పడుతుందని రైతులు అంటున్నారు. ఇప్పుడిప్పుడే ఎర్రనేలలు ఆరిపోతున్నాయని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. పొలాల్లో నీరు నిలిచిన ప్రాంతాల్లో కొంగలు తిరుగుతున్నాయి. నీటిలో పురుగులు, తేమలో, గడ్డిలో పురుగులు కనిపిస్తుండటంతో ఆహారం కోసం కొంగలు గుంపులుగా తిరుగుతన్నాయి. గడచిన నెలరోజులుగా ఎడతెరిపి లేని వర్షాల కారణంగా పొలాల్లో గడ్డి కూడా పెరిగింది. దీంతో పశుపోషకులు పొలాల్లో పశువులు మేపుకుంటున్నారు.

మమ్దాని గెలుపుపై హర్షం



అభినందనలు తెలుపుతున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆర్థిక రాజధాని న్యూయార్క్ నగర మేయర్‌గా సోషలిస్టు భావాలున్న జోహ్రాన్ మమ్దాని గెలుపు అమెరికా గడ్డపై ప్రత్యామ్నాయ గళాన్ని ప్రతిబింబిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కే.మాబు అన్నారు. గురువారం సాయంత్రం సీపీఎం ఆధ్వర్యంలో అభినందన వేడుకలు నిర్వహించారు. జి.రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాబు మాట్లాడుతూ మామ్దాని గెలుపు ప్రపంచంలో అభ్యుదయ, ప్రగతిశీల శక్తులకు నైతిక బలం ఇస్తుందన్నారు. న్యూయర్క్ గడ్డపై ఆయన గెలుపు సామ్రాజ్యవాదులకు గోడ్డలిపెట్టు వంటిదని చెప్పారు. ప్రపంచాన్ని శాసిస్తున్న అమెరికా సామ్రాజ్యవాది ట్రంప్, మరో ప్రపంచ కుబేరుడు ఎలన్‌మస్క్ కలిసి ఎన్ని అడ్డంకులు సృష్టించినా మమ్దాని గెలుపును అడ్డుకోలేకపోయారన్నారు. కార్యక్రమంలో నాయకులు జీవీ.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, పమిడి వెంకట్రావు, కాలం సుబ్బారావు, బి.రఘురాం, వి.బాలకోటయ్య, కె.రమాదేవి, ఉబ్బా ఆదిలక్ష్మి, జి.శ్రీనివాసులు, నెర్సుల వెంకటేశ్వర్లు, టి.మహేష్, సీహెచ్.వినోద్, కేఎఫ్‌బాబు, ఆదిలక్ష్మి, శేషయ్య, సీహెచ్.రాంబాబు, జాలా అంజయ్య పాల్గొన్నారు.

ముగిసిన క్రీడాకారుల శిక్షణ



క్రీడాకారులతో ఉపాధ్యాయులు

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మార్కాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ జట్టుకు నిర్వహించిన శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యయులు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లడుతూ శిఖణ పొందిన ఈ జట్టు కడప జిల్లా పులివెందులలో జరిగే పోటీలలో జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారిని తెలిపారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు దామెదర్‌రెడ్డి, శ్యామలాదేవి, ఓబులేష్, శ్రీనివాసరావును అభినందించారు.

కారు బోల్తా.. ప్రయాణికులకు స్వల్పగాయాలు

ఎర్రగొండపాలెం రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి జామాయిల్ పొలాల్లోకి బోల్తా కొట్టింది. గురువారం తెల్లవారుజామున మండలంలోని మిల్లంపల్లి పంచాయతీ పరిధిలోని వైటీసీ సమీపంలో ఈ ఘటన జరిగింది. స్థానికుల సమాచారం మేరకు హైదరాబాద్ నుంచి మార్కాపురం వైపు వస్తున్న సమయంలో మధ్యలో టోల్‌గేట్ - వైటీసీ సమీపంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో భార్య, భర్త, ఇద్దరు చిన్నారులకు స్వల్పగాయాలు అయ్యాయి. వీరంతా పెద్దారవీడు మండలం బద్విడు చెర్లోపల్లి గ్రామానికి చెందిన వారుగా తెలుస్తున్నది.

వీరభద్రస్వామి గుడి వద్ద వనభోజనం

కంభం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా ఈనెల 8వ తేదీన కంభం చెరువు కట్టపై జరగాల్సిన బలిజ కార్తీక వనభోజన కార్యక్రమాన్ని చిన్నకంభం సమీపంలోని శ్రీవీరభద్రస్వామి గుడి దగ్గరకు మార్చినట్లు శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు పీవీ రమణ, సూరె ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కంభం చెరువు అలుగు వాగు నేటికీ పారుతున్నందున రహదారి సౌకర్యం లేని కారణంగా వీరభద్ర స్వామి గుడికి మార్చినట్లు ఆయన పేర్కొన్నారు.

ఇచ్చిన వాగ్దానాలకు తిలోదకాలు

విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి ● 26న నిరసన ప్రదర్శనలు ● రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందుదు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేవీవీ.ప్రసాద్ ఆరోపించారు. ఒంగోలులోని నాగిరెడ్డిభవన్‌లో గురువారం జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమితి సమావేశానికి జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఎన్నికల ముందు స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ హామీలు ఇచ్చి ఇప్పుడు తిలోకదకాలు ఇచ్చారని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చే కిసాన్ సంవాద్ నిధిని రూ.12వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేవలం 37 కరువు మండలాలను మాత్రమే ప్రకటించిందన్నారు. తుఫాన్‌తో కురిసిన వర్షాలతో కరువు మండలాలు తగ్గుతాయా అని ఆయన ప్రశ్నించారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కన్వీనర్ రంగారావు మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన హామీ మేరకు పంటల మద్దతు ధర చట్టం చేయలేదన్నారు. 2025 విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవడంతో పాటు 10 గంటల పనివిధానం జీవోను రద్దు చేయాలన్నారు. ఈనెల 26న జరిగే నిరసన ప్రదర్శనలను విజయవంతం చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రెట్టింపు ఆదాయం దేశీయ రైతుకు ఎక్కడా రావడం లేదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో బర్లీ పొగాకు కొనుగోలుకు నిధులు కేటాయించినా కొనుగోళ్ళు చేయడం లేదని ఆరోపించారు. వెంటనే పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు సాగర్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలితకుమారి, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వి.బాలకోటయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పెంట్యాల హనుమంతరావు, చెరుకూరి వాసు, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

» **సీఎం చంద్రబాబును కోరిన టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ లక్ష్మి**



సీఎం చంద్రబాబును కలిసి సమస్యలను వివరిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

దర్శి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్‌తో దర్శి నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాలువల పునర్నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబునాయుడుకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దొనకొండను పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు ఇప్పటికే ప్రతిష్టాత్మకమైన రక్షణరంగ సంస్థ, క్యాన్సర్ రీసర్చ్ సెంటర్, సోలార్ పవర్ ప్రాజెక్టు పరిశ్రమల ఏర్పాటుచేయిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, దర్శి నియోజకవర్గంలో నిలిచిన పలు అభివృద్ధి కార్యక్రమాల పునర్నిర్మాణానికి నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన ప్రాజెక్టులైన జాతీయ డ్రైవింగ్ శిక్షణా కేంద్రం, కోల్డ్ స్టోరేజీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భవన నిర్మాణాలు, తదితర ప్రాజెక్టులకు నిధుల విడుదల చేయాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించి భరోసా ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.

ఇంకా ప్రవాహం తగ్గని గుండ్లకమ్మ




కంభం-రావిపాడు మధ్య బ్రిడ్జిపై, కంభం-ఎర్రబాలెం, అర్ధవీడు మండలానికి వెళ్లే వంతెనపై ప్రవహిస్తున్న గుండ్లకమ్మ నది

● **పలు చోట్ల బ్రిడ్జిలపై కొనసాగుతున్న వరద**
● **పొంగుతున్న జంపలేరు వాగు**

కంభం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : గతనెలలో వచ్చిన మొంథా తుఫాన్ ప్రభావం వలన గత 10రోజులుగా కంభం, అర్ధవీడు మండలాలలోని పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల గుండా ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. సాధారణంగా గుండకమ్మ, జంపలేరు వాగులు ప్రవహించినా ఒకటి, రెండు రోజులలో యథావిధిగా రాకపోకలు సాగేవి. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా గుండకమ్మ, జంపలేరు వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో అర్ధవీడు మండలంలోని మాగుటూరు, యాచవరం, కాకర్ల గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిలపై నుంచి జంపలేరు వాగులు ప్రవహించడంతో రోడ్లు, బ్రిడ్జిలు పూర్తిగా కోతకు గురై రాకపోకలకు ఆటంకాలు ఎదురయ్యాయి. అలాగే కంభం-రావిపాడు గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిపై నుంచి గత 10రోజులుగా గుండ్లకమ్మ వాగు ప్రవహిస్తుండడంతో ఆ గ్రామానికి వెళ్లాలన్నా గ్రామస్థులు కంభం రావాల్సి వస్తోంది. దీంతో రావిపాడు గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక కంభం-ఎర్రబాలెం గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిపై నుంచి గుండ్లకమ్మ వాగు ప్రవహిస్తుండడంతో ఆ గ్రామాల ప్రజలు అర్ధవీడు మండలం బోగోలు, మొహిద్దీన్ పురం, నాగులవరం గ్రామాల నుంచి 25కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి కంభం రావాల్సి వస్తుంది. అలాగే కంభం చెరువు పూర్తిగా నిండి నిండుకుండలా ఉన్న చెరువు అందాలను వీక్షించేందుకు వందలాది మంది పర్యాటకులు చెరువు కట్టపై వెళ్లే మార్గానికి అడ్డంగా అలుగు వాగు ప్రవహిస్తుండడంతో కట్టపైకి వెళ్లలేక అలుగును చూసి తృప్తి పడి వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. కార్తీక మాసంలో ప్రధానంగా వనభోజనాలు కంభం చెరువు కట్టపై జరిగేవి. ప్రస్తుతం చెరువు కట్ట వద్ద పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో ఇతర ప్రాంతాల్లో వనభోజన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నారు. భవిష్యత్తులో ప్రయాణాలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల మధ్య బ్రిడ్జిలను ఎత్తు పెంచడం, నూతన బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉధృతంగా గుండ్లకమ్మ చప్టాపై నీటిప్రవాహం

దొనకొండ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని కొచ్చర్లకోట గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ చప్టాపై నీటి ప్రవాహం కొనసాగుతోంది. ప్రధాన రహదారిలోని ఈ చప్టాపై నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంతో పాటు మార్కాపురం, దోర్నాల, కర్నూలు, ఎర్రగొండపాలెం, హైదరాబాద్‌కు రాకపోకలు సాగుతుంటాయి. ప్రస్తుతం గుండ్లకమ్మ చప్టాపై నడుములోతు వరకు నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో రాకపోకలు స్తంభించాయి. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఇటువైపు దొనకొండ మండల పోలీసులు, ఆటువైపు పెద్దారవీడు మండల పోలీసులు నిత్యం పహారా కాస్తున్నారు. నీటి ప్రవాహం తగ్గకపోవటంతో వాహన చోదకులు మరోమార్గంలో బోడపాడు మీదుగా మార్కాపురం వెళుతున్నారు.



కొచ్చర్లకోటలో చప్టా వద్ద పహారా కాస్తున్న సిబ్బంది

మొంథా నష్ట నివారణ చర్యల్లో రైతులు

● **పత్తిని తొలగించి రబీ సాగుకు సన్నద్ధం**
● **మిరపలో సస్య రక్షణ చర్యలు**

పెద్దదోర్నాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ గాయాల నుంచి రైతులు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో పంటలపై నీటి ప్రవాహం తగ్గనే లేదు. ప్రధానంగా మండలంలోని కడపరాజుపల్లె, తిమ్మాపురం, కటకానిపల్లె గ్రామాల్లో పంట పొలాల్లో వరద ఊటనీరు పారుతూనే ఉంది. మిగిలిన గ్రామాల్లో పంట భూముల్లో వాన తాలూకా తేమ శాతం ఆరనే లేదు. ఈక్రమంలో అంతర సేద్యం పనులు ముందుకు సాగడం లేదు. దీంతో పైరులో కలుపుదాడి ఎక్కువై దోమ, కొమ్మతెంచు పురుగు పోటు పంటను నాశనం చేస్తోంది. నివారణకు తెగులు, పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. వరద తాకిడికి నేల పట్టిన మిరప మొక్కలను సరి చేస్తూ, విపరీతంగా పడిన కలుపు మొక్కలను పెరిగి అంతర సేద్యం చేస్తున్నారు. కాగా కాలక్రమేణా వస్తున్న మార్పుల నేపథ్యంలో వ్యవసాయం చేసే ఎద్దుల కొరత వల్ల సమయానికి అరకలు లభించడం లేదు. తద్వారా పైరుల్లో కలుపు ఎక్కువై రైతుకు అధిక ఖర్చులు వస్తున్నాయి. గ్రామంలో వంద మంది రైతులకు ఇరవై జతల ఎద్దులు కూడా కరువవ్వడడంతో అదునులో అంతర సేద్యం చేయలేకపోతున్నారు. దాంతో పైరు ఎదుగుదల తగ్గుతోంది. మరో పక్క కూలీలు కొరత కూడా బాగా ఏర్పడింది. అందరికీ ఒకేసారి పనులు ఏర్పడడంతో సమయానికి పత్తితీతలు చేయలేక పోతున్నారు. రైతులు కూడా పత్తికి గిట్టుబాటు ధరలు లేకపోవడంతో మిరప సస్య రక్షణకే ప్రాధాన్యత ఇస్తున్నారు. క్వింటా ధర రూ.2500 నుంచి రూ.3,500 వరకు కొనుగోలు చేస్తున్నారు. కూలీల ఖర్చులో సగం కూడా రాదని భావించిన రైతులు చెట్లపైనే పత్తిని వదిలేస్తున్నారు. అప్పుడప్పుడూ కురుస్తున్న వానకు చెట్లపైనే మొక్కలు వస్తున్నాయి. దీంతో చాలా మంది రైతులు ఇప్పటికే పత్తిని తొలగించి మిరప నాట్లు వేశారు. ఇంకా వేస్తూనే ఉన్నారు. మరి కొందరు మొక్కజొన్న, మినుము, బొబ్బర్లు తదితర అపరాలు విత్తేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో మబ్బులు పట్టి ఉరుములు, మెరుపులతో వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులు రైతుల గుండెల్లో ఆందోళన మరింత పెరిగింది. కంటిమీద కునుకు పట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకునేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



దోర్నాల ప్రాంతంలో పత్తిని దున్నేస్తున్న ట్రాక్టర్

వాగులోపడి దివ్యాంగురాలి మృతి

కనిగిరి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): దివ్యాంగురాలు ప్రమాదవశాత్తు వాగులోపడి మృతి చెందిన సంఘటన గురువారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చీర్లదిన్నె గ్రామపరిధిలోని అయ్యగారితోట సమీపంలో ఉన్న నేరేళ్ళ వాగులోపడి కోపర్తి ధనమ్మ (34) మృతిచెందారు. రోజులాగానే బుధవారం ఆవులను మేపేందుకు పొలానికి వెళ్ళి మృతురాలు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో బంధువులు ఎంత వెతికినా కనిపించలేదు. ఈక్రమంలో గురువారం ధనమ్మ శవం నేరేళ్ళవాగులో తేలియాడుతుండగా మృతురాలి తల్లి, సోదరులు గుర్తించి పోలీసులుకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీరాం సంఘటనాస్థలికి చేరకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు : సీఎం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి ప్రజలకు సుపరిపాలన అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పేర్కొన్నారు. గురువారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ రాజాబాబు, జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో చిన ఓబులేషుతో పాటు పలుశాఖల అధికా రులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలను సకాలంలో చెల్లించాలి

ఒంగోలు(రూరల్), నవంబరు6(ఆంధ్రజ్యోతి): స్త్రీనిధి రుణాలను సకాలంలో చెల్లించాలని ఏపీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఒంగోలులోని మండల వెలుగు కార్యాలయంలో గురువారం వీఓఏలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణాల నగదు వసూలు చేసిన తరువాత గ్రూపు సభ్యులకు రసీదు ఇవ్వాలని చెప్పారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ఏమైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రుణాలు పొందిన డ్వాక్రా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. కార్యక్రమంలో డీపీఎం విజయమ్మ, ఏపీఎం విజయకుమారి, సీసీలు పాల్గొన్నారు

పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య

ఒంగోలు క్రైం, నవంబరు6(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ చదివిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్థానిక హౌసింగ్‌బోర్డులో బుధవారం రాత్రి జరిగింది. జడా జగదీష్(20) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. జగదీష్ సోదరుడు, తల్లి ఇంటికి వచ్చి తలుపు ఎంత కొట్టినా తీయకపోవడంతో కిటికిలో నుంచి చూశారు. జగదీష్ ఫ్యాన్‌కు వేలాడుతు కనిపిండంతో తలుపులు పెకళించి వెంటనే రిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే జగదీష్‌ను మృతి చెందాడని నిర్ధారించారు. తాలుకా పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.

ఇసుక అక్రమ రవాణాపై నిఘా : డీడీ

● **4 వాహనాలకు రూ.50 వేల జరిమానా**

ఒంగోలు క్రైం, నవంబరు6(ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేసినట్లు మైనింగ్ డీడీ రాజశేఖర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 3,4 తేదీలలో ఇసుక అక్రమంగా తరిలిస్తున్న మూడు ట్రాక్టర్లు, ఒక లారీని సీజ్ చేసినట్లు తెలిపారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10 వేల వంతున, లారీకి రూ.20 వేల జరిమాన విధించామన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని డీడీ హెచ్చరించారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు



విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహిస్తున్న వైద్యుడు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక మంగమూరు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో గురువారం స్మార్ట్ విజన్ ఐ హాస్పటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ అనిల్‌కుమార్ మాట్లాడుతూ చైతన్య విద్యా సంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి అందించిన వైద్యసేవలు, విద్యారంగంలో విద్యార్థులకు ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రిన్సిపాల్ ఎస్‌వీ.శేషయ్య మాట్లడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. అందులో భాగంగానే పాఠశాలలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు విద్యా సంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ బొప్పన ఝాన్సీలక్ష్మీబాయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సమన్వయకర్త జి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ కె.నాగమణి, డీన్ కె.సాయిరాం, ప్రైమరీ ఇన్‌చార్జి జి.నాగప్రసన్న, ప్రీప్రైమరీ ఇన్‌చార్జి మనీషా, డాక్టర్ విష్ణుప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బీర్‌సా ముండా జయంతి



నివాళులర్పిస్తున్న వీసీ మూర్తి, అధ్యాపకులు

ఒంగోలు విద్య, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బీర్‌సా ముండా జయంతి వేడుకలను గురువారం ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్శిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ డీవీఆర్.మూర్తి మాట్లాడుతూ బీర్‌సాముండా ఆదివాసీ హక్కుల కోసం పోరాడటంతో పాటు స్వాతంత్ర్య ఉద్యమంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించారంటూ ఘనంగా నివాళులర్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ హర్షప్రీతమ్ దేవ్‌కుమార్, ప్రిన్సిపాల్ నిర్మలామణి, ప్రొఫెసర్లు రాజమోహన్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రత్నప్రసాద్

నాగులుప్పలపాడు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): నాగులుప్పలపాడులోని జడ్పీ హైస్కూల్‌లో గురువారం జిల్లా బాలల సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో బాలల చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికలపై లైంగికదాడులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని బాలల సంరక్షణశాఖ న్యాయపరిరక్షణ అధికారి బి.రత్నప్రసాద్ కోరారు. హెల్ప్‌లైన్ 1098 ద్వారా అందే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు రవి, రమణయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ రుణ వసూళ్లపై ప్రత్యేక దృష్టి

● **చైర్‌పర్సన్ విజయమ్మ**

సంతనూతలపాడు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడులోని సిండికేట్ రైతు సేవాసహకార సంఘం రుణ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చైర్‌పర్సన్ కూకట్ల విజయమ్మ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం లావాదేవీలపై నిర్వహించిన ఆడిట్ నివేదికను గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆడిట్ నివేదిక మేరకు నూతన భవనం, గోడౌన్ నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలోని పాలకవర్గ తీర్మానాలు, మహాజన తీర్మానంలో ఆమోదం పొందలేదని, ఎటువంటి టెండర్లను ఆహ్వానించలేదని తెలిపారు. 2022 సంవత్సరంలో జూనియర్ అసిస్టెంట్ నియామకం సంఘం సర్వీసు బైలాకు విరుద్ధంగా జరిగిందని, స్వీపర్, సేల్స్ అసిస్టెంట్‌లను నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులర్ చేసినట్లు ఆడిట్‌లో గుర్తించారన్నారు. ఇదే సిండికేట్ రైతు సేవాసహకార సంఘంలో అకౌంటెంట్‌గా పనిచేసిన ఓ ఉద్యోగి 2010లో ఉద్యోగ విరమణ పొందినప్పటికి ఆడిట్ నివేదికలో ఇంకా పనిచేస్తూ ఉన్నట్లు, జీతం కూడా ఇతరపద్దుల నుంచి అందుంటున్నట్లు తేలిందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ ఉద్యోగం సైతం నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగ విమమణ పొందిన వ్యక్తిని తీసుకున్నట్లు గుర్తించారు. సమగ్ర నివేదికను సహకార సంఘం ప్రధాన కార్యాలయానికి అందజేసి విచారణ కోరతామని, డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చైర్‌పర్సన్ వెల్లడించారు.

లారీ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

ముండ్లమూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): వేంపాడు వద్ద గురువారం రోడ్డు పక్కన మార్జిన్‌లో లారీ బోల్తాపడింది. విజయవాడ నుంచి కర్నూలు వైపు వెళ్తున్న లారీ వేంపాడు సమీపంలోకి వచ్చేసరికి డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి.

వందేమాతర గీతాన్ని ఆలపించాలి

రాచర్ల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నేడు (శుక్రవారం) ఉదయం 10గంటలకు మండలంలోని అన్ని పాఠశాలల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించాలని మండల విద్యాశాఖ అధికారి వీ గిరిధర శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 7వ తేదీ వందేమాతర గీతం ఆవిర్భవించిన (పుట్టిన) రోజని, 2025నవంబర్ 7కు వందేమాతరం గీతం పుట్టి 150 సంవత్సరాలు అవుతుందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వందేమాతర గీతం తప్పకుండా ఆలపించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

కారు బోల్తా

తప్పిన ప్రమాదం

ప్రయాణికులకు స్వల్పగాయాలు



ఎర్రగొండపాలెం రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి జామాయిల్ పొలాల్లోకి బోల్తా కొట్టింది. గురువారం తెల్లవారుజామున మండలంలోని మిల్లంపల్లి పంచాయతీ పరిధిలోని వైటీసీ సమీపంలో ఈ ఘటన జరిగింది. స్థానికుల సమాచారం మేరకు హైదరాబాద్ నుంచి మార్కాపురం వైపు వస్తున్న సమయంలో మధ్యలో టోల్‌గేట్ - వైటీసీ సమీపంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో బార్య భర్త, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు. వీరంతా పెద్దారవీడు మండలం బద్విడు చెర్లోపల్లి గ్రామానికి చెందిన వారుగా తెలుస్తుంది.

రాకపోకలు బంద్





కంభం-రావిపాడు మధ్య బ్రిడ్జిపై పారుతున్న గుండ్లకమ్మ వాగు కంభం-ఎర్రబాలెం, అర్ధవీడు మండలానికి వెళ్లే బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న గుండ్లకమ్మ

- **10 రోజులుగా బ్రిడ్జిలపై వరద**
- **ఇంకా ప్రవాహం తగ్గని గుండ్లకమ్మ, జంపలేరు వాగులు**
- **గ్రామాల మధ్య లేని బాహ్య సంబంధాలు**

కంభం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : గతనెలలో వచ్చిన మొంథా తుఫాన్ ప్రభావం వలన గత 10రోజులుగా కంభం, అర్ధవీడు మండలాలలోని పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల గుండా ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. దీంతో ఆ గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వచ్చిన తుఫాన్‌ల వలన గుండకమ్మ, జంపలేరు వాగులు ప్రవహించినా ఒకటి, రెండు రోజులలో యధావిధిగా రాకపోకలు సాగేవి. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా గుండకమ్మ, జంపలేరు వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో అర్ధవీడు మండలంలోని మాగుటూరు, యాచవరం, కాకర్ల గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిలపై నుంచి జంపలేరు వాగులు ప్రవహించడంతో రోడ్లు, బ్రిడ్జిలు పూర్తిగా కోతకు గురై రాకపోకలకు ఆటంకాలు ఎదురయ్యాయి. అలాగే కంభం - రావిపాడు గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిపై నుంచి గత 10రోజులుగా గుండ్లకమ్మ వాగు ప్రవహిస్తుండడంతో ఆ గ్రామానికి వెళ్లాలన్నా గ్రామస్థులు కంభం రావాల్సి వస్తోంది. దీంతో రావిపాడు గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక కంభం - ఎర్రబాలెం గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిపై నుంచి గుండ్లకమ్మ వాగు ప్రవహిస్తుండడంతో ఆ గ్రామాల ప్రజలు అర్ధవీడు మండలంలోన బోగోలు, మొహిద్దీన్ పురం, నాగులవరం గ్రామాల నుంచి 25కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి కంభం రావాల్సి వస్తుంది. దీంతో అత్యవసర పని మీద కంభం రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కంభం చెరువు పూర్తిగా నిండి నిండుకుండలా ఉన్న చెరువు అందాలను వీక్షించేందుకు వందలాది మంది పర్యాటకులు చెరువు కట్టపై వెళ్లే మార్గానికి అడ్డంగా అలుగు వాగు ప్రవహిస్తుండడంతో కట్టపైకి వెళ్లలేక అలుగును చూసి తృప్తి పడి వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. కార్తీక మాసంలో ప్రధానంగా వనభోజనాలు కంభం చెరువు కట్టపై జరిగేవి. ప్రస్తుతం చెరువు కట్ట వద్ద పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో ఇతర ప్రాంతాల్లో వనభోజన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నారు. భవిష్యత్తులో ప్రయాణాలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల మధ్య బ్రిడ్జిలను ఎత్తు పెంచడం, నూతన బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దెబ్బతిన్న రహదారులు

గుంతల్లో ఇరుక్కుపోతున్న వాహనాలు

కంభం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం కందులాపురం పంచాయతీ పరిధిలోని నెహ్రూనగర్ రెండవ వీధిలో రహదారి వర్షాలకు కోతకు గురై భారీ గుంతలు ఏర్పడడంతో ఆ రూట్‌లో వెళ్తున్న వాహనాలు గుంతలలో ఇరుక్కుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారుణంగా దెబ్బతిన్న ఈ రహదారి గుండానే కంభం అర్బన్ కాలనీకి, రైల్వే స్టేషన్‌కు వెళ్లాల్సి రావడంతో పాదచారులు, వాహనదారులు హడలిపోతున్నారు.



కందులాపురం నెహ్రూనగర్ రోడ్డు గుంతలో ఇరుక్కుపోయిన వాహనం

ముఖ్యంగా రాత్రివేళ పాదచారులు, ద్విచక్ర వాహనదారులు నీళ్ల నిలిచిన గుంతలు కనపడక అందులో దిగి అదుపుతప్పి పడిపోయి గాయాలపాలవుతున్నారు. ముఖ్యంగా ఈ రహదారి గుండానే పలు పాఠశాలల వాహనాలు వెళుతుండడంతో వాహనాలు గుంతలో పడితే విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కావున కంభం, కందులాపురం పంచాయితీ అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారికి అడ్డంగా పడిన భారీ గుంతలను పూడ్చివేయాలని రెండు పంచాయితీల ప్రజలు కోరుతున్నారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయ సిబ్బంది

జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌కు దోర్నాల విద్యార్థులు

పెద్ద దోర్నాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని శ్యాం ప్రసన్నతాంజలి తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో హెచ్‌ఎం మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన మార్కాపురం బాయ్స్ స్కూల్‌లో జరిగిన అండర్-17 విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.దావన్య 100 మీటర్ల పరుగు పందెంలో, సిద్ధార్థ హైజంప్ ఎలో, 100మీటర్ల హడిల్స్‌లో దావణ్య, సుశాంత్, స్వాతి ప్రతిభను కనబర్చి ప్రథమ శ్రేణిలో రాణించారు. దీంతో జిల్లా స్థాయికి ఎంపికైన ఆమె తెలిపారు. సింగరాయకొండలో నిర్వహించే పోటీల్లో పాల్గొని అక్కడ కూడా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. విజేతలైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు రామానాయక్‌ను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది నాగమూర్తి, విజయమాణిక్యం, అనసూయదేవి అభినందించారు.

ముగిసిన శిక్షణ శిబిరం



ఎంపికైనవారిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మార్కాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ అసోసియేన్ ఆధ్వరంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ జట్టుకు నిర్వహించిన శికణ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యయులు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లడుతూ శిక్షణ పొందిన ఈ జట్టు కడప జిల్లా పులివెందులలో జరిగే పోటీలలో జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారిని తెలిపారు. శికణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు దామెదర్‌రెడ్డి, శ్యామలాదేవి, ఓబులేష్, శ్రీనివాసరావును అభినందించారు.

స్త్రీనిధి ద్వారా జీవనోపాధి మెరుగు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

పొదిలి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : స్త్రీనిధి ద్వారా గ్రూపు సభ్యుల జీవనోపాధి మెరుగుపడుతుందని స్త్రీనిధి ఏజీఎం ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక వెలుగు డీఆర్‌డీఏ కార్యాలయంలో సంఘ అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్త్రీనిధిలో పారదర్శకత తీసుకురావడానికి గ్రూపుల్లో ఉన్న ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష లోను ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రూపుకు రూ.8లక్షల వరకు రుణం ఇచ్చే అవకాశముందన్నారు. సీఆర్‌పీ ఈశ్వరి మనడబ్బులు, మన లెక్కలు అనే కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం దానం, ఏపీఎం గోపాలకృష్ణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నీసా, కార్యదర్శి అరుణ, సులోచన, సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, దాసు, అకౌంటెడ్ శ్రీదేవి, అసిస్టెంట్‌లు, ఈనారీ పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : స్త్రీ నిధి రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏజీఎం ఉదయ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎస్సీ, బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో వెలుగు సిబ్బంది, వీవోఏలతో గురువారం ఏపీఎం పిచ్చయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. స్త్రీ నిధి ఏజీఎం ఉదయ్‌కుమార్, జీవనోపాధుల విభాగం డీపీఎం దానం హాజరై స్త్రీ నిధి రుణాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏజీఎం మాట్లాడుతూ మార్కాపురం మండలానికి రూ.10కోట్ల రుణాల మంజూరుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

11న స్త్రీశక్తి వరం

గిద్దలూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీకుసుమ హరనాథ మందిర ప్రాంగణంలో ఈనెల 11వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి స్త్రీశక్తి వరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీపరంజ్యోతి సేవా సమితి ప్రతినిధులు మునగనూరి శ్రీదేవి, దిండకుర్తి భవాని, కొప్పరపు లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. స్త్రీలలో నిద్రానమై ఉన్న క్షమ, ఓర్పు, పట్టుదలలను మేల్కొల్పి వారిని విజయవంతమైన స్త్రీలుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కేవలం మహిళలకు మాత్రమే అవకాశం ఉంటుందని, ప్రవేశం ఉచితమని పేర్కొన్నారు.

వీరభద్రస్వామి గుడి వద్ద వనభోజనం

కంభం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం సందర్భంగా ఈనెల 8వ తేదీ శనివారం కంభం చెరువు కట్టపై జరగవలసిన బలిజ కార్తీక వనభోజన కార్యక్రమాన్ని చిన్నకంభం సమీపంలోని శ్రీ వీరభద్ర స్వామి గుడి దగ్గరకు మార్చినట్లు శ్రీ కృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు పీవీ రమణ, సూరె ప్రసాద్ గురువారం ప్రకటనలో తెలిపారు. కంభం చెరువు అలుగు వాగు నేటికీ పారుతున్నందున రహదారి సౌకర్యం లేని కారణంగా చెరువు కట్టకు బదులుగా వీరభద్ర స్వామి గుడికి మార్చామని తెలిపారు. కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల వారు గమనించవలసిందిగా వారు కోరారు.

రామిరెడ్డి భౌతికకాయానికి కందుల నివాళి

మార్కాపురం రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలోని నియోజకవర్గ పోల్ మేనేజిమెంట్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి మామ సానికొమ్ము రామిరెడ్డి భౌతికకాయానికి ఎమ్మెల్యే కందుల గురువారం నివాళులర్పించారు. మండలంలోని పెద్ద యాచరవం గ్రామంలో త స్నీరు వెలుగొండయ్య దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు.



రామిరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కందుల



పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందుల

పలువురు టీడీపీలో చేరిక

కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందుల

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణంలోని గొర్లగడ్డ వీధికి చెందిన ప్రముఖులు పఠాన్ సర్దార్ ఖాన్, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారలో పఠాన్ మస్రాత్‌ఖాన్, పర్రాన్ ఖాన్, రియాన్, ఆఫాన్ తదితరులు పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీం ఖాన్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మొగల్ ఫిదా హుస్సేన్‌బేగ్, టీడీపీ మైనార్టీ పట్టణాధ్యకుడు ఉస్తాద్, మొగల్ జాబిర్ హుస్సేన్ బేగ్ పాల్గొన్నారు.

యోగా గురూజీ మానవత్వం

గిద్దలూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ చలిలో కూడా యాచిస్తూ నడవలేని స్థితిలో ఉన్న ఒక వృద్ధుడిని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురూజీ బీఎస్ నారాయణరెడ్డి ఆశ్రమంలో చేర్పించి మానవత్వం చాటుకున్నాడు. కొండేపి ప్రాంతంలోని ముప్పారం గ్రామానికి చెందిన 80ఏళ్ల వయస్సు గల నన్నూరి సుబ్బారావు కరోనాలో భార్య మృతిచెందారు. దాంతో ఆయన యాచించడం మొదలుపెట్టాడు. గిద్దలూరులో ఇబ్బందికర పరిస్థితిలో ఆయన ఉండగా నారాయణరెడ్డి స్పందించి పిడుగురాళ్లలోని సాయి వృద్ధాశ్రమంలో చేర్పించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొమరోలు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రెడ్డిచర్లలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు కరెంట్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాసులుకోరారు.

60 అడుగుల రోడ్డుపై అక్రమ నిర్మాణం

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురం పట్టణంలో ప్రభుత్వ స్థలాలపై ఆక్రమణలు పెరిగాయి. దీనికి తోడు మార్కాపురం జిల్లా ప్రకటన నేపథ్యంలో ఆక్రమణదారులు మరింత రెచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో మార్కాపురం చెరువు ఒడ్డులోని కొండారెడ్డి కాలనీ సమీపంలో నీటిపారుదల శాఖకు చెందిన 60 అడుగుల రోడ్డుపై ఓ వ్యక్తి అక్రమ నిర్మాణం చేపట్టాడు. మున్సిపల్ కమిషనర్ నారాయణరావు సిబ్బందితో వెళ్లి దానిని అడ్డుకుని తొలగించారు. కానీ ఆ వ్యక్తి హడవుడిగా నిర్మాణం చేపట్టాడు. గోవులదిన్నె నుంచి మార్కాపురం చెరువు ఒడ్డున పట్టణంలోని అలుగు రేడియోస్టేషన్ సమీపంలో ఉన్న చెరువు అలుగు జీబ్ స్టాండ్ వరకు ఈ రోడ్డు విస్తరించి ఉంది. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఆక్రమణల తెర నుంచి ఈ 60 అడుగుల రోడ్డును కాపాడాల్సి ఉంది.



60 అడుగుల రోడ్డుపై కడుతున్న జరుగుతున్న నిర్మాణం

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

పుల్లలచెరువు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో వి.సంజీవరావు అన్నారు. గురువారం పుల్లలచెరువు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వి సంజీవరావు మాట్లాడుతూ పంచాయతీల నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజలకు అవసరమైన పనులు చేపట్టాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని, గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. వైస్ ఎంపీపీ రాములు మాట్లాడుతూ పంచాయతీలకు వచ్చిన నిధులను తెలియజేయాలని కోరగా అందుకు ఎంపీడీవో తరువాత చూద్దాం ముందు సమావేశానికి హాజరు కావాలని చెప్పారు. నలుగురు వైసీపీ ఎంపీటీసీ సభ్యులు బాయ్‌కట్ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు రాధాకృష్ణ మాట్లాడుతూ పుల్లలచెరువు చెరువు కట్టపై దిబ్బలు తొలగించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వాటివల్ల ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమావేశంలో ఎంపీపీ కందుల వెంకటయ్య అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతూన్న ఎంపీడీవో సంజీవరావు

మొంథా నష్ట నివారణ చర్యల్లో రైతులు

- **మిరపలో సస్య రక్షణ చర్యలు**
- **పత్తిని తొలగించి రబీ సాగుకు సన్నద్ధం**

పెద్దదోర్నాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ గాయాల నుంచి మండల రైతులు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో పంటలపై నీటి ప్రవాహం తగ్గనే లేదు.ప్రధానంగా కడపరాజుపల్లె, తిమ్మాపురం, కటకానిపల్లె గ్రామాల్లో పంటపొలాల్లో వరద ఊటనీరు పారుతూనే ఉంది. మిగిలిన గ్రామాల్లో పంట భూముల్లో వాన తాలూకా తేమ శాతం ఆరనే లేదు. ఈక్రమంలో అంతర సేద్యం పనులు ముందుకు సాగడం లేదు. దీంతో పైరులో కలుపుదాడి ఎక్కువై దోమ, కొమ్మతెంచు పురుగు పోటు పంటను నాశనం చేస్తోంది. నివారణకు తెగులు, పురుగుమందులు పిచికారీ చేస్తున్నారు. వరద తాకిడికి నేల పట్టిన మిరప మొక్కలను సరి చేస్తూ, విపరీతంగా పడిన కలుపు మొక్కలను పెరికి అంతర సేద్యం చేస్తున్నారు. కాగా కాలక్రమేణా వస్తున్న మార్పుల నేపథ్యంలో వ్యవసాయం చేసే ఎద్దుల కొరత వల్ల సమయా నికి అరకలు లభించడం లేదు తద్వారా పైరుల్లో కలుపు ఎక్కువై రైతుకు అధిక ఖర్చులు వస్తున్నాయి. గ్రామంలో వంద మంది రైతులకు ఇరవై జతల ఎద్దులు కూడా కరువవ్వడడంతో అధునులో అంతర సేద్యం చేయలేక పోతున్నారు. దాంతో పైరు ఎదుగుదల తగ్గుతోంది. మరో పక్క కూలీలు కొరత కూడా బాగా ఏర్పడింది. అందరికీ ఒకేసారి పనులు ఏర్పడడంతో సమయానికి పత్తి తీతలు చేయలేక పోతున్నారు. రైతులు కూడా పత్తికి గిట్టుబాటు ధరలు లేక పోవడంతో మిరప సస్య రక్షణకే ప్రాధాన్యత ఇస్తున్నారు. క్వింటా ధర రూ.2500 నుంచి రూ.3,500 వరకు కొనుగోలు చేస్తున్నారు. కూలీల ఖర్చులో సగం కూడా రాదని భావించిన రైతులు చెట్ల పైనే పత్తిని వదిలేస్తున్నారు. అప్పుడప్పుడూ కురుస్తున్న వానకు చెట్లపైనే మొక్కలు వస్తున్నాయి. దీంతో చాలా మంది రైతులు ఇప్పటికే పత్తిని తొలగించి మిరప నాట్లు వేశారు. ఇంకా వేస్తూనే ఉన్నారు. మరి కొందరు మొక్కజొన్న, మినుము, బొబ్బర్లు తదితర అపరాలు విత్తేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో మబ్బులు పట్టి ఉరుములు, మెరుపులతో వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులు రైతుల గుండెల్లో ఆందోళన మరింత పెరిగింది. కంటిమీద కునుకు పట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



మిరపలో కలుపు తీస్తున్న వ్యవసాయ కూలీలు



పత్తిని తొలగిస్తున్న రైతు



కూలీల కొరతతో చెట్లపైనే మొలకెత్తుతున్న పత్తి

పరీక్షా కేంద్రాల తనిఖీ

తాళ్లూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటుచేయనున్న కేంద్రాలను డిప్యూటీఈవో చంద్రమౌళేశ్వరరావు గురువారం పరిశీలించారు. మండలంలోని తాళ్లూరు ఉన్నత పాఠశాల, శ్రీసరస్వతీ హైస్కూల్, తూర్పుగంగవరం, బొద్దికూరపాడు జడ్పీహైస్కూల్ పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు వసతులు ఏవిధంగా ఉన్నాయి, విద్యార్థులకు సరిపడ గదులు ఉన్నాయా, లేదా తదితర అంశాలను పరిశీలించారు. ఆయా పాఠశాలల రికార్డులను, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుశాతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవోలు జి.సుబ్బయ్య, ఎల్.సుధాకర్‌రావు, హెచ్‌ఎంలు వైఎస్ఆర్‌కే ప్రసాద్, వి.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

పామూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): పామూరు పట్టణంలో విస్తరించి ఉన్న జాతీయ రహదారులు(హైవే) జంక్షన్‌ల వద్ద జరుగు రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కోరారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ మాకినేని శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సీఐని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసినవారిలో టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్‌బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

పామూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): దర్శిలో ఈనెల 8,9 తేదీల్లో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా ప్రధాకార్యదర్శి ఎం.రమేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో షేక్ అల్లభక్ష్, సయ్యద్ హనీఫ్, బి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దొనకొండ: దర్శిలో ఈనెల 8, 9వ తేదీల్లో దర్శిలో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలంటూ నిర్వహిస్తున్న జీపుజాతా గురువారం దొనకొండ చేరింది. కార్యక్రమంలో ఆసంఘం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కేవీ పిచ్చయ్య, కుందుర్తి చిన్ననర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు: దర్శిలో జరగనున్న సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా కార్యదర్శి కల్పన అన్నారు. గురువారం మండలంలో పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహాసభలకు విరివిగా హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బి.హనుమంతరావు, గాలి యర్రయ్య, రావి వెంకటేశ్వర్లు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

లారీ బోల్తాపడి డ్రైవర్‌కు గాయాలు

ముండ్లమూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపాడు వద్ద గురువారం ఉదయం రోడ్డు పక్కన మార్జిన్‌లోకి లారీ వెళ్లి బోల్తాపడింది. విజయవాడ నుంచి కర్నూలు వైపు వెళ్తున్న లారీ వేంపాడు సమీపంలోకి వచ్చేసరికి డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఈప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి.

శివరాంపురం సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో

తాళ్లూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): శివరాంపురం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో పి.అజిత గురువారం సందర్శించారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సర్వేలను కాలపరిమితిలో పొరపాట్లు జరగకుండా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ షహనాజ్‌బేగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

తాళ్లూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సొసైటీల ద్వారా రైతులు రుణాలు పొంది ఆర్థికంగా వృద్ధి చెందాలని మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి అన్నారు. మన్నేపల్లి సొసైటీలో గురువారం తూర్పుగంగవరం సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. మేనేజర్ మాధవరావు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలను ఎలా అధికమించాలి, తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాగులోపడి దివ్యాంగురాలు మృతి

కనిగిరి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): దివ్యాంగురాలు ప్రమాదవశాత్తు వాగులోపడి మృతి చెందిన సంఘటన గురువారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చీర్లదిన్నె గ్రామపరిధిలోని అయ్యగారితోట సమీపంలో ఉన్న నేరేళ్ళ వాగులోపడి కోపర్తి ధనమ్మ (34) మృతిచెందారు. రోజూలాగానే బుధవారం ఆవులను మేపేందుకు పొలానికి వెళ్ళి మృతురాలు ఇంటికి తిరిగి రాలేదు. బంధువుల వెతికినా కనిపించలేదు. ఈక్రమంలో గురువారం ధనమ్మ శవం నేరేళ్ళవాగులో తేలియాడుతుండగా మృతురాలి తల్లి, సోదరులు గుర్తించి పోలీసులుకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీరాం సంఘటనాస్థలికి చేరకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వర్షాలకు రోడ్లు ఛిద్రం

» వాహన చోదకులు పడరాని పాట్లు

» ఇబ్బందులుపడుతున్న ప్రయాణికులు


అధ్వానంగా చింతలచెరువు - నాగిరెడ్డపల్లి రోడ్డు

కనిగిరి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు ఛిద్రమయ్యాయి. దీంతో రవాణా రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కనిగిరి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్ళే జాతీయ, ఆర్‌అండ్‌బీ రోడ్లలో పెద్దపెద్ద గుంతలు పడ్డాయి. గుంతలలో వర్షపు నీరు నిలబడి రోడ్లు ధ్వంసమయ్యాయి. దీంతో వాహనచోదకులకు ఇబ్బందిగా మారి నానా అవస్థలు పడుతున్నారు.

గత వైసీపీ ప్రభుత్వం రోడ్ల గురించి పట్టించుకోలేదు. కనీసం తట్ట మట్టిపోసిన దాఖలాలు లేవు. దీంతో రోడ్లపై చాలాచోట్ల గుంతలు ఏర్పడి ఇబ్బందిగా మారింది. పట్టణ సమీపంలోని కనిగిరి నుంచి పొదిలి వెళ్ళే 565 జాతీయ రహదారి రోడ్డులో కాశిరెడ్డి కాలనీ, దేవాంగనగర్ వద్ద వర్షాలకు రోడ్డుపై ఉన్న గుంతల లో నీరు నిలిచి రోడ్డంతా కోసుకుపోయింది. కనిగిరి నుంచి కొత్తూరు మీదుగా పామూరు వైపు వెళ్ళే 565జాతీయ రహదారి రోడ్డంతా పాడైంది. కనిగిరి నుంచి తాళ్ళూరు, గుడిపాడు వెళ్ళే రోడ్డు అధ్వానంగా మారింది.- కనిగిరి నుంచి సీఎస్‌పురం డీజీపేట వెళ్ళే 14, 15, 16కి.మీ వద్ద రోడ్డు మార్గం వర్షాలకు తారు లేచిపోయి గుంతలు పడ్డాయి. ఊళ్ళపాలెం - వే ములపాడు (ఓవీ రోడ్డు)లోని చినఇర్లపాడు, ఏబీఆర్ కళాశాల, కస్తూర్భాగాంధీ స్కూల్, శంఖవరం, ఫైర్ స్టేషన్, ఆర్టీసీ డిపో డౌన్ రోడ్డంతా పెద్ద గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అలాగే, మొగళ్ళూరు -వేములపాడు రోడ్డులోని 92కి.మీ వద్ద, నాగిరెడ్డిపల్లి- మారంరెడ్డిపల్లి మార్గంలో 81, 82,


మారంరెడ్డిపల్లి వద్ద రోడ్డు దుస్థితి


మారంరెడ్డిపల్లి వద్ద ఓవీ రోడ్డుపై పడిన గుంతలు

83 కి.మీ వద్ద రోడ్డంతా పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాటి లో నీరు నిలిచి వాహనాల రాకపోకలక, ప్రజలకు, వా హన చోదకులకు ఇబ్బందిగా మారింది. రాత్రి సమయాల్లో రోడ్డుపై పడిన గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

రోడ్ల దుస్థితిపై ఉన్నతాధికారులకు నివేదించాం

జి.సంజీవకుమార్, ఆర్‌అండ్‌బీ డీఈ, కనిగిరి

ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు రోడ్లు అక్కడక్కడా దెబ్బతిన్నాయి. వాటిని పరిశీలించి ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్న డివిజన్ పరిధిలోని వివిధ రోడ్లకు సుమారు రూ.2 కోట్లు అవసరమవుతుందని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. వాటితో మరమ్మత్తులు చేపడతాం.

రోడ్ల అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

» సీఎం చంద్రబాబును కోరిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్‌తో దర్శి నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాలువల పునర్నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబుకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దొనకొండను పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు ఇప్పటికే ప్రతిష్టాత్మకమైన రక్షణరంగ సంస్థ, క్యాన్సర్ రీసర్చ్ సెంటర్, సోలార్ పవర్ ప్రాజెక్టు పరిశ్రమల ఏర్పాటుచేయిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, దర్శి నియోజకవర్గంలో నిలచిన పలు అభివృద్ధి కార్యక్రమాల పునర్నిర్మాణానికి నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన ప్రాజెక్టులైన జాతీయ డ్రైవింగ్ శిక్షణా కేంద్రం, కోల్డ్ స్టోరేజీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భవన నిర్మాణాలు, తదితర ప్రాజెక్టులకు నిధుల విడుదల చేయాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించి భరోసా ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.


సీఎం చంద్రబాబును కలిసి సమస్యలను వివరిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

టీడీపీ పటిష్టతకు కృషిచేయాలి

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 6(ఆంధ్రజ్యోతి): టీడీపీ పటిష్టతకు కృషిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం సీఎస్‌పురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన టీడీపీ మండల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ సీఎస్‌పురం మండలంలో టీడీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలన్నారు. సీఎస్‌పురంలో రూ.3 కోట్లతో సీసీ రోడ్డు నిర్మించినట్టు చెప్పారు. గ్రామంలో అన్ని ప్రధాన రోడ్లును సీసీ రోడ్డుగా, బస్టాండ్ సెంటర్‌ను ఆధునీకరించినట్లు తెలిపారు. మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పార్టీ కట్టుబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం పేదల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందన్నారు. ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.

కార్యక్రమంలో సీఎస్‌పురం, పామూరు టీడీపీ మండల అధ్యక్షులు బొబ్బూరి రాజేష్, బొల్లా నరసింహారావు, బి.వెంగయ్య, సీహెచ్ వెంకటరెడ్డి, ఎం.శ్రీనివాసులు, ఎన్‌సీ మాలకొండయ్య, బోయిళ్ల నారాయణరెడ్డి, సర్పంచ్ శ్రీరాం పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



పామూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి


వెలిగండ్ల: పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

వెలిగండ్ల, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మండలంలోని రాళ్ళపల్లి పంచాయతీలోని పూలికుంట్ల గ్రామానికి చెందిన 22 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టీడీపీలో చేరారు. గురువారం కనిగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సరకాలంలోనే నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రజలకు అవసరమైన పనులు చేశామన్నారు. అందుకు గన్నవరం, గోకులం బ్రిడ్జిలు నిర్మాణాలని తెలిపారు.

టీడీపీలో చేరినవారిలో మర్రి నారయణ, రోశయ్య, పెద్ద రాజు, గురుస్వామి, లంగిరేకుల బాలయ్య, వెంకట లక్ష్మమ్మ, గురవ్వ, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, కొండమ్మ, నాగేంద్ర, వెంకటరమణ, గురుభవాని, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశి రెడ్డి, టీడీపీ నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, తదితరులు ఉన్నారు.

స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలి

» డీఆర్‌డీఏ పీడీ నారాయణ

ముండ్లమూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల బలోపేతానికి వీవోఏలు కృషిచేయాలని డీఆర్‌డీఏ పీడీ టి.నారాయణ అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన వీవోఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో స్త్రీనిధి కింద రూ.46 కోట్లకు అనుమతులు వచ్చాయన్నారు. మండలంలో మొత్తం 1458 పొదుపు గ్రూపులు ఉన్నాయన్నారు. క్రమం తప్పకుండా రుణాలు చెల్లించిన సంఘాలకు అదనంగా వారివారి వృత్తులకు రుణాలు అందిస్తున్నట్టు చెప్పారు. అనంతరం స్త్రీనిధి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఏపీఎం పి.హనుమంతరావు, సీసీ జి.రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.


తాళ్లూరులో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నారాయణ

బాధ్యతగా విధులు నిర్వహించాలి

తాళ్లూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): పొదుపు సంఘాలకు చెందిన రుణాల రికార్డుల నిర్వహణలో వీవోఏలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగిఉండాలని డీఆర్‌డీఏ పీడీ నారాయణ తెలిపారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో వీవోఏలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

వీవోఏలు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. పొదుపు గ్రూపుల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం.సుజాత, డీపీఎం కృష్ణారావు, ఐబీ ఏపీఎం ఆదిశేషు, ఏపీఎం దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ చప్టాపై తగ్గని నీటిప్రవాహం

దొనకొండ, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని కొచ్చర్లకోట గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ చప్టాపై నీటి ప్రవాహం కొనసాగుతోంది. ప్రధాన రహదారిలోని ఈ చప్టాపై నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంతో పాటు మార్కాపురం, దోర్నాల, కర్నూలు, ఎర్రగొండపాలెం, హైదరాబాద్‌కు రాకపోకలు సాగుతుంటాయి. ప్రస్తుతం గుండ్లకమ్మ చప్టాపై నడుములోతు వరకు నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో రాకపోకలు స్తంభించాయి. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఇటువైపు దొనకొండ మండల పోలీసులు, ఆటువైపు పెద్దారవీడు మండల పోలీసులు నిత్యం పహారా కాస్తున్నారు. నీటి ప్రవాహం తగ్గకపోవటంతో వాహన చోదకులు మరోమార్గంలో బోడపాడు మీదుగా మార్కాపురం వెళుతున్నారు.


గుండ్లకమ్మ చప్టా వద్ద పహారాకాస్తున్న ఏఎస్ఐ శ్రీనివాసులు

క్యాన్సర్‌పై ముందస్తు అప్రమత్తత అవసరం


బాలింతలతో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర, డాక్టర్ కవిత

కనిగిరి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ వ్యాధిపై ప్రతిఒక్కరూ ముందస్తు అప్రమత్తతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సతీమణి, ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ముక్కు కవిత అన్నారు. స్థానిక అమరావతి ప్రాంగణంలో జననీ చారిటబుల్ ట్రస్ట్, ఒమేగా హాస్పిటల్ సంయుక్త సహకారంతో గురువారం ఉచిత మెగా క్యాన్సర్ వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ ముక్కు కవిత మాట్లాడుతూ ఎంతో ఖర్చుతో కూడిన క్యాన్సర్ టెస్టులను ప్రత్యేక వాహనం ద్వారా కనిగిరికి వచ్చి ఉచితంగా నిర్వహించటం అభినందనీయమన్నారు. ఎంతో అనుభవం ఉన్న క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ రాజీవ్‌మోహన్, డాక్టర్ సుధశ్రీ లాంటి వైద్యులు పరీక్షలు చేసి మందులు ఇవ్వటం అభినందనీయమన్నారు.

అనంతరం పట్టణంలోని కనిగిరి ప్రభు త్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆసుపత్రిలోని కంగారు మదర్‌కేర్ యూనిట్, ప్రసూతి విభాగాన్ని పరిశీలించిన ఆమె ఆసుపత్రిలో అందుతున్న సేవలను బాలింతలను అడిగి తెలుసుకున్నారు. ప్రవేటు ఆసుపత్రుల కంటే మంచిగా వైద్యం అందటం శుభపరిణామమన్నారు. అలాగే, పట్టణంలోని తీగెలగొందిలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన రైతు బజార్‌ను సందర్శించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు దేవకి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి


నిర్మాణ పనులను ప్రారంభించిన డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి

వెలిగండ్ల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా మరుగుదొడ్లు మంజూరుకాగా, గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతికటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి కలిగి ఉండాలన్నా లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని చెప్పారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.ఆరు లక్షలు మంజూరయినట్టు చెప్పారు.

కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీటీసీ చిలకల కృష్ణారెడ్డి, మోటాటి సుబ్బారెడ్డి, కేసరి రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాహన పత్రాలు సక్రమంగా లేకుంటే చర్యలు


డ్రైవర్‌లతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

పామూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ట్రావేల్స్, స్కూల్ బస్సులు, లారీలు, టిప్పర్లు, వ్యాన్లు లాంటి వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకుంటే కేసులు నమోదుచేసి జరిమానా విధిస్తామని సీఐ ఎం.శ్రీనివాసరావు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలో పలు ప్రవేట్ వాహనాలను తనిఖీ చేశారు.

అర్హులందరికీ న్యాయం చేస్తాం!


మాట్లాడుతున్న ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 6(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేస్తామని ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రేగులచెలుకలో జరిగిన గ్రామ సభలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి 151 దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. వీటిని పూర్తిస్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ హుసేన్, సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి, వీఆర్వోలు షరీఫ్, మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

రంగా ఆశయసాధనకు కృషిచేయాలి

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): పేదల పెన్నిధి, అన్నివర్గాల ప్రజలు ఆరాధించే ప్రజా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం సీఎస్‌పురం పట్టణంలో రంగా కాంస్య విగ్రహ ఏర్పాటుకు ఆయన భూమిపూజచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రంగా ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కాపు నాయకులు, రంగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కాగా మండలంలోని చింతపూడు నాగులవరం గ్రామంలో రూ.20 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన విలేజ్‌హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల వైద్యానికి ప్రజాప్రభుత్వం అధికంగా నిధులు ఖర్చు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ మురళి, శ్రీనివాసవర్మ, ఏపీవో సుబ్బారావు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎంపీ మాగుంటను సన్మానించిన డీసీ చైర్మన్ కంచుమాటి

ముండ్లమూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేములబండ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మోదేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కంచుమాటి శ్రీనివాసరావు గురువారం ఒంగోలులో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసం దర్భంగా వేములబండ - ఈదర వెళ్ళే రహదారి అభివృద్ధికి ప్రధాన మం త్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద నిధులు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండవీటి సుబ్బారావు, చినవెంకటేశ్వరరెడ్డి, కొర్రపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 6(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు పరచాలని సీఐటీయూ నేత రాయల మాలకొండయ్య డిమాండ్ చేశారు. దర్శిలో జరిగి సీఐటీయూ జిల్లా మహాసభల సందర్భంగా గురువారం సీఎస్‌పురంలో కరపత్రాలను ఆవిష్కరించారు.

ఆక్వాపార్కుకు రూ.88.08 కోట్లు




ఎంపీ కృష్ణప్రసాద్

బాపట్ల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిజాంపట్నం మండలంలోని పరిశావారిపాలెంలో రూ.88.08 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఆక్వాపార్కు నిర్మాణానికి కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్ ఆమోదించారని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మత్స్యశాఖ అభివృద్ధికి కోరిన వెంటనే మంత్రి ఈ మేరకు స్పందించారన్నారు. నిజాంపట్నం, ఓడరేవు ప్రాంతాల్లో రూ.750 కోట్లతో రెండు కొత్త ఫిషింగ్‌హార్బర్లు కూడా కేంద్ర ఆమోదం పొందాయన్నారు. రాష్ట్రప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందిన వెంటనే మరిన్ని ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వనున్నట్లు ఎంపీ తెలిపారు.

అమరావతి ఓఆర్ఆర్‌కు తొలిఅడుగు

భూసేకరణకు ఎన్‌హెచ్‌ఏఐ శ్రీకారం

- పల్నాడు జిల్లాలో రెండు మండలాలకు గెజిట్
- తుది దశలో మిగిలిన 3 జిల్లాల గెజిట్ రూపకల్పన
- మొత్తం 23 మండలాలు.. 97 గ్రామాల్లో భూసేకరణ



ఈస్ట్‌కు బదులు లింకురోడ్లు

అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణానికి సంబంధించి తొలిఅడుగు పడింది. ఓఆర్ఆర్ నిర్మాణంలో అత్యంత కీలకమైన భూసేకరణ ప్రక్రియకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో భూసేకరణను పల్నాడు జిల్లా నుంచి మొదలుపెట్టింది. ఓఆర్ఆర్ గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాల్లో 23 మండలాలు, 97 గ్రామాల గుండా వెళ్తుండగా తొలుత పల్నాడు జిల్లాలో భూసేకరణ ప్రక్రియను ప్రారంభించేందుకు వీలుగా గెజిట్ నోటిఫికేషన్(3ఏ) జారీ చేసింది. అమ రావతి, పెదకూరపాడు మండలాల్లోని 9 గ్రామాల మీదగా నిర్మాణం జరిగే ఓఆర్ఆర్ కోసం భూముల వివరాలను సేకరించారు. ఓఆర్ఆర్ పరిధిలోకి వచ్చే భూముల సర్వేనెంబర్లు, భూయజమానుల వివరాలను తెలుపుతూ నోటిఫికేషన్ జారీ చేశారు. అమరావతి ఓఆర్ఆర్ 6 వరుసలతో 190 కి.మీ. నిర్మించనున్నారు.

ఓఆర్ఆర్‌కు అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం విజయవాడ ఈస్ట్ బైపాస్‌కు నో చెప్పింది. రాజధాని అమరావతి, గుంటూరు, విజయవాడ మధ్య రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ బైపాస్‌కు ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్, ఎన్‌హెచ్-16ను అనుసంధానం చేస్తూ రెండు లింకు రోడ్లకు ఆమోదం తెలిపింది. తెనాలి సమీపంలోని నందివెలుగు వద్ద ఓఆర్ఆర్ నుంచి చెన్నై- కోల్‌కతా హైవేలోని వెస్ట్ బైపాస్ విలీన ప్రాంతం కాజ వరకూ 17.5 కి.మీ మేర లింకు రోడ్డును నిర్మించనున్నారు. నారాకోడూరు నుంచి బుడంపాడు వద్ద ఎన్‌హెచ్-16ను అనుసంధానిస్తూ 5.200కి.మీ. మేర మరో లింక్‌రోడ్డు నిర్మించనున్నారు.

రెవెన్యూ గ్రామం	సేకరించే భూమి ఎకరాల్లో
లింగాపురం	97.68
ధరణికోట	468.19
మూసాపురం	26.18
పాటిబండ్ల	185.806
జలాల్‌పురం	132.489
కంభంపాడు	41.48
తాళ్లూరు	69.92
లింగంగుంట్ల	1.3
బలుసుపాడు	150.31

అమరావతి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతికి సంబంధించి ఓఆర్ఆర్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. జిల్లాలవారీగా భూసేకరణకు ఎన్‌హెచ్ఏఐ గెజిట్లు ప్రచురిస్తోంది. తొలుత పల్నాడు జిల్లాలోని రెండు మండలాల పరిధిలోని గ్రామాలకు సంబంధించి గెజిట్ ప్రచురించింది. ఓఆర్ఆర్ ప్రాజెక్టు భూసేకరణ చేయనున్నామని, ఆయా సర్వే (మిగతా 4వ పేజీలో)

దాహార్తి.. దరిచేరకుండా

తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

- పథకాల విస్తరణకు రూ.501.07 కోట్లు టెండర్ పిలిచిన పబ్లిక్ హెల్త్ శాఖ
- జీఎంసీ 10 విలీన గ్రామాలకూ విస్తరణ
- పిడుగురాళ్ల, మాచర్లకు బుగ్గవాగు నుంచి తాగునీరు




మాచర్ల వ్యూ

పట్టణాలకు మహర్దశ పట్టనుంది. గుంటూరు కార్పొరేషన్, పిడుగురాళ్ల, మాచర్ల మునిసిపాల్టీల్లో తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. పుష్కలంగా తాగు నీటిని అందించేందుకు ఉన్న పథకాలను విస్తరించనున్నారు. ఇందుకు అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ నిధి (యూఐడీఎఫ్) నుంచి రూ.501.07 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఈ పనులు చేపట్టేందుకు పబ్లిక్ హెల్త్ శాఖ టెండర్లు పిలిచింది. ఈ ప్రాజెక్టు నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బీ) ద్వారా నిర్వహిస్తు న్నారు. రానున్న 30 ఏళ్ల తాగు నీటి అవసరాలను పరిగణనలోకి తీసుకొని పథకాలను అభివృద్ధి చేస్తారు.

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

గుంటూరు కార్పొరేషన్‌లో తాగు నీటి సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రూ 214.06 కోట్ల వ్యయంతో రక్షిత మంచి నీటి పథకాన్ని విస్తరించనున్నారు. కార్పొరేషన్‌లో విలీనమైన 10 గ్రామాల్లో నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. గ్రామాలను కలుపుతూ ప్రధాన పైపు లైన్ నిర్మిస్తారు. దీని నుంచి డిస్ట్రిబ్యూషన్ లైన్‌లు ఏర్పాటు చేశారు. నీటిని శుద్ధి చేసేందుకు 53 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను నిర్మించనున్నారు. శుద్ధి చేసిన నీటిని పైపులైన్ ద్వారా ఓవర్‌హెడ్ ట్యాంకులకు సరఫరా చేస్తారు. ఇందుకోసం 10 ఓవర్ హెడ్ ట్యాంక్(ఓహెచ్ఎస్ఆర్)లు నిర్మిస్తారు. ఈ ట్యాంకుల నుంచి ఇళ్లకు కొత్తగా నిర్మించనున్న పైపులైన్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తారు.



బుగ్గవాగు నుంచి నీటి విడుదల (పాత చిత్రం)

మాచర్ల మునిసిపాల్టీ..

మాచర్ల మునిసిపాల్టీలో ఉన్న తాగు నీటి పథకాన్ని విస్తరించనున్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా నీటి సరఫరాను పెంచనున్నారు. ప్రస్తుతం మాచర్లలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం నీటి పథకం విస్తరణకు రూ.109.34 కోట్ల నిధులు విడుదల చేసింది. ప్రస్తుతం క్వారీ పిట్‌ను నీటి నిల్వ చెరువుగా వినియోగిస్తున్నారు. ఈ చెరువులో నీటి నిల్వ సరిపోక ప్రజలు తాగునీటి వెతలను (మిగతా 4వ పేజీలో)

దూసుకొచ్చి.. దుర్మరణం...

లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం

బాపట్లలో గుంటూరు యువకులు ఇద్దరు మృతి

సూర్యలంకకు వచ్చి తిరుగు ప్రయాణంలో ప్రమాదం



ఘటనాస్థలం



షేక్‌రిజ్వాన్, యశ్వంత్ (ఫైల్‌ఫొటోలు)

బాపట్ల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వేగం ఇద్దరు యువకులను బలితీసుకుంది. బైక్‌పై దూసుకు వచ్చి బాపట్ల గడియార స్తంభం సెంటర్‌లో ఓ లారీని ఢీ కొట్టటంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఇందుకు సంబం ధించిన వివరాలు.. గుంటూరు కొరిటెపాడుకు చెందిన ఏడుగురు యువకులు మూడు ద్విచక్ర వాహనాలపై సూర్యలంకకు వచ్చారు. బీచ్‌లోకి పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో వారు తిరిగి అవే బైక్‌లపై బాపట్ల వైపు బయ ల్దేరారు. ఈ క్రమంలో బాపట్ల గడియార స్తంభం వద్ద కర్లపాలెం వైపు కర్రలలోడ్‌తో వెళుతున్న లారీని బైక్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఆ బైక్‌పై ఉన్న షేక్.రిజ్వాన్(18), చింతల యశ్వంత్ ఉరఫ్ నాని(21) అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక వస్తున్న స్నేహితులు వీరిని కాపాడేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. నాని గుంటూరులో ఓ వస్త్ర దుకాణంలో పని చేస్తుండగా, రిజ్వాన్ గుంటూరులో ఐటీఐ చదువుతున్నాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతదేహాలను బాటప్ల ఏరియా ఆస్పత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. లారీని అదుపులోకి తీసుకున్నారు. లారీని ఢీకొని యువకులు దుర్మరణం పాలైన సీసీ పుటేజ్ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

గ్రామీణ రోడ్లకు నిధులు

- అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రణాళిక
- రైతులకు సరిపడ అందుబాటులో ఎరువులు
- కొత్తూరులో రోడ్డు శంకుస్థాపనలో మంత్రి రవికుమార్

బల్లికురవ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను మంజూరు చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కొప్పెరపాడు నుంచి జమ్మలమడక వరకు రూ.4.75 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు సంబంధించి కొత్తూరు గ్రామంలో గురువారం జరిగిన భూమిపూజలో మంత్రి పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సహకార సంఘంలో ఎరువుల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్య త ప్రజలదేనని చెప్పారు. దమ్ము చక్రాల ట్రాక్టర్ల కారణంగా రోడ్లు ధ్వంస మవుతున్నాయని, అవి రోడ్లపైకి రాకుండా రైతులే చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులను వరుస క్రమంలో చేపట్టేలా ప్రత్యేక ప్రణాళిక రూపొం దించామన్నారు. రైతులకు సరిపడ ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆ తర్వాత పొలాల్లో పనులు చేస్తున్న కూలీలతో మంత్రి మాట్లాడుతూ ప్రతీ కుటుం బానికి సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రెవెన్యూ డివిజన్‌గా అద్దంకి

అద్దంకిని రెవెన్యూ డివిజన్ చేయడంతో పాటు ప్రకాశం జిల్లాలో విలీనం చేయాలని ప్రభుత్వానికి విన్నవించినట్లు విలేకర్లకు మంత్రి తెలిపారు. ఈ ప్రక్రియ తుది దశకు చేరిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకువెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవినాయక్, డీఈ రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తేళ్ళోలు రమేష్, వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, సొసైటీ చైర్మన్లు మామిళ్లపల్లి ప్రవీణ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు దూళిపాళ్ల హనుమంతురావు, నేతలు మలినేని గోవిందరావు, గొట్టిపాటి శంకర్, దద్దాల అంజయ్య, పోగుల శేఖర్, ముంద్రు దానయ్య, పెంట్రాల ఆంజనేయులు, దొడ్డా వేణు, పందిరి అబ్రహం, స్నేహ కనస్ట్రక్షన్స్ ప్రతినిధులు ఆంజనేయులు, నరేంద్ర తదితరులు ఉన్నారు.



బీటీ రోడ్డు శంకుస్థాపన శిలఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రవికుమార్

అటవీశాఖలో ఏం జరుగుతోంది?

- ఇటీవల ఏసీబీకి చిక్కిన ఎఫ్ఆర్‌వో
- అప్పటి నుంచి సెలవులోనే ఉన్న డీఎఫ్‌వో
- ఆయన పాత్రపైనా ఏసీబీ అనుమానం
- ఏసీబీ ముందు హాజరై వివరాలు అందించిన డీఆర్‌వో
- మౌనంగా అటవీశాఖ ఉన్నతాధికారులు



సూర్యలంక రోడ్డులోని నగరవనం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా అక్టోబరు 30న రేపల్లె రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ రమణారావు పట్టుబడిన సంగతి తెలిసిందే. అది మొదలు జిల్లా అటవీ శాఖలో జరుగుతున్న పరిణామాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. మొత్తం కార్యకలాపాలకు కస్టోడియన్‌గా వ్యవహరించాల్సి ఉన్న డీఎఫ్‌వో(డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్) వారం రోజుల నుంచి అందుబాటులో ఉండకపోవడం ఒక ఎత్తయితే తాజాగా ఆయన మెడికల్ లీవ్‌పై వెళ్లారని సిబ్బంది చెప్పడం గమనార్హం. జిల్లా అటవీశాఖ కార్యాలయానికి వచ్చిన ఏసీబీ అధికారులు.. డీఎఫ్‌వో చాంబర్ తాళం వేసి ఉండడంతో డోర్‌కు నోటీసులు అంటించి వెళ్లారు. మొత్తం వ్యవహారంలో డీఎఫ్‌వో పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉందని నోటీసుల్లో ఏసీబీ పేర్కొనడం అసలు అటవీశాఖలో ఏం జరుగుతుంది అనే ప్రశ్నలను ఉత్పన్నం చేసేలా ఉన్నాయి.

కలెక్టర్‌కు అందుబాటులోకి రాని డీఎఫ్‌వో

డీఎఫ్‌వో అందుబాటులోకి రాకపోవడంతో ఈ నెల 5న (మిగతా 4లో)

నిబంధనల ఉల్లంఘన నిజమే!

మొత్తం వ్యవహారంపై వివరాలు సమర్పించడానికి ఏసీబీ కార్యాలయంలో హాజరైన డీఆర్‌వో నిబంధనల ఉల్లంఘన నిజమేనని ఏసీబీకి చెప్పినట్లు తెలుస్తోంది. నగర వనం సుందరీకరణ పనుల్లో వీఎస్ఎస్(వన సంరక్షణ సమితి) సభ్యులే కీలకంగా వ్యవహరించాల్సి ఉన్నా వారిని నామమాత్రం చేస్తూ కాంట్రాక్టర్ వీర్ల అంకయ్యతో మొత్తం కథ నడిపించి ఎఫ్ఆర్‌వోతో పాటు కీలక అధికారులు కూడా నిధు లు కైంకర్యం చేసినట్లు ఏసీబీ అంచనాకు వచ్చింది.

అటవీశాఖకు నివేదించే అవకాశం

సూర్యలంక రోడ్డులోని నగరవనం సుందరీకరణ పనుల బిల్లులను ఆమోదించడానికి రూ.1,25,000 లంచం తీసుకుంటున్న ఎఫ్ఆర్‌వో రమణారావును ఏసీబీ వలపన్ని పట్టుకుంది. ఈ పనులు చేసిన కాం ట్రాక్టర్ వీర్ల అంకయ్య ఫిర్యాదు మేరకే ఏసీబీ రంగంలోకి దిగింది. మొత్తం తంతుపై ఏసీబీ లోతుగా విచారణ చేపట్టిం ది. కాంట్రాక్ట్‌ను అర్హత లేని వ్యక్తికి కట్టబెట్టడంతోపాటు తిలా పాపం తలాపిడికెడు అన్న చందాన పెద్ద ఎత్తున నిధులను పక్కదారి మళ్లించారని ఏసీబీ అధికారుల విచారణలో తేలిన ట్లు తెలుస్తోంది. ఇదే నివేదికను రాష్ట్రస్థాయిలోని అటవీశాఖ ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో ఏసీబీ అందించనున్నట్లు సమాచారం

సుపరిపాలన అందించాలి

వీడియోకాన్ఫరెన్స్‌లో ఆదేశించిన సీఎం చంద్రబాబు



వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, జేసీ భావన వశిష్ఠ తదితరులు

బాపట్ల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సదస్సుకు బాపట్ల నుంచి కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ బి.ఉమామహేశ్వర్, జేసీ భావనవశిష్ఠ, డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, సీపీవో ఎస్.రాజు, ఆర్డీవో గ్లోరియా తదితరులు హాజరయ్యారు.

ఓటర్ల జాబితాపై దృష్టిసారించాలి

ఓటర్ల ప్రక్షాళన జాబిత (స్పెషల్ ఇంటెన్సివ్ రీవిజన్) రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టిసారించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వివేక్‌యాదవ్ ఆదేశించినట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం వర్చువల్ విధానంలో శిక్షణా కార్యక్రమం జరిగిందన్నారు. 2002 ఓటర్ల జాబితాలతో 2025 జాబితాతో పోల్చి విచారణ చేయాలన్నారు. ఇంటింటా ఓటర్ల సర్వే విచారణ జరపాలన్నారు. 2002 ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు ఆధార్ చూపించాల్సిన అవసరం లేదన్నారు. 1987 నుంచి 2004 వరకు ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను తండ్రి పేరుతో అనుసంధానించాలన్నారు. 2004 తర్వాత ఓటర్లగా నమోదైన వారంతా తల్లి దండ్రులు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు.

రోడ్డెక్కిన మురుగు

కాల్వలు అధ్వానం.. జనం అవస్థలు

చీరాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మురుగు కాల్వల్లో పారాలి.. కానీ చీరాలలో రోడ్లపై ప్రవహిస్తోంది. డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న కాల్వలు.. ఇటీవల కురిసిన వర్షాలతో పట్టణం మురికికూపంగా మారింది. పలు వార్డుల్లో మురుగు నీటితో అపరిశుభ్రత తాండవిస్తోంది. వర్షం నీరు, మురుగు నీరు ఏకమై రోడ్లపై ప్రవహిస్తున్నాయి. మురుగునీటిలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నా అధికారులకు, పాలకులకు పట్టడం లేదు. పట్టణ శివారులోని దండుబాట రోడ్డులో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కౌన్సిల్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల అమలు కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. కొంతమంది అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లయితే వార్డుల్లో పర్యవేక్షణ గాలికి వదిలేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

నిధులున్నా.. ఫలితం శూన్యం

15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.10 కోట్లలో ఇప్పటి వరకు రూ.4.93 కోట్లకు పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. వివిధ దశల్లో మరో రూ.5.07కోట్లు పనులు ఉన్నాయన్నారు. దాదాపుగా 60 శాతం నిధులు డ్రెయిన్లకు కేటాయించినా మురుగు నీటి పారుదలవ్యవస్థ గాడిలో పడకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



మురుగు నీళ్లల్లోనే చిన్నారులు పాఠశాలకు..




దేగరమూడి వాగుపై లో లెవెల్ చప్టా (రోజూ ఉండేది ఇలా) | దేగరమూడి వాగుపై లో లెవెల్ చప్టా (వరదనీరు వస్తే ఇలా)




రాజుగారిపాలెం వాగుపై లో లెవెల్ చప్టా (రోజూ ఉండేది ఇలా) | రాజుగారిపాలెం వాగుపై లో లెవెల్ చప్టా (వరదనీరు వస్తే ఇలా)

వరదొస్తే.. చప్టాలు మునకే..!

దేగరమూడి, రాజుగారిపాలేల వద్ద స్తంభిస్తున్న రాకపోకలు

మార్టూరు నుంచి ఈ రెండు మార్గాల్లో ఆరేడు మండలాలకు ప్రయాణం కట్

పెద్ద వంతెనల నిర్మాణమే ప్రత్యామ్నాయం

మార్టూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మార్టూరు మండలంలో రాజుగారిపాలెం, దేగరమూడి రెండు చిన్న గ్రామాలు. ఆ గ్రామాలు మార్టూరుకు కూతవేటు దూరంలో ఉంటాయి. ఆ రెండు ఊళ్లల్లోని ప్రజలు మార్టూరుకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రాజుగారిపాలెం ప్రారంభంలో ఉన్న వాగుపై లోలెవెల్ చప్టాను ఏళ్ల క్రితం నిర్మించారు. మార్టూరు నుంచి వచ్చే వారు ఈ చప్టాను దాటి ఇంకొల్లు, పర్చూరు, వేటపాలెం మండలాలకు రాకపోకలు చేస్తుంటారు. అదేవిధంగా దేగరమూడి గ్రామ ప్రారంభంలో ఉన్న వాగుపై లోలెవెల్ చప్టాను గతంలోనే నిర్మించారు. మార్టూరు నుంచి వచ్చే వారు ఈ చప్టా మీదుగా యద్దనపూడి, పర్చూరు, కారంచేడు, చీరాల మండలాలకు ఈ రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల మొంథా తుఫాన్ సమయంలో వరదనీటితో ఈ రెండు చప్టాలు పూర్తిగా మునిగిపోయి రాకపోకలను స్తంభింపజేశాయి. దేగరమూడి వాగు నుంచి నీరు సమీపంలోని ఆదర్శ కాలనీని చుట్టుముట్టింది. ఈ రెండు చప్టాలపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని గ్రామస్థులు పలుసార్లు అధికారులను కోరారు. గతంలో ఈ వాగులు పలుసార్లు పొంగడంతోపాటు, మొంథా తుఫాన్ బీభత్సాన్ని చూసిన తర్వాత తప్పనిసరిగా రెండు హైలెవెల్ బ్రిడ్జిలను నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేయాలని ప్రజానీకం కోరుతున్నారు.

దాహార్తి దరిచేరకుండా..

(3వ పేజీ తరువాయి)

ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బుగ్గవాగు నుంచి మాచర్ల చెరువుకు నీటి తరలించేందుకు 27 కిలోమీటర్ల పొడవున పైపులైన్ ఏర్పాటు చేస్తారు. బుగ్గవాగులో ఇన్‌టేక్ వెల్ ఏర్పాటు చేసి మోటార్ల ద్వారా మాచర్లకు తాగు నీటిని తరలిస్తారు. మునిసిపాల్టీలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఓవర్ హెడ్ ట్యాంక్ పనులను చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం ఈ పనులను గాలికి వదిలేసింది. ఈ ట్యాంక్‌తో పాటు పైపులైన్లను కూడా నిర్మించనున్నారు. ఈ పనులకు టెండర్ నిర్వహించారు.

పిడుగురాళ్ల మునిసిపాల్టీలో...

పిడుగురాళ్ల మునిసిపాల్టీలో ఏళ్ల తరబడి నీటి ఇక్కట్లను పౌరులు ఎదుర్కొంటున్నారు. కృష్ణా నది నుంచి పిడుగురాళ్లకు తాగునీటి తరలించేందుకు గతంలో పైపు లైన్ నిర్మించారు. అయితే పైపు లైన్‌పై తరచూ లీకులు ఏర్పడుతూ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. నది నుంచి మోటార్ల ద్వారా నీటిని పంపు చేయడంతో ఈ ఒత్తిడిని పైపు లైన్ తట్టుకోలేక పోవడంతో లీకులు ఏర్పడుతున్నాయి. దీంతో కొత్త పైపు లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. గ్రావిటీపై నీటిని తరలించేందుకు బుగ్గవాగు నుంచి 42 కిలోమీటర్ల పొడవునా పైప్‌లైన్ నిర్మాణం జరగనుంది. వాగులో ఇన్‌టేక్ వెల్ ఏర్పాటు చేస్తారు. అక్కడే ఓహెచ్‌బీఆర్ నిర్మించి దీనికి బుగ్గవాగు నుంచి నీటిని పంపు చేస్తారు. ఓహెచ్‌బీఆర్ నుంచి పైపులైన్ ద్వారా గ్రావిటీపై పిడుగురాళ్లకు నీటిని తరలించే విధంగా పబ్లిక్ హెల్త్‌శాఖ ప్రాజెక్ట్ డిజైన్ చేసింది. 30 ఎంఎల్‌డీ నీటిని తరలించేందుకు 700 ఎంఎం సామర్థ్యం గల పైపులైన్‌ను నిర్మిస్తారు. గత టీడీపీ ప్రభుత్వంలో మునిసిపాల్టీలో మూడు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాన్ని చేపట్టగా.. వైసీపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఈ పనులను కూడా ప్రభుత్వం పట్టాలెక్కిస్తోంది. ట్యాంకులతో పాటు డిస్ట్రిబ్యూషన్ లైన్లు, 14 ఎంఎల్‌డీ నీటి శుద్ధి ప్లాంట్‌కు మరమ్మతులు చేపడుతున్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు రేణుక, అమూల్య

కొమరోలు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో జరిగిన అండర్-14 అథ్లెటిక్స్ పోటీలలో కొమరోలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. షార్ట్‌పుట్ విభాగంలో మండలంలోని రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని టీ రేణుక ప్రథమ స్థానం, డిస్క్ త్రో విభాగంలో మండలంలోని రాజుపాలెం కస్తూర్బా గాంధీకి చెందిన విద్యార్థి అమూల్య ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, రోజ్ సులోచన తెలిపారు. ఈనెల 8, 9వ తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రతిభకనబర్చిన విద్యార్థినులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయిని పరిమళను అభినందించారు. పలువురు గ్రామ పెద్దలు తమ హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కూడా రాణించి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు.

మార్టూరులో శిథిల స్తంభాల తొలగింపు

కొత్తవి ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

మార్టూరు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : పట్టణంలో శిథిలమైన విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. గతంలో చాలా కాలం క్రితం వేసిన విద్యుత్ స్తంభాలలో కొన్ని శిథిలదశకు చేరాయి. దానికి తోడు మొంథా తుఫాన్ సమయంలో కొన్ని చోట్ల గాలులకు చెట్లు పడిపోయిన సందర్భంలో పురాతన స్తంభాలు కూడా దెబ్బతిన్నాయి. దాంతో మార్టూరు సబ్ డివిజన్ విద్యుత్ డీఈఈ సురేంద్రబాబు పట్టణంలో అత్యవసరంగా తొలగించాల్సిన విద్యుత్ స్తంభాలను ఎంపిక చేసి, వాటిని వెంటనే మార్చాలని ఏఈ రామాంజనేయులకు సూచనలు చేశారు. ఈ కారణంతో పడమర పాండురంగస్వామి గుడి వద్ద, పడమర రామాలయం వద్ద, ఎస్‌టీ కాలనీలో, అంబేద్కర్ కాలనీలో, మెయిన్ సెంటరులో పాతవి 10 తొలగించారు. అంతేగాకుండా వెంటనే వాటి స్థానంలో కొత్త స్తంభాలను లైన్‌మన్ గుంటూరు సుబ్బారావు, సిబ్బందితో ఏర్పాటుచేశారు. చిన్నపాటి వర్షానికి, గాలులకు రోడ్డు పక్కన చెట్లు కొమ్మలు విద్యుత్ స్తంభాల తీగలపై పడిపోవడంతో తరచూ విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అందువలన విద్యుత్ అధికారులు ప్రత్యేకంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే చెట్ల కొమ్మలను గుర్తించి వాటిని కూడా తొలగించారు.




కొత్తగా ఏర్పాటుచేస్తున్న విద్యుత్ స్తంభం, నేతాజీ నగరలో చెట్టు కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

ఆటలకు అదిరే ఏర్పాట్లు

నేటి నుంచి 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడోత్సవాలు

ఆర్డీటీ స్టేడియానికి చేరుకున్న 27 జట్లు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాలకు ఆర్డీటీ స్టేడియంలోని వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 27 జట్లు జిల్లాకు చేరుకున్నాయి. ఇందులో 26 జిల్లాల జట్లు, రెవెన్యూ శాఖ రాష్ట్ర కార్యాలయం జట్టు ఉన్నాయి. మొత్తం 31 క్రీడాంశాలలో పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. కళాకారులు, క్రీడాకారులు స్టేడియంలో గురువారం రిహార్సల్స్ చేశారు. క్రీడల నిర్వహణను 16 కమిటీలు పర్యవేక్షిస్తున్నాయి. సుమారు 3వేల మందికి వసతి, భోజనం ఏర్పాటు చేశారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు హాజరవుతారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు భాగస్వాములవుతారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరవుతారు.



మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ ఉద్యోగులు



సిద్ధమైన వేదిక

ఘనంగా నిర్వహిస్తాం : బొప్పరాజు

రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుతో కలిసి జాయింట్ కలెక్టర్ శివనారాయణ స్వామి 27జట్ల క్రీడాకారులకు స్వాగతం పలికారు. రిహార్సల్స్‌ను తిలకించారు. ఈ సందర్భంగా జేసీ, బొప్పరాజు మాట్లాడుతూ, అతిథులతో పాటు 27 జట్ల క్రీడాకారులకు ఆర్డీటీ స్టేడియంలో ఏర్పాట్లు చేశామని తెలిపారు.

అటవీశాఖలో ఏం జరుగుతోంది?

(3వ పేజీ తరువాయి)

డీఆర్‌వో(డిప్యూటీ రేంజ్ ఆఫీసర్) బాలకిషన్‌తో పాటు వీఎస్ఎస్‌లో అటవీ శాఖ తరపున విధులు నిర్వహిస్తున్న మరో ఉద్యోగి కూడా గుంటూరులోని ఏసీబీ కార్యాలయంలో హాజరై వివరాలు సమర్పించారు. ఇవన్నీ ఒక ఎత్తయితే అటవీశాఖలో జరుగుతున్న పరిణామాలపై వివరాలు తెలుసుకోవడానికి బుధవారం డీఎఫ్‌వోతో మాట్లాడడానికి కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదని సమాచారం. లంచం తీసుకుంటూ రేంజ్ అధికారి ఏసీబీకి చిక్కడం, కాంట్రాక్టు కేటాయింపుల్లో జరిగిన అవకతవకలు, ఏసీబీ నోటీసులు లాంటి వివరాల పూర్వాపరా లు తెలుసుకోవడానికి అటవీశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్న అధికారులతో గురువారం సమావేశం కావాలని కలెక్టర్ వినోద్‌కుమార్ నిర్ణయం తీసుకున్నారు. అది కూడా చివరి నిమిషంలో రద్దయినట్లు తెలుస్తోంది. ఇవన్నీ కూడా అటవీశాఖ కీలక అధికారుల బాధ్యతా రాహిత్యాన్ని సూచిస్తున్నాయి. రెండు కోట్ల రూపాయల పనుల కేటాయింపు మొదలుకుని, బిల్లుల చెల్లింపుల వరకు అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన జరిగిందని ప్రత్యక్షంగా కనబడుతున్నా ఇంతవరకు అటవీశాఖ ఉన్నతాధికారులు స్పందించకపోగా, సాక్షాత్తు కలెక్టర్‌కే అధికారులు అందుబాటులో ఉండకపోవడం విస్మయపరిచేదిలా ఉంది.

కార్యాలయంలో ఏ రికార్డులు లేవా...

నగరవనం సుందరీకరణ పనుల వివరాలు మొదలుకుని వీఎస్ఎస్(వన సంరక్షణ సమితి) సభ్యుల జాబితా వరకు ఏవీ కూడా అందుబాటులో లేవనే సమాధానం అటవీశాఖ జిల్లా కార్యాలయం సిబ్బంది వ్యక్తం చేయడం విస్తుగొలిపేలా ఉంది. ఏసీబీ ఉదంతం జరిగినప్పటి నుంచి డీఎఫ్‌వో పత్తా లేకపోవడం ఒక ఎత్తయితే, వివరాలు అందించే విషయంలో కార్యాలయ సిబ్బంది కూడా పిల్లి మొగ్గలు వేస్తుండడం మరిన్ని అనుమానాలను రేకెత్తించేలా ఉన్నాయి.

జరిగిన ఉదంతంతో పాటు మొత్తం పనుల తాలూకా వివరాలు తెలుసుకోవాలన్న కలెక్టర్ నిర్ణయానికి.. అటవీశాఖ కార్యాలయ సిబ్బంది సరైన రీతిలో స్పందించకపోవడం చూస్తుంటే.. అసలు రికార్డులు నిర్వహణ చేశారా లేదా అనే సందేహం కూడా సదరు కార్యాలయ పనితీరుపై వస్తోంది.

నిండా ముంచిన నల్లబర్లీ

రైతులను వెంటాడుతున్న ఆర్థిక ఇబ్బందులు

అయిన కాడికి అమ్ముకుంటున్న రైతులు

చేతిలో చిల్లిగవ్వ లేక నైరాశ్యంలో కర్షకులు

పర్చూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేని రైతులు నల్లబర్లీ పొగాకును అయిన కాడికి తెగనమ్ముకుంటున్నారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినా చాలా మంది రైతులకు అవకాశం లభించలేదు. ఐదు ఎకరాలు లోపు సాగుచేసుకున్న రైతుల వద్ద నుంచి 20 చెక్కులకు మాత్రమే అవకాశం కల్పించి కొనుగోలు చేసింది. చాలా మంది రైతుల పేర్లు నమోదు చేసుకున్నా, అమ్ముకునేందుకు అవకాశం లభించలేదు. దీనికి తోడు అమ్ముకున్న రైతుల్లో అధిక భాగం నగదు జమకాలేదు. దీంతో ఏమిచేయాలో పాలుపోని స్థితిలో పొగాకు రైతుల పరిస్థితి నెలకొంది. కొద్దిరోజుల క్రితం మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను మూసివేశారు. ఈ కేంద్రాలను మళ్లీ ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. తమ పేరు వస్తుందో రాదో అన్న భయంతో తెచ్చిన అప్పుపై వడ్డీ భారం పెరిగిపోవడం, రుణదాతల వద్ద పరపతి కోల్పోతున్నామన్న ఆవేదనతో ధర వచ్చిన కాడికి రైతులు అమ్ముకుంటున్నారు. దీన్ని అవకాశంగా మలచుకుంటున్న దళారులు, వ్యాపారులు ధర మరింత తగ్గించి కొనుగోలు చేసుకుంటున్నారు. నాణ్యమైన పొగాకు సైతం క్వింటా రూ.6వేలకు అమ్ముకోవాల్సి వస్తోందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఇదే నాణ్యమైన నల్లబర్లీ పొగాకు క్వింటా రూ.18వేలకు అమ్ముకున్నామని, ప్రస్తుతం అందులో మూడోవంతు ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మళ్లీ పంటలు సాగుచేసే సమయం రావడం, చేతిలో చిల్లిగవ్వ లేకపోవడం, అప్పులు పుట్టే పరిస్థితి లేకపోవడంతో ఆర్థిక పరిస్థితులను అధిగమించేందుకు ఏదో ఒక ధరకు అమ్ముకోక తప్పడం లేదని రైతులు వాపోతున్నారు.



పర్చూరులో అమ్మకానికి సిద్ధం చేసుకుంటున్న నల్లబర్లీ పొగాకు

గుండ్లకమ్మ నది వరదలోనే మంచినీటి పథకాల ఊటబావులు

రెండు గ్రామాల ప్రజలకు ఇక్కట్లు

అద్దంకి, నవంబరు6 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ ప్రభావంతో గుండ్లకమ్మ నదికి వచ్చిన వరద నీటిప్రవాహం కొనసాగుతూనే ఉండడంతో తిమ్మాయపాలెం, రామాయపాలేల మంచినీటి పథకాల ఊటబావులు ఇంకా బయటపడలేదు. దీంతో వారం రోజులుగా రెండు గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. తిమ్మాయపాలేనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నీటి సరఫరా పునరుద్ధరించగా, రామాయపాలెం మంచినీటి పథకం మాత్రం ఇంకా వినియోగంలోకి రాలేదు. వరదకు పైప్ లైన్లు, మోటార్లు దెబ్బతినడంతో పునరుద్ధరణకు సుమారు రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అంచనా వేశారు. తిమ్మాయపాలెం మంచినీటి పథకానికి కూడా ఊటబావుల నుంచి నీటి సరఫరా చేయాలంటే అదేస్థాయిలో మరమ్మతులు చేయాల్సి ఉంది. ఆయా గ్రామ పంచాయతీల వద్ద నిధులు అంతంత మాత్రంగానే ఉండడంతో ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులు మంజూరైతేనే మంచినీటి పథకాలకు మరమ్మతులు చేసే అవకాశం ఉంది. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేసి మంచినీటి పథకాలు వినియోగంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. బొమ్మనంపాడు, చెరువుకొమ్ముపాలెం, జార్లపాలెం గ్రామాలకు మంచినీటి సరఫరా చేసే పథకం ఊటబావి కూడా గుండ్లకమ్మ నదిలో ఉండటంతో అక్కడకు విద్యుత్ సరఫరా జరిగే ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైంది. వారం రోజుల తరువాత గురువారం ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు పూర్తి చేసి నీటి విడుదల చేశారు.



గుండ్లకమ్మ నదిలోని రామాయపాలెం మంచినీటి పథకం ఊటబావి(ఫైల్)

అవీఇవీ

నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి అవసరం

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన పెంచాలి

చీరాల డీఎస్పీ మొహమ్మద్ మొయిన్



ఇంకొల్లు స్టేషన్‌లో డీఎస్పీ మొయిన్

ఇంకొల్లు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నేరాల నియంత్రణకు ప్రతి సిబ్బంది నిరంతరం కృషి చేయాలని చీరాల డీఎస్పీ మొహమ్మద్ మొయిన్ సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఇంకొల్లు పోలీసుస్టేషన్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. కేసులకు సంబంధించిన పూర్తి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న కేసుల వివరాలను తెలుసుకుని సూచనలు, సలహాలిచ్చారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే వారిపై నిఘా ఉంచి బైండోవర్ కేసు నమోదు చేయించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించి అనుచిత వ్యక్తులపై నిఘా పెంచాలన్నారు. ఇంకొల్లు సీఐ వై.వి రమణయ్య, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

అమరావతి ఓఆర్‌ఆర్‌కు.. తొలిఅడుగు


(3వ పేజీ తరువాయి)

నంబర్లలో భూమి అవసరమవుతుందని తెలిపేలా గెజిట్ నోటిఫికేషన్(3ఏ)లో పేర్కొంది. ఒకటి, రెండు రోజుల్లో గెజిట్‌ను రూపంలో పత్రికల్లో ప్రకటించనున్నారు. కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దారు కార్యాలయాల్లోనూ ప్రజలకు కాపీలను అందుబాటులోకి తేనున్నారు. అభ్యంతరాలు ఉంటే 21 రోజుల్లో భూసేకరణ అధికారికి తెలియజేస్తే.. పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలో రెండు మండలాల్లో 17.230 కి.మీ పొడవున భూమిని సేకరించనున్నారు. ఆయా గ్రామాల్లో ఓఆర్‌ఆర్ పరిధిలోకి వచ్చే భూముల సర్వేనెంబర్లు, భూ యజమానుల వివరాలను తెలుపుతూ నోటిఫికేషన్ జారీచేశారు. మరో రెండు రోజుల్లో అధికారికంగా పత్రికా ప్రకటన ఇవ్వనున్నారు. ఓఆర్‌ఆర్ నిర్మాణంలో గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలు అత్యంత కీలకంగా ఉన్నాయి. ఈ జిల్లాల్లో ఎక్కువ మండలాల గుండా ఓఆర్‌ఆర్ వెళుతోంది. ఎక్కువ గ్రామాల నుంచి భూసేకరణ చేయాల్సి ఉంది. పల్నాడు, ఏలూరు జిల్లాల్లో ఒకటి, రెండు జిల్లాల నుంచే ఓఆర్‌ఆర్ వెళుతుండడంతో గెజిట్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయింది. కాగా పల్నాడు జిల్లాలో రెండు మండలాల్లో 990 ఎల్‌పీ నెంబర్లు.. రైతులు వివరాలను గెజిట్‌లో పేర్కొన్నారు. అమరావతి మండలంలోని లింగాపురం, ధరణికోట రెవెన్యూ పరిధిలో దిడుగు, నెమలికల్లు గ్రామాల నుంచి 565.87 ఎకరాలు భూమిని సేకరించనున్నారు. ఇందులో 420.14 ఎకరాలు పట్టా, 0.93 ఎకరాలు ప్రభుత్వ, 144.8 ఎకరాలు అసైన్డ్ భూములు ఉన్నాయి. పెదకూరపాడు మండలంలోని ముస్సాపురం, పాటిబండ్ల, జలాల్‌పురం, కంభంపాడు, తాళ్లూరు, లింగంగుంట్ల, బలుసుపాడు గ్రామాల పరిధిలోని 607.485 ఎకరాలను సేకరించే జాబితాలో చూపించారు. ఇక్కడ 538.1 ఎకరాలు పట్టా, 50.447 ఎకరాలు ప్రభుత్వ, 1.57 ఎకరాలు అసైన్డ్, 17.363 ఎకరాలు ఈనాం భూములు ఉన్నాయి.

కీలకంగా గుంటూరు..

ఓఆర్‌ఆర్‌కు సంబంధించి గుంటూరు జిల్లా అత్యంత కీలకంగా ఉంది. ఈ జిల్లాలో 11 మండలాల్లో భూమిని సేకరించాల్సి ఉంది. ఈ 11 మండలాల్లోని 40 గ్రామాల్లో 67.650 కి.మీ. భూమిని సేకరించాల్సి ఉంది. దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. అది కూడా తుదిదశకు వస్తోంది. మరో వారం పది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, ఆ వెంటనే గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల అవుతుందని అధికారులు చెబుతున్నారు. కాగా దీనికి సంబంధించిన గెజిట్‌ను అధికారులు గతంలోనే సిద్ధం చేశారు. అందులో కొన్ని తప్పులు దొర్లడంతో వెనక్కి వచ్చింది. దీన్ని కూడా అధికారులు సిద్ధం చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో 5 మండలాల్లోని 22 గ్రామాల్లో 35.140 కి.మీ. మేర భూసేకరణ చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ కూడా వేగంగా కొనసాగుతోంది. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి 4 మండలాల్లో 18 గ్రామాల్లో 51.120 కి.మీ మేర భూమిని సేకరించాల్సి ఉంది. ఈ ఐదు జిల్లాల్లో భూసేకరణకు సంబంధించిన గెజిట్ ప్రకటన ఎట్టి పరిస్థితుల్లో నెలాఖరులోగా విడుదల చేస్తామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెబుతున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గజ్జలకొండ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

మార్కాపురం రూరల్, నవంబరు6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గజ్జలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్యాం సుధాకర్ గురువారం తెలిపారు. రెజ్లింగ్‌లో అండర్-19 క్యాటగిరీ గణేశ్వరి, బాలికల రగ్బీ అండర్-17 క్యాటగిరీలో త్రివేణి, శైలజ, నవ్య, అండర్ 17 బాలుర విభాగంలో జె వసంత్, మహేష్, అమర్నాథ్‌రెడ్డి, సాయి గణేష్‌రెడ్డి సెలక్ట్ అయినట్లు తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజారపు అచ్చయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

213 వాహనాలకు రూ.1.56 లక్షలు జరిమానా

ఒంగోలు క్రైం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పోలీసులు అధికారులు, సిబ్బంది మూడు రోజులుగా స్కూలు బస్సులు, ప్రైవేటు ట్రావెల్స్, లారీలు, భారీవాహనాలను ఎస్పీ హర్షవర్ధనరాజు ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నారు. 2,044 వాహనాలను తనిఖీ చేసి 213 వాహనాలకు సరైన పత్రాలు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్నట్లు గుర్తించారు. అందుకు సంబంధించి రూ.1,56,250 జరిమానా విధించారు. గురువారం జిల్లాలో 33 బృందాలు తనిఖీలలో పాల్గొన్నాయి.

అవీ..ఇవీ..

రేపు చెరుకూరుకు కంచి కామకోటి పీఠ జగద్గురువు

చెరుకూరు(పర్చూరు), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండలం చెరుకూరు గ్రామంలో వెలసిన గంగాపార్వతి సమేత కోటేశ్వర స్వామి వారి ఆలయానికి కంచి కామకోటి పీఠ జగద్గురువు శంకర విజయేంద్ర సరస్వతి హాజరుకానున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 300 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఆలయానికి పుచ్చా వారి వంశస్థులతో స్వామివారు సేవలు అందుకుంటున్నట్లు తెలిపారు.

రైతుసేవా కేంద్రానికి ఫ్రీజ్ బహూకరణ



రైతుసేవా కేంద్రానికి ఫ్రిజ్ బహూకరిస్తున్న శ్రీనివాసరావు

పంగులూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండమూరు రైతుసేవా కేంద్రానికి గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ బొగ్గవరపు శ్రీనివాసరావు రూ.17వేల విలువైన ఫ్రిజ్ బహూకరించారు. నూతన ఫ్రిజ్‌ను గురువారం ముప్పవరం పశువైద్యాధికారి డాక్టర్ రాంబాబుకు అందజేశారు. పశు వైద్యంలో వ్యాక్సిన్‌తో పాటు ఇతర మందులు నిలువ చేసి వైద్యానికి వినియోగించేందుకు ఉపకరించే ఫ్రిజ్ సమకూర్చిన ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాస రావుకు డాక్టర్ రాంబాబు, పశువైద్య సహాయకులు మట్టకొయ్య ఏలియా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

డ్రైయినేజీల పారుదలకు ఏర్పాట్లు

- సుమారు రూ.30 లక్షలతో అంచనాలు
- ప్రణాళికను పరిశీలించిన మహేంద్రనాథ్



డ్రైయినేజీ ఏర్పాటు మ్యాపును పరిశీలిస్తున్న మహేంద్రనాథ్

వేటపాలెం(చీరాల), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలో డ్రైయినేజీ పారుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మహేంద్రనాద్ పేర్కొన్నారు. కొద్ది రోజులుగా వేటపాలెం మండలంలోని డ్రైయినేజీ వ్యవస్థపై పాలకులు దృష్టి సారించారు. అందుకు సంబంధించి రూ.30 లక్షలతో అధికారులు అంచనాలను సిద్ధం చేశారు. ఈ క్రమంలో పారుదలకు సంబంధించి సిద్ధం చేసిన ప్రణాళికపై వేటపాలెం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహేంద్రనాథ్ చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు, కార్యదర్శి సురేంద్ర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటనష్టం వివరాలు నమోదు

పర్చూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : తుపాను ప్రభావంతో పంటలు నీటమునిగి నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వానిక నివేదిస్తున్నట్లు ఏవో కే.భాస్కర్‌రావు గురువారం తెలిపారు. దీనికి సంబంధించి క్షేత్ర స్థాయిలో వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో వివరాలు సేకరించి నమోదు ప్రక్రియను చేపట్టారన్నారు.. నష్టపోయిన పంటల జాబితాను తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఏవో వివరించారు. మండలంలో 2115.23 హెక్టార్లలో వరిపైరును సాగుచేయగా అందులో 870.16 వరద ముంపునకు గురైందన్నారు. పత్తి 32.7 హెక్టార్లలో సాగుచేయగా అందులో 28.09 వరద ముంపునకు గురైందన్నారు. అలాగే 6.7 హెక్టార్లలో జ్యూటును సాగుచేయగా అందులో 3.02 హెక్టార్లలో పంట దెబ్బతిందన్నారు. సాగుచేసిన ప్రతి పంట వివరాలు సేకరించి నమోదు చేస్తామన్నారు.

దాల్వా వరి సాగుకు అనుకూలం

చినగంజాం, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : రబీలో దాల్వా వరి సాగుకు అనుకూలంగా ఉన్నట్లు బాపట్ల వ్యవసాయ పరిశోధన కేంద్రం వరి పంట ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణవేణి రైతులకు సూచించారు. మొంథా తుపాన్ కారణంగా 15 రోజుల నుంచి 45 రోజుల వరి పంట వరద నీటిలో మునిగి ఉండడంతో పంట దెబ్బతిందన్నారు. దీని వలన రైతులు తక్కువ కాలం పంటలు వేసుకోవాలని తెలిపారు. రబీ సీజన్‌లతో ఎన్‌ఎల్‌ఆర్ 3354, ఎన్‌ఎల్‌ఆర్ 3238, ఎన్‌ఎల్‌ఆర్ 40054, 4001, 34449, బి.పి.టీ 2411, ఎమ్‌టీయూ 1010, 1282, 1156 వంటి రకాలు అనుకూలమైనవన్నారు. ఈ రకాలన్నీ 120 రోజుల నుండి 130 రోజుల పంట కాలాన్ని కలిగి ఉంటాయని కృష్ణవేణి తెలిపారు.

రసాయన రహిత ఆహార ఉత్పత్తులే లక్ష్యం



గోవాడలో బీజామృతం ద్వారా విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ ఎప్రాయం, ఏవో వెంకటకృష్ణ

అద్దంకి, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): రసాయన రహిత ఆహార ఉత్పత్తులే పొలంబడి లక్ష్యం అని అద్దంకి ఏడీఏ ఎప్రాయం అన్నారు. మండలంలోని గోవాడలో గురువారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో బీజామృతం ద్వారా విత్తనశుద్ధి చేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎప్రాయం మాట్లాడుతూ ప్రతి రైతు కొంత పొలం సేంద్రియ పద్ధతులలో వ్యవసాయం చేయాలన్నారు. ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ, గ్రామ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి, ఆదర్శ రైతు నరిశెట్టి రమేష్‌బాబు, పుట్టా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అద్దంకి, నవంబరు6 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్ ఏర్పాటు నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని బంగ్లా రోడ్డు, పోలీస్‌స్టేషన్ రోడ్డు, అత్తులూరి వారివీధి, బంగ్లా రోడ్డు నుండి పోతురాజు గండి వరకు నామ్ రోడ్డుకు ఇరువైపులా, సంజీవనగర్, భాగ్యనగర్, కురిచేటి వారి రైస్ మిల్ తదితర ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ దామోదరం తెలిపారు.

20వ వార్షిక కార్తీక మాస అన్నదానం



పోలేరమ్మ దేవాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నదానం

అద్దంకి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పోలేరమ్మ దేవాలయం వద్ద గురువారం 20 వార్షిక కార్తీక మాస అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పోలేరమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

రోడ్లపైనే తోపుడు బండ్ల వ్యాపారాలు

- ఆ పక్కనే ఆటోల నిలుపుదల
- అద్దంకిలో ట్రాఫిక్ ఇక్కట్లు.. తరచూ ప్రమాదాలు

అద్దంకి, నవంబరు6 (ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జఠిలం అవుతోంది. పట్టణంలో నుంచే నామ్ రోడ్డు ఉండడంతో భారీ వాహనాలు సైతం ఈ దారిలోనే ప్రయాణిస్తున్నాయి. నామ్ రోడ్డు నిర్మాణ సమయంలో విస్తరించకుండా, సర్వీస్ రోడ్లు లేకుండా నిర్మాణం పూర్తి చేశారు. ఇది చాలదన్నట్లు అద్దంకి పట్టణంలో తోపుడు బండ్లపై వ్యాపారాలు ఎక్కువ. దీంతో తోపుడు బండ్లను పట్టణంలోని అంబేడ్కర్ బొమ్మకూడలి నుంచి ఎస్‌బీఐ(ఏడీబీ) వరకు రెండు వైపులా, పోతురాజు గండి, భవానిసెంటర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. దీంతో అసలే ఇరుకుగా ఉన్న నామ్ రోడ్డు మరింత ఇరుకుగా మారింది. అదే సమయంలో మేదరమెట్లతో పాటు పలు గ్రామాలకు వెళ్లే ఆటోలు సైతం సైతం తోపుడు బండ్ల చెంతనే నిలుపుతున్నారు. దీంతో నామ్ రోడ్డులో ఒక్కొక్క వాహనం మాత్రమే వెళ్లాల్సి వస్తోంది. ఇక పాదచారులు, మోటార్‌సైకిలిస్టులు సైతం నామ్ రోడ్డు మధ్యలో నుంచే వెళ్లాల్సి వస్తోంది. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి.



చిరువ్యాపారులు ఏర్పాటు చేసుకున్న తోపుడుబండ్లు

పలు సందర్భాలలో పాదచారులు, మోటార్ సైకిలిస్టులు ప్రమాదాలకు గురై మృతి చెందడంతో పాటు క్షతగాత్రులుగా మారారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు మరింత రద్దీ ఉన్నా తోపుడు బండ్ల వ్యాపారులు మాత్రం మరింత రోడ్డు మీదనే తోపుడు బండ్లు ఏర్పాటు చేసి దర్జాగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇక భవానిసెంటర్‌లో ప్రమాదకర మలుపు ఉన్నప్పటికీ, రోడ్డు మార్జిన్‌ను పలువురు వ్యాపారులు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. ఇక చికెన్ సెంటర్‌లు, చేపల దుకాణాల వ్యాపారుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. రోడ్డు మార్జిన్‌లు సైతం ఆ క్రమించి వ్యాపారాలు చేస్తున్నారంటున్నారు. దీంతో ద్విచ క్ర వాహనచోదకులు రోడ్డు పైనే పార్కింగ్ చేస్తున్నారు. అద్దంకిలో మరో ప్రధాన కూడలి భవాని సెంటర్‌లో తరచూ ట్రాఫిక్ నిలిచి పోతోంది. తోపుడు బండ్ల వ్యాపారులకు నామ్ రోడ్డు వెంబడి కాకుండా ప్రత్యేక స్థలాలు కేటాయిస్తే రోడ్డు విశాలంగా మారి ట్రాఫిక్ సమస్యకు కొంత మేర పరిష్కారం లభిస్తుందని పలువురు వాహనచోదకులు అభి ప్రాయపడుతున్నారు. ఆర్‌అండ్‌బీ బంగ్లా రోడ్డు విశాలంగా ఉండటం, పట్టణం నడిబొడ్డున ఉన్న నేపథ్యంలో డివైడర్‌కు రెండు వైపులా తోపుడు బండ్లు ఏర్పాటు చేస్తే అటు తోపుడు బండ్ల వ్యాపారులకు, ఇటు ప్రజలకు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, పోలీసులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి నామ్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూడాలని వాహనచోదకులు అభిప్రాయపడుతున్నారు.



నామ్ రోడ్డు మార్జిన్ లో తోపుడు బండ్లు ఉండటంతో రోడ్డు పై నిలిపిన ఆటోలు, లారీలు

కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తే సహించేది లేదు

ఆయకట్టు పరిధిలోని రైతుల హెచ్చరిక



స్వర్ణలో సమావేశంలో మాట్లాడుతున్న చిన నారాయణ

స్వర్ణ(పర్చూరు), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా, అప్పాపురం వద్ద కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మిస్తే సహించేది లేదని, దిగువన ఉన్న కారంచేడు భూములకు సాగు నీటితోపాటు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు నెలకొంటాయని కారంచేడు మండల రైతులు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన ఓ పారిశ్రామికవేత్త పీ4 ముసుగులో కొమ్మమూరు కాలువ ఎగువ ప్రాంతంలో ఉన్న అప్పాపురం మెయిన్ ఛానల్ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఆ ప్రాంతంలో చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందడం లేదని సాకుతో ఈ ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. దీనికి వ్యతిరేకంగా కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించి, త్వరలో ఏర్పాటు చేసే కార్యాచరణపై సభ్యుల అభిప్రా యాలు సేకరించారు. ఈసందర్భంగా పలు వురు నేతలు, రైతులు మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటును సహిచబోమన్నారు. ఏకగ్రీవంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో తిరుమలశెట్టి శ్రీహరి, మాలెంపాటి చిననారాయణ, కారంచేడు యార్లగడ్డ సుబ్బారావు, కొల్లా సుబ్బారాయుడు, డీసీ ఛైర్మన్ పాండురంగారావు, శంకరశెట్టి చిరంజీవి, లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

వాట్సప్ గ్రూపుల అడ్మిన్లకు పోలీసుల నోటీసులు

- జిల్లా వ్యాప్తంగా సుమారు 500 గ్రూపుల 700 మంది అడ్మిన్‌లకు నోటీసులు
- సామాజిక మాధ్యమాల్లో రాజకీయ, మత విద్వేషాల పోస్టల నియంత్రణకు చర్యలు

చీరాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వాట్సప్, ఫేస్‌బుక్, ఇతర సామాజిక మాధ్యమాలలో రాజకీయ, మతవిద్వేషాల పోస్టల నియంత్రణపై పోలీసులు దృష్టి సారించారు. దీనికి సంబంధించి జిల్లావ్యాప్తంగా ఉన్న సుమారు 500 వాట్సప్ గ్రూపులకు సంబంధించి 700 మందిని అడ్మిన్లగా గుర్తించారు. ఈ క్రమంలోనే ఇప్పటికే వారికి దాదాపుగా ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్ల నుంచి నోటీసులు అందించారు. ఇటీవల కాలంలో ఉద్దేశ్యపూర్వకంగా రెచ్చగొట్టే పోస్టులు అధికంగా వస్తుండడంతో కుల, మత, రాజకీయ సమస్యలు జఠిలమవుతున్నాయి. ఇలాంటి పోస్టుల్లో వాస్తవ, అవాస్తవాలను ప్రజలు అంచనావేయకుండానే వైరల్ చేస్తున్నారు. దీంతో పటిష్ట చర్యలు చేపట్టేందుకు పోలీసులు ఒక అడుగు ముందుకేశారు. ఈక్రమం లోనే గ్రూప్‌లో పోస్ట్ చేసిన చట్టపరమైన ఉల్లంఘనలకు అడ్మిన్లకు హెచ్చరికలు జారీ చేసింది. వాటిని సూచిస్తే, కొన్ని ఖచ్చితమైన హెచ్చరికలు తెలియజేస్తూ నోటీసులు అందించారు. అభ్యంతరకర పోస్టులు, చట్టవిరుద్ధమైన పోస్టులకు సంబంధించి బాధ్యులను అడ్మిన్లుగా పరిగణించారు. భిన్నంగా వ్యవహరిస్తే బీఎన్ఎస్ ఐటీ చట్టం, ఇతర క్రమశిక్షణల ఉల్లంఘనలపై చర్యలకు బాధ్యులుగా పరిగణించి నోటీసులు అందించారు. దీంతో ఆయా గ్రూపు అడ్మిన్లు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే చర్యలు తప్పవని పోలసీలు హెచ్చరిస్తున్నారు. అయితే ఇప్పటికే చాలా వరకు అడ్మిన్‌లలో కూడా ఇప్పటికే భయాందోళన మొదలైంది. ఈ నేపథ్యంలోనే గ్రూపుల నుంచి రిమూవ్ అవుతున్నారు. కొంతమంది ఓన్లీ అడ్మిన్‌లు మాత్రమే మెసేజ్‌లు చేసేలా సెట్టింగ్‌లు మారుస్తున్నారు. అయితే ఈ తరహా విధానం కొంతవరకు మంచిదే అయినా ఎంతకాలం వీటిపై అధికారుల పర్య వేక్షణ ఉంటుందో చూడాలి మరి.

నేర నియంత్రణకు పోలీసు సిబ్బంది నిరంతర కృషి చేయాలి



సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎస్పీ మొయిన్

ఇంకొల్లు, నవంబరు 6,(ఆంధ్రజ్యోతి) : నేరాల నియంత్రణకు ప్రతి సిబ్బంది నిరంతర కృషి చేయాలని చీరాల డిఎస్పీ మొహమ్మద్ మొయిన్ సూచించారు.వార్షిక తనిఖీలలో భాగంగా ఇంకొల్లు పోలీసుస్టేషన్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. కేసులకు సంబంధించిన పూర్తి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న కేసుల వివరాలను తెలుసుకొని సూచనలు, సలహాలిచ్చారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లయితే వారిపై నిఘా ఉంచి బైండోవర్ కేసు నమోదు చేయాంచాని సూ చించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాల న్నారు. రాత్రివేళలో గస్తీ నిర్వహించి అనుచిత వ్యక్తుల పై నిఘా పెంచాలన్నారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంకొల్లు సిఐ వై.వి రమణయ్య, ఎస్సై సురేష్, పాల్గొన్నారు.

పోలీసుల రక్తదానం



రక్తదానం చేస్తున్న కానిస్టేబుళ్లు

మార్టూరు, నవంబరు6 (ఆంధ్రజ్యోతి) సమాజ రక్షణకు నిరంతరం పనిచేసే పోలీసులు రక్తదానం చేయడం వారి సేవాగుణానికి ప్రతిరూపమేనని మార్టూరు కమ్యూనిటీ హెల్త్ సెంటరు మెడికల్ ఆఫీసర్ అశోక్‌రెడ్డి అన్నారు. పోలీసులు అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం మార్టూరులోని స్టేషన్‌లో సీఐ ఎం.శేషగిరిరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వైద్యాధికారి అశోక్‌రెడ్డిమాట్లాడుతూ పోలీసులు రక్తదానం చేయడంతో సమాజం పట్ల వారికి ఉన్న సేవాగుణం, బాధ్యతకు నిదర్శన మన్నారు. పోలీసులు ప్రజల ప్రాణ రక్షణ తోపాటు అవసరమైన సమయాలలో ప్రాణదాతలుగా నిలుస్తున్నారన్నారు. సీఐ యం శేషగిరిరావు మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో రక్తం ఇవ్వడానికి వచ్చిన యువకులను అభినందించారు. భవిష్యత్తులో యువకులు మంచి స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. శిబిరంలో స్టేషన్‌కు చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లు విజయ్, హరిబాబు, భాస్కర్‌లతో పాటు శ్రీహర్షిణి విద్యాసంస్థ కు చెందిన కళాశాల విద్యార్థులు మార్టూరు, వలపర్ల, తదితర గ్రామాలకు చెందిన యువకులు 46 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదా యద్ద నపూడి ఎస్ఐ టి.రత్నకుమారి, ఏఎస్ఐ భాషా,ప్రభుత్వ ఆస్పత్రి లోని ల్యాబ్ టెక్నీషియన్స్ ఉద్యోగులు జోసెఫ్, షారూక్, తిరుమలరావు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న మంత్రి రవికుమార్

బల్లికురవ, నవంబరు6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహం అందిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని కొప్పెరపాడు ఉన్నత పాఠశాలలో నెడ్‌క్యాప్, సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన 430 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను ఆయన పంపిణీ చేశారు. పాఠశాలలో 6వ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి సైకిళ్లు అందిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 4 వేల మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశామన్నారు. త్వరలో మిగిలిన విద్యార్థులకు అందజేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నూరుశాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. కొప్పెరపాడు ఉన్నత పాఠశాల ఆట స్థలానికి ప్రహరీ గోడ ఏర్పాటు చేయిస్తామ న్నారు. అలానే ప్రతి ఇంటిపై సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం సమగ్రశిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన ఆరుగురు విద్యార్థులకు మంజూరైన ట్రై సైకిళ్లను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పురు షోత్తం, డిప్యూటీ ఈవో గంగాధరరావు, ఎంఈవోలు శ్రీనివాసరావు, రమేష్, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, దివ్యాంగుల సంఘ అధ్యక్షులు దమ్ము అంజయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

బల్లికురవ : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురురైన చెక్కులను గురువారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లబ్దిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని అయిదు మండలాలకు చెందిన 90 మందికి ప్రభుత్వం రవికుమార్ కృషితో రూ. 76 లక్షలను మంజూరు చేసింది. ఈ చెక్కులను మంత్రి వారికి అందజేశారు.

రేపు కార్తీక వనభోజనాలు

అద్దంకి,నవంబరు6(ఆంధ్రజ్యోతి): శింగరకొండ లోని కాకతీయ కమ్మ అన్నదాన సత్రంలో శనివారం ఉదయం 10 గంటలకు కార్తీక పూజాకార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వహకులు తెలిపారు. అనంతరం 10:32 గంటలకు వినాయకస్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు.

విద్యుత్ టవర్ మార్పు చేయాలి



టవర్‌ను మార్చాలంటున్న సీపీఐ నేతలు

అద్దంకి, నవంబరు6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీనగర్‌లో సీపీఐ కార్యాలయం గేటుకు అడ్డంగా ఏర్పాటు చేసిన విద్యుత్ టవర్‌ను మార్పు చేయాలని సీపీఐ నేతలు గురువారం ఆందోళన చేశారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ, కేఎల్‌డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

- ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఘటన



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రమేష్

చినగంజాం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఎదురెదురుగా దిచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో వ్యక్తి గాయపడిన ఘటన పెదగంజాం పంచాయతీ పరిధిలోని పెదగంజాం- ఆవులదొడ్డికొత్తగొల్లపాలెం రహదారిపై చోటుచేసుకుంది. ఎస్.ఐ శీలం రమేష్ తెలిపిన వివరాలు మేరకు నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన మాడుగుల విజయ్‌కుమార్ ద్విచక్రవాహనంపై పచ్చళ్లు, అప్పడాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వ్యాపారంలో భాగంగా బుధవారం రాత్రి ఆవులదొడ్డి కొత్తగొల్లపాలెంలో విజయ్‌కుమార్ పచ్చళ్లు, గొట్టాలు అమ్ముకొని పెదగంజాం వైపు వసున్నాడు. ఈ నేపథ్యంలో పెదగంజాం ఎస్సీ కాలనీ సమీపంలో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని మరో ద్విచక్ర వాహనదారుడు విజయ్‌కుమార్ వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో విజయ్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుని 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ విజయ్‌కుమార్ ఫిర్యాదు చేశాడు. వైద్యశాల నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్.ఐ గురువారం తెలిపారు.

తుఫాన్ బాధితులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లను పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

కొత్తపాలెం (చీరాల), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండల పరిధిలోని కొత్తపాలెం, చీరాలనగర్ పంచాయతీ తుఫాన్ బాధితులు 120 మందికి దుప్పట్లను పొన్నం శివకుమార్ ఫౌండేషన్ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు వెంకట్రావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అవకాశం ఉన్న మేరకు సాయం అందించడం మానవ ధర్మమని చెప్పారు. కార్యక్రమంలో ఆసోది వీర్లంకారెడ్డి, సెక్రటరీ చక్రవర్తి, గవిని సోమయ్య, సుబ్బారెడ్డి, వీరారెడ్డి, బ్రహ్మయ్య, పూర్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని తాకిన సూర్య కిరణాలు

చీరాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : చీరాల పరిధిలోని పాపరాజు తోటలో వేంచేసిన పోలేరమ్మ ఆలయంలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. కార్తీక పౌర్ణమి మరుసటి రోజైన గురువారం అమ్మవారి అర్ధముఖంపై సూర్య కిరణాలు తాకాయి. ఈ ఘటన చూసేందుకు భక్తులు ఉత్సాహం చూపారు. అమ్మవారి ఆశీస్సులు ఆ ప్రాంతంపై ఉంటాయని భక్తులు విశ్వసిస్తున్నారు.

కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు



నేతాజీ నగర్‌లో చెట్లు తొలగిస్తున్న సిబ్బంది, కొత్తగా ఏర్పాటు చేస్తున్న స్తంభం

మార్టూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శిథిలమైన విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటిస్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నారు. గతంలో చాలా కాలం క్రితం వేసిన విద్యుత్ స్తంభాలలో కొన్ని శిథిలదశకు చేరాయి. దీనికి తోడు మొంథా తుఫాను సమయంలో కొన్నిచోట్ల గాలులకు చెట్లు పడిపోయిన సందర్భంలో పురాతన విద్యుత్ స్తంభాలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో మార్టూరు సబ్ డివిజన్ విద్యుత్ డీఈఈ ఎం.సురేంద్రబాబు పట్టణంలో అత్యవసరంగా తొలగించవలసిన విద్యుత్ స్తంభాలను గురించి మార్పు చేయాలని ఏఈ రామాంజనేయులకు సూచించారు. ఈ కారణంతో పడమర పాండురంగస్వామి గుడి వద్ద, రామాలయం వద్ద, ఎస్టీ కాలనీలో, అంబేడ్కర్ కాలనీలో, మెయిన్ సెంటరులో పది పాతస్తంభాలను తొలగించారు. వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేశారు. లైన్ మెన్ గుంటూరు సుబ్బారావు సిబ్బందితో స్తంభాలు ఏర్పాటు చేయించారు. విద్యుత్ తీగల వెంబడి చెట్లను కూడా తొలగించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
శుక్రవారం 7 నవంబరు 2025



ఆకాశ దీపాన్ని వేలాడదీస్తున్న ప్రవచనకర్త చాగంటి, పక్కన రామానంద భారతి, వేమిరెడ్డి దంపతులు

దేదీప్యం.. కార్తీక దీపోత్సవం

నెల్లూరులోని వీఆర్సీ మైదానం గురువారం సాయంత్రం కార్తీక దీపకాంతులతో వెలిగిపోయింది. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతుల నేతృత్వంలో కార్తీక దీపోత్సవం వైభవంగా ప్రారంభమైంది. నాగేశ్వర జ్యోతిర్లింగ ఆలయం, పండరినాథ స్వామి ఆలయ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఉదయం విశేష పూజలు, అభిషేకాలు జరిగాయి. సాయంత్రం విశాఖ శ్రీసౌభాగ్య భువనేశ్వరీ పీఠాధిపతి రామానంద భారతీస్వామి, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు విశిష్ట అతిథులుగా హాజరై ఆకాశ దీపాన్ని వెలిగించారు. అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. కార్తీక మాస విశిష్టతపై కోటేశ్వరరావు ప్రవచించారు.

- వివరాలు 6లో..



దగదర్తిలో టీడీపీ శ్రేణులకు అభివాదం చేస్తున్న మంత్రి నారా లోకేష్



సుబ్బానాయుడు సతీమణి భవానిని ఓదార్చుతున్న మంత్రి లోకేష్ తదితరులు

మాలేపాటి కుటుంబాన్ని
ఆదుకునే బాధ్యత నాది!

- ఓ మంచి నాయకుడిని పార్టీ కోల్పోయింది
- ఆయనతో నాకు అవినాభావ సంబంధం
- వేధించిన వారిపై కఠిన చర్యలు తప్పవు
- మంత్రి నారా లోకేష్
- దగదర్తికి తరలివచ్చిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు

వివరాలు 6లో..



ఆటోను ఢీకొట్టిన కారు

- 15 మంది గాయపడగా.. వీరిలో పదిమంది మహిళలే
- మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికి వస్తుండగా ప్రమాదం

కందుకూరును 'ప్రకాశం'లో కలపాలి
ఉదయగిరిని రెవెన్యూ డివిజన్‌గా చేయండి

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో
కొనసాగుతున్న ఏసీబీ దాడులు

ప్రతి ఫైల్‌ను పరిశీలిస్తున్న అధికారులు

నేడు కూడా సోదాలు కొనసాగే అవకాశం

నెల్లూరు (క్రైం), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని స్టోన్‌హౌస్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు గురువారం కూడా కొనసాగాయి.



రాష్ట్రవ్యాప్తంగా అవినీతి, ఆరోపణల పిర్యాదులు అందిన రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ఈ నెల 5వ తేదీన ఏసీబీ అధికారులు దాడులు చేపట్టారు. ఈ క్రమంలోనే స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ రామకృష్ణుడు ఆధ్వర్యంలో అధికారులు సోదాలు నిర్వహించారు. నిత్యం డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్లు, ఇతర మధ్యవర్తులతో రద్దీగా ఉండే ఈ కార్యాలయంలో ఒక్కరు కూడా కనిపించలేదు. కార్యాలయంలోని ప్రతి ఫైల్‌ను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే, శుక్రవారం కూడా తనిఖీలు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

'సోమశిల'లో 71 టీఎంసీల నీరు

అనంతసాగరం నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయంలో 71.164 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి 14,478 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. దిగువకు 12,650, ఉత్తర కాలువకు 50, కండలేరుకు 560 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

● **రాపూరు :** కండలేరు డ్యాం నీటిమట్టం 58.64 టీఎంసీలకు చేరుకున్నట్లు ఏఈ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమశిల నుండి 740 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 700 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు తెలిపారు.

సన్నద్ధం

- రబీ సాగుకు అన్నదాతల రెడీ
- 5.05 లక్షల ఎకరాల్లో పంటల సాగు
- అంచనాలు సిద్ధం చేసిన వ్యవసాయ శాఖ

జిల్లాలో ప్రధానమైన రబీ సీజన్‌కు రైతులు సమాయత్తం అవుతున్నారు. నీరు పుష్కలంగా ఉండడంతో ఈ సీజన్‌లో వరి సాగుకే అధికశాతం మంది రైతులు మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో దాదాపుగా 5.05 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా. ఇందులో 4.30 లక్షల ఎకరాల్లో వరిసాగుకు రైతులు సిద్ధమైనట్లు అధికారులు చెబుతున్నారు.

నెల్లూరు (వ్యవసాయం), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) :ఈ ఏడాది రబీ సీజన్‌లో జిల్లాలో 5.05 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, నీరు పుష్కలంగా ఉండటంతో మరో 50వేల ఎకరాల్లో సాగయ్యే అవకాశాలు కనిపిస్తున్నా యి. 4.3లక్షల ఎకరాల్లో వరి, మరో లక్ష ఎకరాల్లో పెసర, శనగలు, మినుముల, వేరుశగన పంటలు సాగవుతాయని అంచనా.

● రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు

జిల్లావ్యాప్తంగా రైతులు కేఎన్‌ఎం733, కేఎన్‌ఎం 1638, బీపీటీ 5204, ఆర్‌ఎన్‌ఆర్ 16048 వరి రకాలకే రైతులు మొగ్గు చూపుతున్నారు. దీంతోపాటు ఎన్‌ఎల్‌ఆర్ 34449, ఎంటీఉ 1010 రకాలు కూడా సాగుచేసే అవకాశం ఉంది. జిల్లావ్యాప్తంగా దాదాపు లక్ష క్వింటాళ్ల విత్తనాలు అవసరమని వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటికే ఏపీ సీడ్స్ వద్ద కేఎన్‌ఎం 1638 రకం 3355.4 క్వింటాళ్లు, ఆర్‌ఎన్‌ఆర్ 15048 రకం 638 క్వింటాళ్లు, బిపిటి 5204 రకం 80.25 క్వింటాళ్లు అదేవిధంగా ఏఆర్‌ఎస్‌లో బిపిటి 5204 రకం 120 క్వింటాళ్లు, ఎన్‌ఎల్‌ఆర్ 34449 రకం 120 క్వింటాళ్లు ఇంకా డీటర్లు, ప్రాసెసింగ్ యూనిట్ల వద్ద మొత్తం 69,513.99 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉంచామని, కేజీ రూ.5 సబ్సిడీపై రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు.



రైతులకు కార్డులతోపాటు యూరియా పంపిణీ చేస్తున్న కోవూరు ఏడీఏ అనిత(ఫైల్)

● 94500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం

ఈ సీజన్‌లో దాదాపుగా 94,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 11వేల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఇంకా 10వేల మెట్రిక్ టన్నులు జిల్లాలో అందుబాటులో ఉందని అంటున్నారు. మరో 18వేల టన్నుల యూరియా దిగుమతి అవుతోందని ప్రస్తుత పరిస్థితులకు యూరియా కొరత ఉండదని అవసరాన్ని బట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దిగుమతి చేసుకుంటున్నారు. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర ఎరువులతో కలిపి దాదాపుగా 38వేల మెట్రిక్ టన్నులకు పైగా ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

మొలక శాతం తప్పనిసరిగా పరిశీలించుకోవాలి

రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత మొలకశాతాన్ని తప్పనిసరిగా పరిశీలించుకోవాలి. అదేవిధంగా విత్తనాల కొనుగోలు రశీదు, బ్యాగును పంట పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలి. మొలకశాతం తగ్గితే వెంటనే నాణ్యమైన విత్తనాలు తిరిగి తీసుకునేందుకు రశీదు ఉపయోగపడుతుంది. ఈ సీజన్‌లో ఎకరాకు మూడు బస్తాల యూరియాను ఒకటి నుంచి మూడు విడతలుగా అవసరాన్ని బట్టి ఇవ్వనున్నాం. దీనికి సంబంధించి రైతులకు ప్రత్యేకంగా కార్డులు కూడా పంపిణీ జరుగుతోంది. పచ్చిశనగ, సజ్జలు అసవరమైన రైతులు ముందుగా నగదు చెల్లిస్తే 40శాతం సబ్సిడీపై ఆర్‌ఎస్‌కేల ద్వారా అందిస్తాము.

- పీ.సత్యవాణి, జిల్లా వ్యవసాయాధికారి

సందిగ్ధం


సాగులో కీలకమైన రబీ సీజన్ ప్రారంభమైంది. ఈదఫా సోమశిల, కండలేరు జలాశయాలతోపాటు చెరువుల్లో పుష్కలంగా నీరు ఉండడంతో పూర్తిస్థాయి విస్తీర్ణంలో సాగుకు రైతాంగం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే నార్లు పోసుకోవడం మొదలుపెట్టారు. అయితే ముఖ్యమైన కాలువల నిర్వహణ విషయంలో యంత్రాంగం ఉదాసీనత వ్యవహరిస్తోంగా ప్రధాన కాలువల నుంచి ఉపకాలువల వరకూ గుర్రపు డెక్క, పూడికతీతో నిండిపోయి ఉన్నాయి. ఇటీవల తుఫాన్ కారణంగా వరదలతో చాలా కాలువలు రూపుకోల్పోయాయి. వీటిలో పూడిక తీయకపోతే చివరి ఆయకట్టు వరకూ సాఫీగా నీరందించడం కష్టమవుతుంది. శనివారం సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం నిర్వహణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఏ కాలువ కింద ఎంత ఆయకట్టు వరకూ సాగుకు నీరిచ్చే అంశాన్ని ఈ సమావేశంలో తీర్మానిస్తారు. ఆ వెంటనే నీటి విడుదల కూడా మొదలుపెడతారు. కానీ ఇంతవరకూ కాలువల ఆపరేషన్-మెయింటెనెన్స్ పనులు మొదలుకాకపోవడం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది.



నెల్లూరు : గడ్డి, పిచ్చిమొక్కలతో నిండిపోయిన జాఫర్‌సాహెబ్ కాలువ

- రబీ మొదలైంది.. పూడికతీతే మిగిలింది!
- నార్లు పోసుకుంటున్న రైతాంగం
- పూడిక, గుర్రపు డెక్కతో నిండిన కాలువలు
- తుఫాన్ కారణంగా మరింత డ్యామేజీ
- ఇప్పటికీ ఓఅండ్‌ఎం పనులకు రాని అనుమతులు
- రేపు ఐఏబీ నిర్వహణకు సన్నాహాలు

నెల్లూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ సీజన్‌కు ముందు సాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా కాలువలను బాగు చేసుకోవాల్సి ఉంటుంది. అందులోనూ ఈ ఏడాది రెండో పంట కూడా మూడు లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. ఈ ఆయకట్టు పరిధిలోని కాలువలన్నీ ఇప్పుడు పూడిక, గుర్రపు డెక్కతో నిండిపోయి ఉన్నాయి. ఇటీవల వరదలతో మరింత మట్టి ఈ కాలువల్లో చేరిపోయింది. ఈ నేపథ్యంలో కాలువలను అత్యవసరంగా బాగు చేయాల్సి ఉంది. కాలువల్లోకి నీటి విడుదల మొదలుపెట్టాక ఓఅండ్‌ఎం పనులు చేయడం సాధ్యపడదు. గతంలో ఇదే మాదిరిగా సీజన్ మొదలయ్యాక అనుమతులు ఇవ్వడంతో పనులు చేసినట్లు చూపించి రూ.కోట్లు స్వాహా చేశారు. ఈ ఏడాది రెండో సీజన్‌లో కూడా సాగు సగం జరిగాక ఓఅండ్‌ఎం పనులకు అనుమతులు వచ్చాయి. అప్పుడు కూడా పనులు చేయించేందుకు అధికారులు నానా అవస్థలు పడ్డారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ సీజన్‌లోనైనా వేగంగా ఓఅండ్‌ఎం పనులు పూర్తి చేయకపోతే చివరి ఆయకట్టు రైతాంగానికి ఇబ్బందులు తప్పవు.





అనంతసాగరం- లింగంగుంట వద్ద జమ్ముతో నిండిన కాలువ

త్వరగా మొదలుపెడితేనే..

రబీ సీజన్‌కు సంబంధించి నీటి కేటాయింపుల కోసం ఐఏబీ సమావేశాన్ని శనివారం నిర్వహించాలని నిర్ణయించారు. సోమశిల కింద పూర్తిస్థాయి ఆయకట్టు 5.50 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అలానే కండలేరు కింద కూడా పూర్తి ఆయకట్టులో ఈ దఫా సాగు జరగనుంది. అయితే ఓఅండ్‌ఎం పనులకు సంబంధించి ఇరిగేషన్ అధికారులు ఇంకా ప్రతిపాదనలు తయారు చేస్తూనే ఉన్నారు. ఫ్లడ్ డ్యామేజీ రిపేర్స్ (ఎఫ్‌డీఆర్) కింద ఓఅండ్‌ఎం పనులకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్‌కు భారీ ప్రతిపాదనలు పంపగా, ఆయన వాటిని తిప్పి పంపినట్లు తెలిసింది. అత్యవసరమైన పనులు మాత్ర మే ప్రతిపాదించాలని సూచించినట్లు సమాచారం. అయితే ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి కాలువలను బాగు చేయాలని రైతాంగం కోరుతోంది.

జిల్లాకు వంద
ఎలక్ట్రికల్ బస్సులు



- నెల్లూరు-2 డిపోకి కేటాయింపు
- వచ్చే ఏడాది మార్చి కల్లా రాక
- డిపో గ్యారేజ్‌లో 25 చార్జింగ్ పాయింట్ల ఏర్పాటు
- ఇతర డిపోల్లోనూ చార్జింగ్ పాయింట్లు

వివరాలు 5లో..

ఇన్‌చార్జి డీఎస్వోగా లీలారాణి

నెల్లూరు (హరనాథపురం), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఇన్‌చార్జి పౌరసరఫరాల శాఖ అధికారిగా లీలారాణిని నియమిస్తూ కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడున్న విజయకుమార్ జిల్లా రెవెన్యూ అధికారిగా నియమితులు కావటంతో మెప్మా పీడీగా పని చేస్తున్న లీలారాణిని ఇన్‌చార్జి డీఎస్వోగా నియమించారు.

మొగళ్ళపాళెం ఇండోర్ స్టేడియం త్వరలో ప్రారంభం

- వివరాలు 6లో..

జిల్లాలో ఈవీ చార్జింగ్ స్టేషన్లు



- ఇప్పటికే పదిచోట్ల ప్రైవేట్ స్టేషన్ల ఏర్పాటు
- విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మరో పదింటికి సన్నాహాలు

నెల్లూరు (జడ్పీ), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. ఆ మేరకు ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే పది ప్రాంతాల్లో ప్రైవేటు వ్యక్తులు చార్జిం గ్ పాయింట్లు ఏర్పాటు చేయగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోనూ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. ఇందుకు అవసరమైన స్థలాల సేకరణకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది.

● జిల్లావ్యాప్తంగా పది చోట్ల..

విద్యుత్ వాహనాలకు చార్జింగ్ సమస్య ఏర్పడకుండా ఉండేందుకు తొలిగా ప్రైవేటు వ్యక్తులు ప్రత్యేకంగా చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే నెల్లూరు సిటీలో నాలుగు, కావలిలో 4, ఆత్మకూరులో ఒకటి, కోవూరులో ఒకటి చొప్పున మొత్తం పది చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ప్రత్యేకంగా చార్జీలు వసూలు చేస్తున్నారు. బస్సు, పెద్ద వాహనాలకు పూర్తి చార్జింగ్‌కు రూ.1,600, కార్లకు పూర్తి చార్జింగ్‌కు రూ.692 చొప్పున చార్జీలను వసూలు చేస్తున్నారు.



కావలిలో ఈవీ చార్జింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ రాఘవేంద్రం

● ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో..

ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖాధికారులు రూపకల్పన చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో దాదాపు పది చోట్ల స్థలాలను అధికార యంత్రాంగం గుర్తిం చినందున వీటిని మరింతగా పెంచి జాతీయ రహదారులు, ఇతర రహదారులు, నగరంతోపాటు పట్టణాలు, మండల కేంద్రాల్లో ప్రత్యేకంగా చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు ముమ్మర కసరత్తు జరుగుతోంది. స్థలాల సేకరణ పూర్తి కాగానే స్టేషన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నారు.

● త్వరలో విధివిధానాలు

ఇప్పటికే విద్యుత్ వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ప్రకటించగా ఈవీ చార్జింగ్ స్టేషన్లకు రాయితీలను ప్రకటించే అవకాశం ఉంది. తెలంగాణలో ఈవీ చార్జింగ్ స్టేషన్లకు ప్రత్యేక రాయితీలను అక్కడ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ప్రైవేటు వ్యక్తులు భారీగా ముందుకొచ్చి చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. అలాగే ఏపీ ప్రభుత్వం కూడా త్వరలో రాయితీలపై విధివిధానాలను ప్రకటించే అవకాశం ఉందని విద్యుత్ శాఖాధికారులు తెలుపుతున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా భారీగా ఈవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటయ్యే అవకాశం ఉంటుంది.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	122
స్కిన్ చికెన్	220
స్కిన్‌లెస్	244

కోడిగుడ్ల ధర (100): 585

మినీ తిరుమలగా బిట్రగుంట !

కావలి, (బిట్రగుంట) నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) బోగోలు మండలం కొండబిట్రగుంట లోని బిలకూటక్షేత్రాన్ని మినీ తిరుమలగా అభివృద్ధి చేస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం అధికారులు, పార్టీ నాయకులతో కలిసి బిలకూటక్షేత్రంలో జరుగుతున్న మహా ప్రాకారం, కోనేరు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆలయ అభివృద్ధి ప్రణాళిక గురించి ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిలకూటక్షేత్రం అభివృద్ధి పనులను ప్రభుత్వం, దాతల సహకారంతో చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

ఈసారైనా మున్సిపల్ ఎన్నికలు జరిగేనా!?

- కావలి మున్సిపల్ ఎన్నికలపై కూటమి నేతల ఆశలు
- కోర్టు స్టేతో గతంలో ఆగిన ఎన్నికలు
- చౌదరిపాలెం, మున్సిపాలిటీ మధ్య కుదిరిన సయోధ్య

కావలి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోయిన కావలి మున్సిపల్ ఎన్నికలు ఈ సారైనా జరుగుతాయా? అని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో కావలికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న చౌదరిపాలెం గ్రామాన్ని గ్రామస్థుల అభిప్రాయానికి భిన్నంగా కావలి పురపాలక సంఘంలో కలిపారు. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. అప్పట్లో హైకోర్టు స్టే ఇవ్వటంతో మున్సిపల్ ఎన్నికలు ఆగిపోయాయి. ఎన్నికలు జరగకపోవటంతో పురపాలక సంఘంలో అవినీతి వ్యవహారాలు వైసీపీకి బాగా కలిసొచ్చాయి. రెండో కంటికి తెలియకుండా దొరికిన కాడికి వైసీపీ నేతలు దోచుకున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీకి మంచి పట్టున్న చౌదరిపాలెం గ్రామాన్ని వారి అభిప్రాయాలకు అనుకూలంగా కావలి మున్సిపాల్టీ నుంచి తొలగించేందుకు సిద్దమయ్యారు, అందులో భాగంగా చౌదరిపాలంను మున్సిపాల్టీలో నుంచి తొలగించాలని అధిష్ఠానం దృష్టికి, కోర్టు దృష్టికి మున్సిపల్ అధికారులు లిఖిత పూర్వకంగా తీసుకెళ్లారు. దీంతో చౌదరిపాలెం వాసులు కూడా కోర్టులో వేసిన కేసును ఉపసంహరించుకున్నారు.

ఎన్నికలకు తొలగిన అడ్డంకులు

చౌదరిపాలెం, మున్సిపాలిటీ మధ్య సయోధ్య కుదరటంతో కావలి మున్సిపల్ ఎన్నికలకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. కానీ ప్రభుత్వం నుంచి చౌదరిపాలెంను కావలి మున్సిపాలిటీ నుంచి తొలగిస్తున్నట్లు అధికారికంగా ఉత్తర్వులు ఇంతవరకూ రాలేదు. అయితే గత 10 నెలలుగా కావలి మున్సిపల్ ఎన్నికలు అవిగో..



కావలి మున్సిపల్ కార్యాలయం

ఇవిగో.. అంటూ ఊరిస్తూ వచ్చాయి. అయితే త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే మున్సిపల్ ఎన్నికలతో కలిసి కావలి ఎన్నికలు కూడా జరుగుతాయన్న ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం కావలి మున్సిపాలిటీ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఉండటంతో కూటమి నాయకులు మున్సిపల్ ఎన్నికలపై గంపెడు ఆశలతో ఉన్నారు. కౌన్సిలర్ పదవులపై ఆశలు పెట్టుకున్నవారంతా ఎన్నికలు వస్తే తాము ఇక గెలిచినట్లేనని ఉవ్విళ్లూరుతున్నారు. అయితే కావలి మున్సిపల్ ఎన్నికల సమస్య క్లియర్ అయినప్పటికీ.. రాష్ట్రంలో ఇలాంటి మున్సిపాల్టీలు 17 ఉండటంతో అన్నింటినీ క్లియర్ చేసి వాటన్నిటికీ కలిపి ఒకేసారి ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 10 మున్సిపాలిటీలలో కూటమి నాయకులు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నా మరో 7 మున్సిపాలిటీలలో నేతలు సుముఖంగా లేరని తెలుస్తోంది. అయితే ఎన్నికలు జరగని మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థికసంఘం నిధులను నిలిపివేస్తుండటంతో, ఎన్నికలు జరగని మున్సిపాలిటీలు ఆర్థికంగా నష్టపోవటమే కాక అభివృద్ధి కుంటుపడుతోంది. దీంతో ప్రభుత్వం ఎన్నికలు జరుపకపోతే మున్సిపాలిటీలు ఆర్థికంగా, అభివృద్ధిపరంగా వెనుకబడుతున్నాయని రాష్ట్రంలోని 17 మున్సిపాలిటీలలోని కూటమి నేతలను ఒప్పించి ఎన్నికలు జరపాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

ఎన్నికలు జరిగితే ఎవరికి లాభం?

కావలి మున్సిపల్ ఎన్నికలు జరిపితే ఎవరికి లాభం? అనే అంశంపై ప్రస్తుతం పట్టణంలో సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇప్పటివరకు కావలి మున్సిపాలిటీలో టీడీపీకి పూర్తి మెజారిటీ వచ్చిన దాఖలాలు లేవు. ఈసారి పూర్తి మెజారిటీతో మున్సిపల్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకునే అవకాశాలు ఉండటంతో కూటమి నేతలకు ఎన్నికలు లాభం చేకూరుతుందన్న అభిప్రాయం చాలామందిలో ఉంది. అయితే ఎన్నికలు జరగకపోతే మున్సిపాలిటీలో అన్నీ ఎమ్మెల్యే కనుసన్నలలో జరిగిపోతున్నాయనే విమర్శలు ఉన్నాయి. అదే ఎన్నికలు జరిగి పాలకవర్గం ఏర్పడితే, ఏ నిర్ణయానికైనా మున్సిపల్ పాలకవర్గం అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఏకపక్ష నిర్ణయాలకు తావు లేకుండా పోతుంది. ఈ పరిస్థితులలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయా? లేక వాయిదా పడతాయా? అనే సందేహం నెలకొంది.

మురుగు కాలువల్లో మేమే పూడిక తీసుకోవాలా?

- పంచాయతీ సిబ్బందిపై ప్రజల ఆగ్రహం

అల్లూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): 'మా ఇళ్ల ముందు మురుగు కాలవల్లో పూడికను మేమే తీసుకోవాలా..?' అంటూ పంచాయతీ సిబ్బందిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ పరిధిలోని ప్రధాన ప్రాంతాలు మినహా మిగిలిన ప్రాంతాల్లోని చెత్తాచెదారం, మురుగు కాలవల్లో పూడికను తొలగించడంలో అధికారులు, పారిశుధ్య సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బలిజపాలెం వీధిలో నెలల తరబడి మురుగు కాలవలో పూడిక తీయకపోవడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని, పలుమార్లు పారిశుధ్య సిబ్బందికి చెప్పినా స్పందించడం లేదన్నారు. చివరికి దోమల బెడద తాళలేక మురుగు కాలవలో తామే పూడిక తీసుకుంటున్నామని ఆవేదన చెందుతున్నారు.

యూరియా పంపిణీ


యూరియా అందజేస్తున్న జాగర్లమూడి శ్రీనివాసులు, తదితరులు

కొండాపురం, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని గానుగపెంట సచివాలయంలో గురువారం రాయితీపై రైతులకు యూరియా పంపిణీ చేశారు. రైతుసేవాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సాగునీటి సంఘం చైర్మన్, టీడీపీ నాయకుడు కిలారి నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం బస్తా యూరియా రూ. 280కే రైతులకు అందజేస్తోందన్నారు. సచివాలయ పరిధిలో 400 బస్తాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏ లక్ష్మీప్రసన్న, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు చేయూత


నిరుపేదలకు టార్పాలిన్ పట్టలు, రగ్గులు అందజేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు

కందుకూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ కారణంగా నివాసాలు దెబ్బతిన్న పలు కుటుంబాలకు కందుకూరు రెడ్‌క్రాస్ సొసైటీ చేయూతనిచ్చింది. గురువారం పట్టణంలోని విప్పగుంట రోడ్డులో ఏయంసీ పక్కన గుడారాల్లో నివసిస్తున్న పేదలకు వంట సామగ్రి, టార్పాలిన్ పట్టలు, దోమతెరలు, రగ్గులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కే. అనూష సేవలు అందిస్తున్న చెన్నా రామాంజనేయులును అభినందించారు. ఈ సందర్భంగా డాక్టరు తన్నీరు మలికార్జునరావు చేతుల మీదుగా ఇద్దరికి వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైష్ణవి, చక్కా కేశవ, రవ్వా శ్రీనివాసులు, చిలకపాటి మధు, మాధవ, ఆశావర్కర్ కరీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు

కావలి (టౌన్) నవంబరు 6(ఆంధ్రజ్యోతి):డీఆర్ విశ్వోదయా బాలల దినోత్సవ సాంస్కృతిక పోటీల్లో భాగంగా గురువారం జరిగిన నృత్య పోటీల్లో చిన్నారులు శాస్త్రీయ జానపద నృత్యాలు అలరించాయి. జేబీ డిగ్రీ కళాశాల ఎంఎం హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వివిధ పాఠశాలలనుంచి పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలు అభినయం హావభావాలతో ప్రదర్శించిన తీరు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఆర్గనైజర్ జ్యోతిశ్రీ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా సూరిశెట్టి రామచంద్రయ్య, గుత్తి ఉషశ్రీ, నల్లూరు రామకృష్ణ వ్యవహరించారు. విశ్వోదయా చైర్మన్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.


నృత్య పోటీల్లో పాల్గొన్న చిన్నారులను అభినందిస్తున్న దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి తదితరులు

నిర్లక్ష్యంగా ఉంటే ఊస్టింగే...!

- డ్రైవర్లకు నగర కమిషనర్ హెచ్చరిక

నెల్లూరు(సిటీ), నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : నగర పాలక సంస్థలో ఆప్కాస్ ద్వారా డ్రైవర్లుగా పనిచేస్తున్న వారు బాధ్యతగా నడుచుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని కమిషనర్ నందన్ హెచ్చరించారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్ష జరిపారు. ఆయన మాట్లాడుతూ చెత్త వాహనాలు నడిపే డ్రైవర్లతోపాటు అధికారుల వద్దనున్న డ్రైవర్ల హాజరు సక్రమంగా ఉండాలన్నారు. దీర్ఘకాలం సెలవులో ఉండటం, విధుల్లో నిర్లక్ష్యాన్ని గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం బ్యాంకు అధికారులతో సమీక్ష జరిపారు. టిడ్కో లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. కాగానగరంలోని 9వ డివిజన్ 3వ సచివాలయంలో ప్లానింగ్ సెక్రటరీగా పని చేస్తున్న బీ తిరుపాలుకు కమిషనర్ షోకాజు నోటీసు జారీ చేశారు.

కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల ఆందోళన

నెల్లూరు(సిటీ), నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పారిశుధ్య కార్మికులు చేపట్టిన ఆందోళన మూడో రోజుకు చేరింది. గురువారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. సీఐటీయూ నాయకుడు పెంచల నరసయ్య మాట్లాడుతూ సమ్మె కాలం నాటి జీతం వెంటనే చెల్లించాలని కోరారు. 60 ఏళ్లు నిండిన కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలతో కూడిన ఉద్యోగ విరమణ అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్, సుజాతమ్మ, దేశమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేశ్‌కు ఘన స్వాగతం

కావలి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): దగదర్తి పర్యటనకు విచ్చేసిన మంత్రి నారా లోకేశ్‌కు పట్టణంలోని జాతీయరహదారిపై ముసునూరు టోల్ ప్లాజా వద్ద గురువారం ఉదయం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కావలి ఎమెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అధిక సంఖ్యలో కార్యకర్తలు స్వాగతం పలికారు. లోకేశ్ కారు ఆపి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డిని దగ్గరకు పిలిచారు. దీంతో లోకేశ్ కారు వెనుక సీటులో ఎమ్మెల్యే వెళ్లి నిలబడ్డారు. మంత్రి లోకేశ్ ప్రజలకు అభివాదం చేస్తుండగా, టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనతో కరచాలనం చేసేందుకు పోటీపడ్డారు. క్రేన్ సాయంతో లోకేశ్‌కు భారీ గజమాల వేసేందుకు ప్రయత్నించగా, పరామర్శకు వెళ్లుతూ పూలమాల వేసుకోకూడదని లోకేశ్ సున్నితంగా తిరస్కరించారు. లోకేశ్ ప్రజలకు అభివాదం చేస్తున్న సమయంలో 'జై కావ్య.. జైజైకావ్య.. ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి జిందాబాద్' అంటూ కొందరు నినాదాలు చేయగా, ఎమ్మెల్యే వద్దని వారించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే దగదర్తికి వెళ్లే విషయం లోకేశ్‌తో చర్చించారు. లోకేశ్ వద్దని చెప్పటంతో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి టోల్‌గేట్ వద్ద కారు దిగి వెళ్లిపోయారు. కావలి నియోజకవర్గంలో జరిగిన మంత్రి లోకేశ్ పర్యటనలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి తప్ప, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలందరూ పాల్గొనటం రాజకీయంగా చర్చనీయాంశమైంది.


ముసునూరు టోల్‌గేట్ వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి నారా లోకేశ్, పక్కన కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

- **గుడ్లూరు** : రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు ఇటీవల మృతిచెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు కావలి నియోజకవర్గం దగదర్తి మండలానికి వెళుతున్న రాష్ట్ర ఐటి శాఖా మంత్రి నారా లోకేష్‌ను, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్‌.ఎండి ఫరూక్‌లకు గుడ్లూరు మండలం మోచర్ల దగ్గర టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. తొలుత కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మోచర్ల దగ్గరకు చేరుకొని, నారా లోకేష్‌కు ఘన స్వాగతం స్వాగతం పలికారు. ప్రజలు, కార్యకర్తలను లోకేష్ ఆప్యాయంగా పలకరించి వారి నుంచి అర్జీలు తీసుకున్నారు.


లోకేష్‌కు నేతలను పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

క్షతగాత్రులను అన్నివిధాలా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక పెట్రోల్ బంకు వద్ద గురువారం జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన మహిళలకు తాను అన్నివిధాలా అండగా ఉంటానని, మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చు భరిస్తానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆయన పరామర్శించి జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రమాద విషయం తెలిసి మంత్రి నారా లోకేష్ స్పందించారని, బాధితులు త్వరగా కోలుకోవాలని, వారందరికీ మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారని ఎమ్మెల్యే తెలిపారు.

అధ్యాపకురాలు అవంతికి డాక్టరేట్



కావలి (టౌన్) నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వీఎస్‌యు పీజీ కళాశాల అధ్యాపకురాలు ఆలా అవంతికి చెన్నై అన్నామలై యూనివర్శిటీ గురువారం డాక్టరేట్ ప్రదానం చేసింది. 'డిజైన్ ఫర్ ఐవోటీ అండ్ ఫ్యూచర్ వైర్‌లెస్ కమ్యూనికేషన్' అనే అంశంపై ఆమె తన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించగా, అధికారులు డాక్టరేట్ ప్రదానం చేశారు. కాగా పరిశోధన విషయంలో తనను ప్రోత్సహించిన పీజీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు అవంతి కృతజ్ఞతలు తెలిపారు.

ఏసీ స్టేడియంలో కోడిగుడ్ల పంపిణీ

నెల్లూరు(విద్య), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పౌల్ట్రీ పితామహుడు డాక్టర్ బీవీ రావు 90వ జయంతి సందర్భంగా ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో గురువారం ఉచితంగా కోడిగుడ్లు పంపిణీ చేశారు. కోడిగుడ్డులోని పోషక విలువలు తెలియచేస్తూ వాకర్స్‌కు, క్రీడాకారులు కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కిలారి శ్రీనివాసులు నాయుడు, కార్యదర్శి గువ్వల నారాయణరెడ్డి, కోశాధికారి మాగంటి ప్రసాద్, ఎలెక్ట్ గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు, సభ్యులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

నెల్లూరు (వైద్యం), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని 47,48వ డివిజన్లలో దోమల నివారణకు గురువారం ధర్మవరం టీం ఆధ్వర్యంలో కాలువల్లో ఆయిల్ బాల్స్ వదిలారు. కుక్కలగుంట, రాజేంద్రనగర్, ఉయ్యాలకాలువ, మహాలక్ష్మమ్మ గుడి, మసీదు సెంటర్‌లో ఈ కార్యక్రమం చేపట్టారు. టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, 47వ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ గణేష్‌కుమార్, విజయలక్ష్మి, పూజారి సారిక, రాజేశ్వరి, రత్నమ్మ, కల్వకుంట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు వంద ఎలక్ట్రికల్ బస్సులు

- నెల్లూరు-2 డిపోకి కేటాయింపు
- గ్యారేజ్‌లో 25 చార్జింగ్ పాయింట్ల ఏర్పాటు
- ఇతర డిపోల్లోనూ చార్జింగ్ పాయింట్లు



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ-బస్ సేవ కింద మొదటి దశలో రాష్ట్రానికి 750 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరు చేసింది. వీటిలో నెల్లూరు జిల్లా ఆర్టీసీ రెండవ డిపోకు 100 బస్సులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. మొదటి విడత టెండర్లలో పూణెకు చెందిన పినాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ బస్సుల కాంట్రాక్టు దక్కించుకుంది. వచ్చే ఏడాది మొదటి మూడు నెలల్లోనే జిల్లాకు 100 ఎలక్ట్రికల్ బస్సులు పూర్తిస్థాయిలో చేరుకోనున్నాయి. ఎలక్ట్రికల్ ఏసీ, నాన్ ఏసీ బస్సులు జిల్లాకు చేరుకుంటే నెల్లూరు నుంచి చెన్నై, విజయవాడ, తిరుపతి ఇతర ప్రాంతాలకు బస్సులను నడపనున్నారు.

రూ.1.5 కోట్లతో చార్జింగ్ స్టేషన్

నెల్లూరు 2వ డిపో ఆధ్వర్యంలో తిరుపతి డిపోకు చెందిన ఎలక్ట్రికల్ బస్సులను నెల్లూరు-తిరుపతి మధ్య నాన్‌స్టాప్ సర్వీసులుగా నడుపుతున్నారు. ఈ బస్సుల కోసం 2వ డిపోలోని గ్యారేజ్‌లో చార్జింగ్ స్టేషన్‌ను నిర్మించి చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. ఇక జిల్లాకు రానున్న 100 ఎలక్ట్రికల్ బస్సుల కోసం రెండవ డిపో గ్యారేజ్‌లోనే 25 చార్జింగ్ పాయింట్లతో భారీ చార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటుకు జిల్లా ఆర్టీసీ అధికారులు అడుగులు ముందుకు వేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న చార్జింగ్ స్టేషన్‌లో మరికొన్ని చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతం గ్యారేజ్‌లో బస్సులను శుభ్రపరిచే వాటర్ వాషింగ్ పాయింట్‌లోనూ భారీ చార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. 25 చార్జింగ్ పాయింట్లతో ఏర్పాటు చేసే ఈ స్టేషన్ నిర్మాణానికి రూ.1.50 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఇక కావలి, కందుకూరు డిపోల్లోనూ చార్జింగ్ పాయింట్ల ఏర్పాటుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.

అండర్‌పాస్ బ్రిడ్జి కోసం కరపత్రాల విడుదల

నెల్లూరు (వైద్యం), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని చింతారెడ్డిపాళెం కూడలిలో జాతీయ రహదారిపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని ఆ వంతెన సాధన పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన కరపత్రాలను గురువారం ఆదిత్య నగర్ పిల్లల పార్కు వద్ద విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసులు, విశ్రాంత ఏఎస్పీ రాంబాబు పాల్గొన్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ఆ ప్రాంతంలో అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

అన్నదాతలను ఆదుకునేవారేరీ..?

- చెరువులు నిండినా వరిసాగుకు సిద్ధం కాని రైతులు
- పెరిగిన పెట్టుబడులు.. తగ్గిన దిగుబడులు
- మాగాణి భూముల్లో జామాయిలు సాగు

కొండాపురం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వాలు, పాలకులు చెబుతున్న మాటలు ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. అన్నదాతలకు కంటితుడుపుగా సాయం చేసి అన్నీ తామే చేసినట్లుగా ప్రభుత్వాలు ప్రకటించుకోవడం తప్ప ఆపదలో ఉన్న రైతులను ఆదుకునేందుకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించిన దాఖలాలు లేవని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


మాగాణి భూముల్లో సాగు చేసిన జామాయిలు

దాదాపు 5 వేల ఎకరాల్లో వరిసాగు

మండలంలోని 19 పంచాయతీల పరిధిలో ఉన్న చెరువులకింద దాదాపు 5 వేల ఎకరాలలో రైతులు వరి సాగు చేస్తున్నారు. బోర్లు, వాగులతో పాటు రాళ్లపాడు రిజర్వాయరు ఆయకట్టుకింద వరి సాగు చేస్తున్నారు. ఈసారి రబీలో ముందుగానే వర్షాలు విస్తారంగా కురవడంతో చెరువులన్నీ పూర్తిస్థాయిలో నిండాయి. ఇక నారుమడులు సిద్ధం చేసుకునేందుకు రైతులు ఉపక్రమిస్తున్నారు.

పెట్టుబడుల వ్యయం రెట్టింపు

ఎకరం వరిసాగుకు 10 సంవత్సరాల క్రితం వరకు రూ. 20 నుండి రూ. 25 వేలు ఖర్చయ్యేది. ఎకరానికి 40 నుండి 50 బస్తాల దిగుబడి వచ్చేది. 75 కేజీల బస్తా అప్పట్లోనే రూ. 1000 నుండి రూ 1300 వరకు ధర ఉండేది. నేడు ఎకరం వరి సాగు చేయాలంటే రూ. 40 నుండి 45 వేల వరకు ఖర్చవుతోంది. దిగుబడి గతంలో ఉన్నవిధంగానే 40 నుండి 50 బస్తాలు వస్తున్నప్పటికీ ధర మాత్రం పెరగలేదు. కౌలు భూములైతే పెట్టుబడి మరింత పెరుగుతోంది.

ప్రభుత్వ షరతులతో అన్నదాత కుదేలు

ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధర రూ. 2400 పైగా ప్రకటించినప్పటికీ రైతులు అమ్ముకోవాలంటే పలు షరతులు విధించింది. వరినాటే సమయంలో ఈక్రాప్‌చేసి నూర్పిడి చేయాలి. తర్వాత ధాన్యాన్ని తేమ 17 శాతం వచ్చే విధంగా ఆరబోసి, ధాన్యం విరగకుండా ఉంచుకోవాలి. వ్యవసాయశాఖ అధికారులు చెక్ చేశాక తూకం వేసి, లారీలలో ధాన్యాన్ని ఎంపిక చేసిన మిల్లర్లకు పంపిస్తారు. అయితే అక్కడ ధాన్యం దించుకోకుండా మిల్లర్లు కొర్రీలు వేసి రైతులను ఇబ్బందిపెడుతున్నారు. ఈవ్యవహారంతో విసిగివేసారిన రైతులు నూర్పిడి చేసిన ధాన్యాన్ని బయట మార్కెట్లో దళారులకు తక్కువ ధరకే తెగనమ్ముకోవాల్సి వస్తోంది.

మాగాణి భూముల్లో జామాయిలు సాగు

తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే సాగులో జామాయిలు ఒకటి. ఎకరం జామాయిలు నేడు రూ. 1 లక్ష నుండి రూ. 1.50 వేల వరకు అమ్ముతున్నాయి. సాగుచేసిన మూడు సంవత్సరాలలో తక్కువ పెట్టుబడితో ఆదాయం వస్తుంది. ఆరుగాలం కష్టపడి వరి సాగు చేసినా నష్టాలు వస్తుండటంతో, రైతులు మాగాణి భూములలో జామాయిలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వాలు ధాన్యానికి మద్దతు ధర పెంచి అన్నదాతలను ఆదుకోకపోతే వరిసాగు వదిలేసి రైతులు జామాయిలు సాగు వైపు మొగ్గు చూపే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అన్నదాతలను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఇంటి ముందు మురుగు నీరు...

చెరువు కట్టపై కర్మకాండ భోజనాలు

- వృద్ధురాలికి కర్మకాండ చేసుకోలేక అవస్థలు

కావలి రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని కొత్తపల్లిలో అనారోగ్యం తో ఇటీవల మృతి చెందిన వృద్ధురాలు చిమ్మిలి సుబ్బరత్తమ్మ కర్మకాండకు వచ్చిన బంధువులు కనీసం కార్యక్రమం నిర్వహించేందుకు కూడా ఇంటివద్ద వీలుకాక గురువారం తీవ్ర అవస్థలు పడ్డారు. మొంథా తుఫాను ప్రభావం నుండి బయట పడ్డ గ్రామస్తులు కొత్తూరు బీసీ కాలనీలో రోడ్లు, మురుగు నీటి కాలువలు సరిలేవని వాపోతున్నారు. ఇళ్లముందు మురుగు నీటి నిల్వతో దుర్గంధం, దోమల బెడదతో ఇళ్ల నుండి బయటకు రాలేక ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటివద్ద మురుగు నీరు, బురద పేరుకుపోవడంతో కర్మక్రియలకు వచ్చిన బంధువులకు ఇంటి ముందు కనీసం భోజన ఏర్పాట్లు చేసేందుకు కూడా వీలు కాలేదు. అపరిశుభ్రత వల్ల అక్కడ అడుగు పెట్టేందుకు వీలు కాకపోవడంతో విధిలేనిపరిస్థితుల్లో సమీపం లోని చెరువు కట్ట వద్ద రోడ్డు పైనే భోజనాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. వర్షపు నీటితో పాటు ఇళ్లలోని మురుగు నీరు కూడా బీసీ కాలనీలో రోడ్లపైకి చేరటంతో స్థానికులు, కర్మకాండకు వచ్చిన బంధువులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు, పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.


మృతురాలి ఇంటికి వెళ్లే దారిలో రోడ్డుపై మురుగు నీరు


చెరువుకట్ట దగ్గర కర్మక్రియలకు ఏర్పాటు చేసిన భోజనాలు తింటున్న బంధువులు



శివపార్వతుల సెట్టింగ్‌ను దర్శించుకుంటున్న భక్తులు

కార్తీక మాసంతో పరోపకారం

● ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ● వీఆర్సీ మైదానంలో వైభవంగా కార్తీక లక్ష దీపోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం విశిష్టమైనదని, ఈ మాసంలో మానవులు పరోపకార సేవను నేర్చుకుంటారని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. నెల్లూరులోని వీఆర్సీ మైదానంలో కార్తీక మాస లక్షదీపోత్సవం గురువారం వైభవంగా ప్రారంభమైంది. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని మూడు రోజులు నిర్వహిస్తున్నారు. తొలిరోజు ఉదయం నాగేశ్వర జ్యోతిర్లింగ ఆలయం, పండరినాథ స్వామి ఆలయం నమూనాతో ఏర్పాటు చేసిన మందిరాల్లో కలశ స్థాపన జరిగింది. వేద పండితులు మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం కేరళ కళాకారులతో కార్తీక మాస లక్ష దీపోత్సవం ప్రారంభమైంది. విశిష్ట అతిథులుగా విశాఖ శ్రీసౌభాగ్య భువనేశ్వరీ పీఠాధిపతి రామానంద భారతీస్వామి, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు హాజరయ్యారు. వారు వేమిరెడ్డి దంపతులతో కలసి ఆకాశ దీపం వెలిగించారు. అఖండ దీప ప్రజ్వలనతో లక్ష కార్తీక దీపారాధనను ప్రారంభించారు. నగరమంతా ఏర్పాటుచేసిన మైకులలో శివ నామ స్మరణ మారుమోగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు ప్రవచిస్తూ జగత్తులోని 84 లక్షల జీవరాసులను మానవుడు వాడుకుంటాడని, వాటి నుంచి ఎన్నో నేర్చుకుంటాడని చెప్పారు. జీవరాసుల్లోకి కృతజ్ఞత కలిగిన జీవి పక్షి అని తెలిపారు. కార్తీక మాసంలో సూర్యాస్తమయం త్వరగా జరుగుతుంది కనుక చీకటి పడే సమయంలో పక్షులు తమ గూటికి చేరుకునేందుకు మానవులు ఆకాశ దీపాన్ని వేలాడదీస్తారని వివరించారు. వేమిరెడ్డి దంపతులు విద్యా, వైద్యం, తాగునీరు, అన్నప్రసాదం, నేత్ర వైద్యం, క్యాన్సర్ వైద్యం వంటి సేవలను పరోపకారంగా అందిస్తుండటాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మీనాయుడు, నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, ఎస్‌వీఎస్ రాఘవేంద్రరావు, కోడూరు కమలాకర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



వేదికపై ప్రవచనం చేస్తున్న చాగంటి కోటేశ్వరరావు, పక్కన ఎంపీ వేమిరెడ్డి దంపతులు



కార్తీక దీపోత్సవానికి హాజరైన భక్తులు

ఆటోను ఢీకొట్టిన కారు

● 15 మంది గాయపడగా.. వీరిలో పదిమంది మహిళలే

● మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికి వస్తుండగా ప్రమాదం



ప్రమాదంలో గాయపడి హైవేపై పడి ఉన్న మహిళలు

ఉలవపాడు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఉలవపాడు వద్ద జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఓ కారు ఆటోను ఢీకొనడంతో 10 మంది మహిళలతోపాటు ఆటో డ్రైవర్, మరో నలుగురికి గాయాలు అయ్యాయి. నెల్లూరు జిల్లా దగదర్తిలో దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించడానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వస్తున్నారని, నియోజకవర్గం మీదగా వెళుతున్న ఆయనకు స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం అయ్యాయి. గుడ్లూరు మండలం మోచర్ల హైవే వద్ద కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ శ్రేణులతో కలిసి లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కరేడు పంచాయతీ పరిధిలోని అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు ఓ ఆటో తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలోని ఉలవపాడు హెచ్‌పీ పెట్రోల్ బంకులో డీజిల్ పట్టుకుని హైవే ఎక్కే క్రమంలో ఒంగోలు వైపు వెళ్లే కారు వేగంగా వచ్చి ఆటోను ఢీకొనడంతో బోల్తాపడింది. డ్రైవర్‌తోపాటు ఆటోలోని 10 మంది మహిళలకు తీవ్రగాయాలు అయ్యాయి. రావినూతల బేబి ప్రసన్న, రావినూతల లక్ష్మికి కాళ్లు విరిగాయి. వీరిని 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించగా, తలకు, చేతులు, కాళ్లకు గాయాలైన మహిళలను ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సంఘటనా స్థలాన్ని కందుకూరు సీఐ అన్వర్ బాషా, ఎస్‌ఐ అంకమ్మ చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారులో ఆరుగురు ప్రయాణిస్తుండగా నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఉలవపాడు సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.



మాలేపాటి సుబ్బానాయుడి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి లోకేష్ తదితరులు

మాలేపాటి కుటుంబాన్ని

ఆదుకునే బాధ్యత నాది!

● ఓ మంచి నాయకుడిని పార్టీ కోల్పోయింది

● వేధించిన వారిపై చర్యలు తప్పవు ● మంత్రి నారా లోకేష్

కావలి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ దివంగత మాలేపాటి సుబ్బానాయుడి కుటుంబానికి టీడీపీ అండగా నిలిచి, వారిని రాజకీయంగా ముందుకు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటానని రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఇటీవల అనారోగ్యంతో మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుడి కుమారుడు భాను చందర్ మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో గురువారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి మంత్రి లోకేష్ దగదర్తిలోని మాలేపాటి నివాసానికి వెళ్లారు. తొలుత మాలేపాటి సుబ్బానాయుడు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ సుబ్బానాయుడు టీడీపీకి ఎనలేని సేవలు అందించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 2019 నుంచి 2014 వరకు కావలి టీడీపీ ఇన్‌చార్జిగా ఆనాటి పాలకులపై పోరాడి, అందులో తనను కూడా భాగస్వామ్యం చేశారన్నారు. కావలిలో కరుణాకర్‌ను ఆత్మహత్య చేసుకునేలా వైసీపీ నేత వేధింపులకు గురిచేస్తే సుబ్బనాయుడి పోరాడి ఆ కుటుంబాన్ని ఆదుకోవడమేగాక తాకట్టులో ఉన్న ఆయన ఇంటిని తన సొంత నిధులు వెచ్చించి విడిపించారి గుర్తు చేశారు. చంద్రబాబు కావలి పర్యటనకు వచ్చినపుడు, యువగళం పాదయాత్రలో తన వెంట ఉన్నారని తెలిపారు. ఇలా మాలేపాటితో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. ఆయన బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చేరినప్పుడు అక్కడకు వెళ్లి డాక్టర్లతో మాట్లాడి మంచి వైద్యం అందించాలని చెప్పినా కాపాడుకోలేక పోయామని విచారం వ్యక్తం చేశారు. సుబ్బానాయుడు మృతితో టీడీపీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. చనిపోయి కష్టాలలో ఉన్నపుడు వారిని ఆదుకోవాల్సింది పోయి కొంతమంది ఆ కుటుంబంపై కించపరిచే పోస్టులు పెట్టి వేధించినట్లు, కుటుంబ సభ్యులు తన దృష్టికి తెచ్చారన్నారు. వాటిపై విచారించి వేధించిన వారిని, దాని వెనుక ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. లోకేష్ వెంట టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బల్లి చక్రవర్తి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు, నేతలు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్, పక్కన ఎమ్మెల్యే సోమిరెడ్డి తదితరులు

ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేయండి

● మంత్రి లోకేష్‌కు వినతి

ఉదయగిరి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): విస్తీర్ణంలో పెద్దదిగా ఉండి, మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ఉదయగిరి డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు ఎండీ ఖాజా, శ్రీరామచంద్ర మూర్తి, శ్రీను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి వర్గ ఉపసంఘంలో చేపడుతున్న డివిజన్ల పునర్విభజనలోనైనా ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేయాలని వారు కోరారు.

కందుకూరును 'ప్రకాశం'లో కలపాలి

కందుకూరు : కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని జేఏసీ నేతలు గురువారం మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేశారు. గుడ్లూరు మండలం మోచర్ల వద్ద జాతీయ రహదారిపై ఆగిన సందర్భంగా లోకేష్‌ను మాజీ ఎమ్మెల్యే దివి శివరాం నేతృత్వంలో కలిసిన జేఏసీ నేతలు వినతిపత్రం అందజేశారు. పాదయాత్రలో మీరు ఇచ్చిన హామీ మేరకు ఇక్కడి ప్రజలందరి ఆకాంక్ష అయిన కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన, సీపీఐ పార్టీల నాయకులు బెజవాడ ప్రసాద్, కోటేశ్వరరావు, దామా మల్లేశ్వరరావు, గట్టుమనేని హరిబాబు, చిలకపాటి మధుబాబు, గోకరాజు మదన్, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, గోచిపాతల మోషే, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఖోఖో పోటీలకు మున్సిపల్ స్కూల్ విద్యార్థులు



రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పీడీ

నెల్లూరు(విద్య), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : విజయనగరంలో శనివారం నుంచి జరిగే రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జీఎఫ్ అండర్-19 ఖోఖో పోటీలకు నెల్లూరులోని ఎంఎస్‌ఎం మునిసిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీ మురళీకృష్ణ తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమం జరిగింది. తమ పాఠశాలకు చెందిన ఎస్ రిషిత, నందిని, లాస్య, మాధురి, ఈ సిద్ధు, చంద్రవరుణ్ రాష్ట్ర పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ పోటీల్లోనూ ప్రతిభ చాటి జాతీయ పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీ పీ అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి విడుదల ఎప్పుడో...?

● నిండుకుండల్లా జలాశయాలు

● సముద్రంలోకి వృథాగా వరదనీరు

● ఇప్పటికే బీపీటీకి దాటిన అదును

● సాగునీటి కోసం రైతుల ఎదురుచూపు

సంగం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కృష్ణా జలాల రాకతోపాటు ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాలకు నిండుకుండల్లా మారాయి. అలాగే కనిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్లు కూడా జలకళను సంతరించుకున్నాయి. కనుపూరు, పాపిరెడ్డి కాలువల కింద ఉన్న చెరువుల్లో కూడ పూర్తిసామర్థ్యంతో నీళ్లు చేరాయి. ప్రస్తుతం పెన్నాకి వచ్చే వరదనీరు వృథాగా సముద్రం పాలవుతున్నాయి.

● **బీపీటీకి దాటిన అదును**

వరద నీటిని కనుపూరు, పాపిరెడ్డి కాలువలకు విడుదల చేస్తే చెరువుల కింద సుమారు 2 లక్షల ఎకరాల్లో బీపీటీ సాగయ్యేది. అదీ జరగలేదు. జిల్లాలో అధికంగా నాటే బీపీటీ రకం విత్తనానికి నవంబరు ఐదుతేదీలోపు నారుమళ్లు పోసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. కాగా ఆరోతేదీ కూడా దాటపోవడంతో బీపీటీకి అదును దాటింది.



వర్షాలకు బెజవాడ పాపిరెడ్డి కాలువలో చేరిన నీరు

● **50 టీఎంసీలు కడలిపాలు**

జిల్లాలో పెన్నా డెల్టా, కనుపూరు, బెజవాడ పాపిరెడ్డి కాలువుల కింద సుమారు 4.5 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. వీటికి ఆధారమైన సోమశిల జలాశయం గత నెల మొదట్లోనే 70 టీఎంసీలకు చేరుకుంది. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం 70 టీఎంసీలకు పరిమితం చేసి, మిగతానీటిని సముద్రానికి వి డుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికే సుమారు 50 టీఎంసీలపైగా నీరు సముద్రంలోకి వదిలేశారు.

● **రైతుల నిరాశ**

జిల్లాలో కాలువల కింద బీపీటీ (5204) రకం సాగు చేసే రైతులు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారా.. నారుమళ్ల పోద్దామా...? అని నిన్న మొన్నటి వరకు ఎదురుచూశారు. తీరా అదును కూడా దాటిపోయింది.



మోటార్ల కింద సాగుచేసిన నారుమళ్లు

దీంతో ఇప్పటికే బీపీటీ రకం విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు నిరాశ చెందారు.

● **ఐఏబీ సమావేశం ఎప్పుడో...?**

జిల్లా ఇరిగేషన్ అధికారులు కాలువలకు నీటి విడుదల చేసేందుకు ఐఏబీ (సాగునీటి సలహా బోర్డు) సమావేశం కావాల్సి ఉంది. మంత్రులు పాల్గొనే ఈ సమావేశానికి ఎప్పుడు ముహూర్తం నిర్ణయిస్తారో తెలియడం లేదు. కలెక్టర్ వెంటనే స్పందించి ఐఏబీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, నీటి విడుదల తేదీని ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

హౌసింగ్ కాంట్రాక్టర్లపై పోలీసులకు ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న పక్కాగృహాల లబ్ధిదారులు

ఉదయగిరి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మంజూరుచేసిన పక్కాగృహాలను నిర్మించకుండా నిధులు స్వాహాచేసిన కాంట్రాక్టర్లపై లబ్ధిదారులు గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు.. మండలంలోని గంగిరెడ్డిపల్లి వద్ద ఏర్పాటుచేసిన లేఅవుట్‌లో 2023లో హౌసింగ్ శాఖాధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సమక్షంలో తీర్మానం చేసి గృహ నిర్మాణాలు చేసేందుకు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, దేవండ్ల పిచ్చయ్యలకు ఒప్పందం మేరకు అప్పగించారు. అయితే కాంట్రాక్టర్లు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వారి ఖాతాలో వేసుకుని నాసిరకంగా నిర్మాణాలు చేపట్టారు. అంతేకాక వాటిని పూర్తి చేయకుండా లబ్ధిదారులను మోసగించి తప్పించుకుని తిరుగుతున్నారు. కావున వారిపై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌చార్జి డీఈ, ఏఈలు పీరాన్, షరీఫ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆది తదితరులు పాల్గొన్నారు.

కంటైనర్‌ను ఢీకొన్న పాల వ్యాను : డ్రైవర్ మృతి



పాల వ్యాన్‌లో ఇరుక్కుపోయిన మృతుడు మహేష్

ఉలవపాడు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆగి ఉన్న కంటైనర్‌ను వెనుక నుంచి పాలవ్యాను ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం ఉలవపాడు జాతీయ రహదారి వీరేపల్లి వద్ద చోటు చేసుకుంది. ఎస్సై అంకమ్మ తెలిపిన వివరాలు ప్రకారం.. మద్దిపాడు మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన మహేష్ (28) పాలవ్యాను డ్రైవర్‌గా వెళుతుంటాడు. పల్నాడు జిల్లా నగరికల్ నుంచి కావలికి పాలు తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యంలో వీరపల్లి హైవే వద్ద నిలిపి ఉన్న కంటైనర్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో పాల వ్యాను నడుపుతున్న మహేష్ వాహనంలోనే ఇరుక్కుపోయి మృతిచెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై అంకమ్మ తన సిబ్బంది, స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం కోసం ఉలవపాడు సీహెచ్‌కి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి

కోవూరు, నవంబ రు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రౌడీ షీటర్ల కదలికలపై దృష్టి పె ట్టినట్లు ఎస్పీ అజిత వేజెండ్ల తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ ను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చే శారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుస్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. పోలీసుస్టేషన్‌లో సమస్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. సర్కిల్ కార్యాలయ పరిధిలో పరిస్థితులను సీఐ సుధాకర రెడ్డి ఎస్పీకి వివరించారు.

కనిగిరి కాలువలో వ్యక్తి మృతదేహం

సంగం, నవంబరు 6 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని రాంపు వద్ద కనిగిరి ప్రధాన కాలువ నీటిలో ఓ వ్యక్తి మృతదేహం గురువారం లభ్య మైంది. స్థానికుల సమాచారంతో పోలీ సులు సంఘటన స్థలానికి వెళ్లి వ్యక్తి మృతదేహాన్ని, స్కూటీని నీటిలో నుంచి గట్టుకు చేర్చారు. స్కూటీ నెంబరు ఆధారంగా నెల్లూరు వాసి మనోజ్ (57)గా పోలీసు లు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసు ల సమాచారం మేరకు.. మృతుడు నెల్లూరులోని వేదాయపాళెంలో నివాసం ఉంటు న్నాడు. భార్య పేరు మాధవి. వీరికి పిల్లలు లేరు. చిన్న చిన్న కాం ట్రాక్ట్ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆది వారం ఓ పని పరిశీలన నిమిత్తం వెళ్తున్నట్లు భార్య మాధవికి చెప్పి స్కూటీపై బయలుదేరాడు. ఇతనితోపాటు వీరి డ్రైవ ర్ మనోజ్ కుమార్ కూడా వచ్చాడు. అయితే మండలంలోని రాంపు వద్దకు వచ్చిన తరువాత నేను ఒక్కడినే వెళ్లి వస్తాను... నువ్వు వెళ్లిపోమని డ్రైవర్‌ను బస్సు ఎక్కించాడు. అప్పటి నుంచి మనోజ్ ఆచూకీ కని పించలేదు. అయితే గురువారం ఉదయం స్కూటీతో పాటు మనోజ్ మృతదేహం కాలువ నీటిలో లభ్యమయింది. దీంతో పోలీసులు మృతదేహాన్ని, స్కూటీని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని నెల్లూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. మృతుడికి మద్యం అలవాటు లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో పోలీసులు ఇది ప్రమాదవశాత్తు జరిగిందా.. ఆత్మహత్యా, లేక హత్యా అని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసుగా నమో దు చేసి నట్లు ఎస్‌ఐ రాజేష్ తెలిపారు.

క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● మొగళ్లపాళెం ఇండోర్ స్టేడియం త్వరలో ప్రారంభం

● జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పాండురంగారావు



మాట్లాడుతున్న డీఎస్‌డీవో పాండురంగారావు

నెల్లూరు(విద్య), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం పాండు రంగారావు తెలిపారు. నెల్లూరులోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో దశాబ్దానికిపైగా ఫుట్‌బాల్ కోచ్‌గా పని చేసిన తనకు జిల్లా క్రీడారంగంపై అవగాహన ఉందని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధ చేసుకున్నామన్నారు. మొగళ్ళపాళెం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆగిపోయిన పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే పూర్తిచేసిన ఇండోర్ స్టేడియంను త్వరలోనే వాడుకలోకి తీసుకువస్తామన్నారు. ఈ సమావేశంలో పలువురు కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎంఎస్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నెల్లూరు(హరనాథపురం), (ఆంధ్రజ్యోతి) : మాజీ సైనికులు, మాజీ కోస్ట్ గార్డ్ సిబ్బంది, వారి వితంతుల పిల్లలకు ఉన్నత వృత్తి విద్యకు ఆర్థిక సహాయం అందించటానికి ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి స్కాలర్ షిప్ పథకం(పీఎంఎస్ఎస్) సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హిమాన్షుశుక్లా కోరారు. గురువారం జిల్లా సైనిక సంక్షేమాధికారి జి. హరికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా సైనికబోర్డు సభ్యులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకంలో నమోదు చేసుకోడానికి వారికి అవగాహన కల్పించాలన్నారు.

'చేనేతలకు తుఫాన్ సాయం అందలేదు'

నెల్లూరు(వ్యవసాయం), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ కారణంగా ఉపాధి కోల్పోయిన చేనేతలకు అందాల్సిన ఆర్థిక సాయం అందలేదని చేనేత ఐక్యకార్యాచరణ కమిటీ అధ్యక్షుడు బుధవరపు బాలాజీ పేర్కొన్నారు. ఈవిషయమై గురువారం ఆయన నగరంలోని చేనేత జౌళిశాఖ కార్యాలయంలోని డిప్యూటీ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యంకు వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం నారాయణరెడ్డిపేటలో దాదాపు 600 చేనేత కుటుంబాలు చేనేత వృత్తిపై, మరో 500 కుటుంబాలు ఉపవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని చెప్పారు. తుఫాన్ కారణంగా మగ్గాల్లో నీరు చేరడంతో వీరందరూ పని కోల్పోయారన్నారు. అయితే 600ల మందికిగాను 160 మందికి మాత్రమే ఆసహాయం అందిందన్నారు. దీనిపై విచారణ జరపాలన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తాళ్ల నరసింహస్వామి, ఐకా నాగేశ్వరరావు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

తెల్లరాయిని అక్రమంగా తరలిస్తే కేసు నమోదు

తహసీల్దార్ హెచ్చరిక

వలేటివారిపాలెం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా తవ్విన తెల్లరాయిని తరలిస్తే పోలీసు కేసు నమోదు చేయిస్తానని తహసీల్దార్ నయీంఅహ్మద్ హెచ్చరించారు. మండలంలోని పోలినేనిచెరువులోని ప్రభుత్వ భూముల్లోని తెల్లరాయి అక్రమంగా తరలిపోతున్నదని, ఈనెల 3న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి కందుకూరు సబ్‌కలెక్టర్ హిమవంశీ స్పందించారు. చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. తెల్లరాయి తరలిస్తున్న రమణయ్యను తహసీల్దార్ పిలిపించి తెల్లరాయి తవ్వకాలకు అనుమతులు ఉన్నా యా, అనుమతులు ఉంటే పత్రాలు తీసుకురావాలని కోరారు. అనుమతుల పత్రాలు లేకపోవడంతో అక్రమంగా తవ్విన తెల్లరాయిని తరలించవద్దని, తమకు తెలియకుండా తరలిస్తే పోలీసుకేసు నమోదు చేయిస్తానని హెచ్చరించినట్లు తహసీల్దార్ తెలిపారు. తెల్లరాయి తరలించకుండా వీఆర్వో, వీఆర్ఏ ద్వారా నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ



నెల్లూరు(హరనాథపురం), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఏపీ స్టేట్ గవర్నమెంటు రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఐ. లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నగరంలోని టౌన్ హాల్లో జరిగిన ఆ సంఘం కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఐ. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా పాయసం సుబ్రహ్మణ్యం, సహాధ్యక్షుడిగా డీ. వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శిగా నళినీ మోహన్, కోశాధికారి గా డీ.మురళీమోహన్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఎస్‌ఎం బాషా వ్యవహరించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.